చదవండి.. చదివించండి..
నేటి శుభోదయ
నిజమైన వార్తలు... నమ్మకమైన పత్రిక
ప్రతిక్షణం.. ప్రజల కోసం...
వార్తలు, ప్రకటనల కోసం సంప్రదించండి
మా వెబ్‌సైట్ www.netishubhodaya.com
వాట్సాప్ 96965 71571
మీ నమ్మకం.. మా బాధ్యత.. శుభోదయంతో ప్రతి ఉదయం ప్రగతివైపు!

RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

GK MEDIA Voice of People
CHANNEL NO. 433
SSLC CABLE NETWORK
SSLC కేబుల్ నెట్‌వర్క్‌లో వస్తుంది

ప్రచురణ : తెలంగాణ | సంపుటి 02 | సంచిక 336 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | సోమవారం 14 - సెప్టెంబర్ - 2026 | వెల రూ. 5 /-


## పువ్వాడకు జన్మదిన శుభాకాంక్షలు

SEP 14th



"మాకు అత్యంత ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, అజాత శత్రువు, పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆత్మీయులు, పెద్దలు భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సీనియర్ నాయకులు, శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు గారికి 88వ జన్మదినోత్సవ శుభాకాంక్షలు. వారు ఇలాగే శతాధిక జన్మదినోత్సవాలు జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ...మీ"

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు గారు
జాతీయ సీనియర్ CPI నాయకులు, ఖమ్మం.



గరికపాటి వెంకట్రావ్
చైర్మన్, శ్రీ సిటీ, ఖమ్మం.

శ్రీ సిటీ

VILLAS | HOUSES | APRTMENTS | OPEN PLOTS



గరికపాటి విజయ్
CEO, శ్రీ సిటీ, ఖమ్మం.




RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ | సంపుటి 02 | సంచిక 336 | సంపాదకులు : గొంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | సోమవారం 14 - సెప్టెంబర్ - 2026 | వెల రూ. 5 /-






RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ | సంపుటి 02 | సంచిక 336 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | సోమవారం 14 - సెప్టెంబర్ - 2026 | వెల రూ. 5 /-

## ఘనంగా ఖైరతాబాద్ గణనాథుడి ఆవిష్కరణ..

### నేడే తొలి పూజ

- ఖైరతాబాద్‌లో కొలువుదీరిన 69 అడుగుల మహాగణపతి
- పంచముఖ సంకటహర రూపంలో దర్శనమిస్తున్న గణనాథుడు
- మట్టితో పర్యావరణ హితంగా విగ్రహం నిర్మాణం
- సోమవారం గవర్నర్ చేతుల మీదుగా తొలి పూజ
- ఆదివారం నుంచే దర్శనానికి పోటెత్తిన భక్తజనం

2



## మోదీ మారథాన్ దౌత్యం..

### రెండున్నర రోజుల్లో 15 భేటీలు!

- ఢిల్లీలో విజయవంతంగా ముగిసిన 18వ బ్రిక్స్ సదస్సు
- సదస్సుతో పాటు 15 భేటీల్లో పాల్గొన్న ప్రధాని మోదీ
- రష్యా, చైనా అధ్యక్షులతో పాటు పలువురు ప్రపంచ నేతలతో చర్చలు
- మూడు రోజుల పాటు విరామం లేకుండా కొనసాగిన సమావేశాలు

2



## తెలంగాణ ధనిక రాష్ట్రం అవడం రోశయ్య చలవే

### - సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ మిగులు బడ్జెట్‌కు రోశయ్య ముందుచూపే కారణమన్న రేవంత్ రెడ్డి

రోశయ్యకు కాంగ్రెస్ పార్టీ సముచిత గౌరవం ఇచ్చిందని వెల్లడి

తన ఎదుగుదలకు రోశయ్య సలహా ఇచ్చారని గుర్తుచేసుకున్న సీఎం

హైదరాబాద్‌లో రోశయ్య విగ్రహ ఏర్పాటును సమర్థించిన రేవంత్

ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి ప్రభుత్వ సాయం

**నేటి శుభోదయ, ఉప్పల్ :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు రూ.16,000 కోట్ల మిగులు బడ్జెట్‌తో ఆవిర్భవించిందంటే, ఆ ఘనత పూర్తిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్యకే దక్కుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రోశయ్య ముందుచూపు వల్లే 2014 జూన్ 2న తెలంగాణ ధనిక రాష్ట్రంగా ఏర్పడిందని స్పష్టం చేశారు. ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన రోశయ్యకు కాంగ్రెస్ పార్టీ సముచిత గౌరవం ఇచ్చిందని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చెన్నారెడ్డి, విజయభాస్కర రెడ్డి, వై.ఎస్. రాజశేఖర రెడ్డి వంటి ముఖ్యమంత్రులు రాష్ట్ర ఖజానా బాధ్యతలను ఆర్యవైశ్యులకే అప్పగించారని తెలిపారు. రోశయ్య అత్యధిక కాలం ఆర్థిక మంత్రిగా పనిచేసి, 16 సార్లు రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనతను స్మరించుకున్నారు.....

2



## మంత్రి పదవి పోయిందన్న బాధ లేదు.. కానీ..! - కొండా సురేఖ



**నేటి శుభోదయ, వరంగల్ :** తాను కాంగ్రెస్ పార్టీని వీడుతున్నట్టుగా కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రచారానికి మాజీ మంత్రి, కాంగ్రెస్ ఎమ్మెల్యే కొండా సురేఖ ఫుల్ స్టాప్ పెట్టారు. ఆ వార్తలన్నీ నిరాధారమైనవని, కేవలం కల్పిత కథనాలని ఆమె కొట్టిపారేశారు. తన భర్త కొండా మురళితో కలిసి ఆదివారం వరంగల్‌లో పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కాంగ్రెస్‌ను వీడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. "మేము కాంగ్రెస్‌లోనే పుట్టాం, కాంగ్రెస్‌లోనే పెరిగాం. మాకు వేరే పార్టీలోకి వెళ్లాలనే ఆలోచన లేదు" అని కొండా సురేఖ తేల్చిచెప్పారు. గతంలో కొన్ని తప్పని సరి పరిస్థితుల్లో బీఆర్ఎస్‌లోకి వెళ్లాల్సి వచ్చిందని అన్నారు. తమను ఎవరూ బయటకు పంపలేదని గుర్తుచేశారు. భవిష్యత్తులో జరిగే అన్ని ఎన్నికల్లోనూ కాంగ్రెస్ టికెట్‌పైనే పోటీ చేస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. మంత్రివర్గం నుంచి తనను తొలగించడంపై మాట్లాడుతూ.. పదవి పోయినందుకు వ్యక్తిగతంగా ఎలాంటి బాధ లేదని, కానీ ఎందుకు తొలగించారో కారణం చెప్పకపోవడం ఆవేదన కలిగించిందని అన్నారు. మంత్రి పదవి ఒక అలంకారం మాత్రమేనని, తనకు అప్పగించిన మూడు శాఖలను ఎలాంటి అవినీతికి తావులేకుండా నడిపించానని తెలిపారు. పార్టీ మార్పు ప్రచారం నేపథ్యంలో అధిష్ఠానం నుంచి తనకు ఫోన్లు వచ్చాయని, తాను పార్టీ వీడటం లేదని వారికి స్పష్టం చేశానని సురేఖ వెల్లడించారు. ఈ క్రమంలో తన భర్త కొండా మురళికి త్వరలో పదవి ఇస్తామనే సంకేతాలు కూడా అధిష్ఠానం నుంచి వచ్చాయని ఆమె తెలిపారు. రానున్న ఎన్నికల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున మళ్లీ గెలిచి, మంత్రిగా తిరిగి వస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు. త్వరలో జరగనున్న వరంగల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 24 నుంచి 25 డివిజన్లలో కాంగ్రెస్‌ను గెలిపించడమే తమ లక్ష్యమని ప్రకటించారు.

## తెలంగాణలో లోక్ అదాలత్ సక్సెస్..

### సైబర్ బాధితులకు రూ.42 కోట్ల వాపసు

- తెలంగాణలో మూడో జాతీయ లోక్ అదాలత్ విజయవంతం
- మొత్తం 1.51 లక్షలకు పైగా క్రిమినల్ కేసులు పరిష్కారం
- 3,896 సైబర్ ఫ్రాడ్ కేసుల సెటిల్‌మెంట్.. బాధితులకు రూ.42.29 కోట్ల వాపసు
- కేసుల పరిష్కారంలో హైదరాబాద్, ఖమ్మం, గద్వాల యూనిట్లు టాప్

2



## భాగ్యనగరంలో తగ్గిన రియల్ జోరు

### నిలబెడుతున్న ఐటీ, జీసీసీలు

- హైదరాబాద్ రియల్ ఎస్టేట్ వృద్ధిలో మందగమనం
- నివాస గృహాల అమ్మకాలు తగ్గినా నిలకడగా ఉన్న ధరలు
- రికార్డు స్థాయిలో ఆఫీస్ స్పేస్ లీజింగ్, జీసీసీలదే కీలక పాత్ర
- రియల్టీకి అండగా నిలుస్తున్న ఐటీ ఉద్యోగాలు, మౌలిక సదుపాయాలు

2



## సారీ చెప్పి ఉంటే కొండా సురేఖ పదవి నిలిచేది : కొండా మురళి



కొండా సురేఖ మంత్రి పదవి కోల్పోయాక తొలిసారి స్పందించిన కొండా మురళి

పదవి కోసం క్షమాపణ చెప్పేది లేదని సురేఖ తేల్చిచెప్పారని వెల్లడి

కాంగ్రెస్‌ను వీడే ప్రసక్తే లేదు, రాహుల్ గాంధీనే తమ నాయకుడన్న మురళి

2

## తెలంగాణలో దంచికొడుతున్న వానలు.. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

- తెలంగాణపై అల్పపీడన ప్రభావం.. రెండ్రోజులు వర్షాలే
- ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ
- గత 24 గంటల్లో పలుచోట్ల రికార్డుస్థాయి వర్షపాతం నమోదు
- ప్రాజెక్టులకు పెరుగుతున్న వరద నీరు.. అప్రమత్తమైన అధికారులు



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. రానున్న రెండ్రోజులు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వాతావరణ శాఖ అంచనా ప్రకారం.. ఆదివారం ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. సోమవారం కూడా ఆదిలాబాద్, ఆసిఫాబాద్‌తో పాటు నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో వర్షాలు పడతాయని తెలిపింది. ఈ సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని పేర్కొంది....

2

# తెలంగాణలో దంచికొడుతున్న వానలు.. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

**మొదటిపేజీ తరువాయి..** గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షపాతం నమోదైంది. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెనలో అత్యధికంగా 9.35 సెం.మీ., ఖమ్మం జిల్లా కారేపల్లిలో 6.5 సెం.మీ. వర్షం కురిసింది. మంచిర్యాల జిల్లా కన్నెపల్లిలో ఏకంగా 13.55 సెం.మీ. వర్షపాతం నమోదైనట్లు తెలంగాణ అభివృద్ధి ప్రణాళిక సంస్థ (టీజీడీపీఎస్) గణాంకాలు వెల్లడించాయి. ఈ వర్షాల కారణంగా ఉత్తర తెలంగాణలోని ప్రాజెక్టులకు వరద నీరు వచ్చి చేరుతోంది. ఆసిఫాబాద్ జిల్లాలోని వట్టివాగు, కుమరం భీం ప్రాజెక్టుల్లోకి 2,172 క్యూసెక్కుల వరద వస్తుండగా, అధికారులు 1,378 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో రైతులు, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఇక హైదరాబాద్ నగరంలో ఆకాశం మేఘావృతమై, తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# తెలంగాణలో లోక్ అదాలత్ సక్సెస్..
## సైబర్ బాధితులకు రూ.42 కోట్ల వాపసు

**మొదటిపేజీ తరువాయి..** తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించిన మూడో జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో 3,896 సైబర్ మోసాల కేసులతో సహా మొత్తం 1.51 లక్షలకు పైగా రాజీపడదగిన (కాంపౌండబుల్) క్రిమినల్ కేసులను పరిష్కరించినట్లు తెలంగాణ పోలీస్ శాఖ ఆదివారం వెల్లడించింది. ఈ సెటిల్‌మెంట్ల ద్వారా సైబర్ నేరాల బాధితులకు ఏకంగా రూ.42.29 కోట్లు తిరిగి అందజేయడం గమనార్హం. రాష్ట్రవ్యాప్తంగా కోర్టులలో కేసుల భారాన్ని తగ్గించడంతో పాటు, కక్షిదారుల సమయం, డబ్బు ఆదా చేసే లక్ష్యంతో ఈ లోక్ అదాలత్ నిర్వహించారు. ఇరు పక్షాల మధ్య రాజీ, పరస్పర అంగీకారం ద్వారా వివిధ రకాల కేసులను పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం దోహదపడింది. ఈ అవకాశాన్ని ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని పోలీసులు ప్రోత్సహించారు. ఇందుకోసం పరిష్కారానికి అర్హత ఉన్న కేసులను గుర్తించి, ఇరువర్గాలకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. డీజీపీ కార్యాలయం విడుదల చేసిన ప్రకటన ప్రకారం, సెప్టెంబర్ 3న ప్రారంభమైన కేసుల పరిష్కార ప్రక్రియ సెప్టెంబర్ 12న ముగిసింది. ఈ సమయంలో మొత్తం 1,51,164 కేసులు పరిష్కారమయ్యాయి. వీటిలో 21,843 ఎఫ్ఐఆర్ కేసులు, 1,404 విపత్తు నిర్వహణ కేసులు, 61,052 పెట్టీ కేసులు, 62,969 మోటార్ వాహన చట్టం కేసులు ఉన్నాయి. ప్రత్యేకించి, 3,896 సైబర్ క్రైమ్ కేసుల పరిష్కారం ద్వారా బాధితులకు రూ.42.29 కోట్ల మొత్తాన్ని తిరిగి చెల్లించారు. కేసుల పరిష్కారంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన పోలీస్ యూనిట్లలో హైదరాబాద్ (15,944 కేసులు), ఖమ్మం (10,955 కేసులు), గద్వాల (8,469 కేసులు), వరంగల్ (8,404 కేసులు), మల్కాజ్‌గిరి (8,109 కేసులు) ముందున్నాయి. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ (TGLSA), జిల్లా జడ్జిలు, మేజిస్ట్రేట్లు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థలు (DLSA), పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీల సమష్టి కృషితో ఇంత పెద్ద సంఖ్యలో కేసులను పరిష్కరించడం సాధ్యమైందని డీజీపీ తెలిపారు. ఈ సమన్వయంతో కూడిన ప్రయత్నం వల్ల లోక్ అదాలత్ గొప్ప విజయాన్ని సాధించిందని ఆయన పేర్కొన్నారు.

# భాగ్యనగరంలో తగ్గిన రియల్ జోరు... నిలబెడుతున్న ఐటీ, జీసీసీలు

**మొదటిపేజీ తరువాయి..** కొన్నేళ్లుగా అనూహ్యమైన వృద్ధిని నమోదు చేసిన హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం ఇప్పుడు కాస్త నెమ్మదించింది. నివాస గృహాల విక్రయాలు మందగించినప్పటికీ, రికార్డు స్థాయిలో ఆఫీస్ స్పేస్ లీజింగ్, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల (జీసీసీ) విస్తరణతో ఉద్యోగాల ఆధారిత డిమాండ్ బలంగా ఉంది. దీంతో రియల్టీ రంగం కుప్పకూలిపోయే ప్రమాదం ఏమీ లేదని, కాస్త జాగ్రత్తపడే దశలోకి ప్రవేశించిందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక ప్రకారం, 2026 ప్రథమార్ధంలో హైదరాబాద్‌లో 19,249 నివాస గృహాల అమ్మకాలు జరిగాయి. ఇది గతేడాదితో పోలిస్తే కేవలం ఒకశాతం మాత్రమే అధికం. కొత్త ప్రాజెక్టుల ప్రారంభం 2 శాతం తగ్గి 20,466 యూనిట్లుగా నమోదైంది. అయితే, ఇళ్ల సగటు ధరలు మాత్రం 7 శాతం పెరిగి చదరపు అడుగుకు రూ. 8,258కి చేరాయి. అమ్ముడుకాని ఇళ్ల సంఖ్య 3 శాతం పెరిగి 56,095 యూనిట్లకు చేరింది. గచ్చిబౌలి, కొండాపూర్, కోకాపేట, నియోపోలిస్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి పశ్చిమ హైదరాబాద్ ప్రాంతాలు ఇప్పటికీ మార్కెట్‌లో ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. అయితే, క్రెడాయ్ హైదరాబాద్–క్రి మ్యాట్రిక్స్ నివేదికలో భిన్నమైన గణాంకాలు వెల్లడయ్యాయి. ఈ నివేదిక ప్రకారం, ఈ ఏడాది ప్రథమార్ధంలో అమ్మకాలు 13 శాతం తగ్గి 26,068 యూనిట్లుగా నమోదయ్యాయి. మొత్తం మీద హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ ఒక పరిణితి చెందిన దశకు చేరుకున్నట్లు కనిపిస్తోంది. ఉద్యోగ కల్పన, మౌలిక సదుపాయాలు, అందుబాటు ధర వంటి అంశాలే భవిష్యత్తులో ఈ రంగం వృద్ధిని నిర్దేశించనున్నాయని స్పష్టమవుతోంది.

# సారీ చెప్పి ఉంటే కొండా సురేఖ పదవి నిలిచేది : కొండా మురళి

**మొదటిపేజీ తరువాయి..** తెలంగాణ మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తొలగించిన తర్వాత ఆమె భర్త, కాంగ్రెస్ సీనియర్ నేత కొండా మురళి తొలిసారిగా స్పందించారు. వరంగల్‌లో కాంగ్రెస్ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తాము పార్టీ మారుతున్నామంటూ వస్తున్న ఊహాగానాలకు తెరదించారు. పదవి కోసం ఆత్మగౌరవాన్ని వదులుకోబోమని, కాంగ్రెస్‌ను వీడే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. "ఒక్కసారి సారీ చెబితే చాలని నాయకులు సురేఖతో అన్నారు. కానీ, పదవి ఉంటే ఉండనీ, పోతే పోనీ, క్షమాపణ మాత్రం చెప్పనని సురేఖ కరాఖండిగా చెప్పింది" అని మురళి ఆనాటి పరిణామాలను వివరించారు. పదవులు ఈరోజు వచ్చి రేపు పోతాయని, కానీ కృతజ్ఞత తమ రక్తంలో, కుటుంబంలో ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని, తమ విధేయత కాంగ్రెస్ పార్టీకేనని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ వల్లే సురేఖకు ఎమ్మెల్యేగా గెలిచే అవకాశం వచ్చిందని, ఆయన్ను ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని కొండా మురళి ప్రకటించారు. "వచ్చే ఎన్నికల్లో గెలుపు గుర్రాలకు మేమే టికెట్లు ఇస్తాం" అంటూ వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి, మహేశ్ గౌడ్ వంటి నేతలు కూడా ఎన్నో పోరాటాలు చేసి పైకి వచ్చారని గుర్తుచేశారు. త్వరలో జరగనున్న కార్పొరేషన్ ఎన్నికల్లో చురుగ్గా పాల్గొంటామని తెలిపారు. ఈ సందర్భంగా కొండా మురళి భావోద్వేగానికి గురయ్యారు. "నా శరీరంలో నాలుగు బుల్లెట్లు ఉన్నాయి, అయినా ఇంకా బతికే ఉన్నాను" అని అన్నారు. తానూ, సురేఖ ఒకే మాటపై ఉంటామని, అయితే తమ కుమార్తె రాజకీయ భవిష్యత్తు ఆమె ఇష్టమని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలతో కొండా దంపతులు కాంగ్రెస్‌లోనే కొనసాగుతారని స్పష్టత వచ్చినట్లయింది.

# తెలంగాణ ధనిక రాష్ట్రం అవడం రోశయ్య చలవే

**మొదటిపేజీ తరువాయి..** ఈ సందర్భంగా రోశయ్యతో తనకున్న అనుబంధాన్ని రేవంత్ రెడ్డి గుర్తుచేసుకున్నారు. తాను శాసనమండలిలో దూకుడుగా మాట్లాడినప్పుడు, రోశయ్య తనను పక్కకు పిలిచి కోపాన్ని తగ్గించుకుని అనుభవంతో ముందుకు వెళ్తే ఉన్నత శిఖరాలకు చేరుకుంటావని సలహా ఇచ్చారని వెల్లడించారు. రోశయ్య ఎప్పుడూ కఠినంగా విమర్శించలేదని, తన చతురత, వాగ్ధాటితోనే పదునైన వ్యాఖ్యలు చేసేవారని అన్నారు. హైదరాబాద్‌లో రోశయ్య విగ్రహం ఏర్పాటును కొందరు విమర్శించారని, కానీ నాలుగు దశాబ్దాల క్రితమే హైదరాబాద్‌కు వచ్చి, కష్టసుఖాల్లో ఇక్కడే ఉంటానని చెప్పిన ఆయన మాటకు గౌరవమిచ్చి విగ్రహాన్ని ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి వివరించారు. ఆర్యవైశ్యులు సౌమ్యులని, ఆత్మగౌరవం, ముందుచూపు, విజ్ఞత వారి డీఎన్ఏలోనే ఉన్నాయని సీఎం ప్రశంసించారు. ఎంతోమంది పేదరికంలో ఉన్నా, ఆత్మగౌరవానికి విలువిచ్చి తమను పేదవారిగా చెప్పుకోవడానికి ఇష్టపడరని అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ, ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు వంటి మహనీయులు ఆర్యవైశ్య వర్గానికి చెందినవారేనని గుర్తుచేశారు. ఆర్యవైశ్యులకు దక్కాల్సినంత గుర్తింపు రాలేదని పేర్కొన్న సీఎం, ఈ ఆత్మగౌరవ భవనం పేద ఆర్యవైశ్యుల అవసరాలు తీర్చాలని ఆకాంక్షించారు. భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

# ఘనంగా ఖైరతాబాద్ గణనాథుడి ఆవిష్కరణ.. నేడే తొలి పూజ

**మొదటిపేజీ తరువాయి..** భాగ్యనగరంలో వినాయక చవితి ఉత్సవాల సందడి అప్పుడే మొదలైంది. ప్రసిద్ధ ఖైరతాబాద్ మహాగణపతి విగ్రహాన్ని నిర్వాహకులు ఆదివారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ ఏడాది 72వ ఉత్సవాల్లో భాగంగా 69 అడుగుల ఎత్తుతో 'పంచముఖ సంకటహర మహాగణపతి' రూపంలో గణనాథుడు కొలువుదీరాడు. విగ్రహాన్ని ఆవిష్కరించిన వెంటనే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దర్శించుకోవడం ప్రారంభించారు. ఈసారి స్వామివారు ఐదు ముఖాలు, ఐదు పడగల సర్పం, బహుళ హస్తాలతో సంకటాలను హరించే రూపంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. గణపతికి ఒకవైపు 15 అడుగుల సోమనాథ జ్యోతిర్లింగం, మరోవైపు కాళి కామాత విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. పర్యావరణ హితంగా రూపుదిద్దుకున్న ఈ విగ్రహ నిర్మాణంలో సుమారు 30 టన్నుల నదీ మట్టి (రాజస్థాన్ బనాస్ నది నుంచి), 20 టన్నుల ఇసుక, 25 టన్నులకు పైగా స్టీల్‌తో పాటు గడ్డి, సేంద్రియ రంగులను ఉపయోగించారు. ప్రఖ్యాత శిల్పి చిన్నస్వామి రాజేంద్రన్ పర్యవేక్షణలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన 150 మందికి పైగా కళాకారులు మూడు నెలల పాటు శ్రమించి ఈ భారీ విగ్రహాన్ని రూపొందించారు. గత జూన్‌లో కర్రపూజతో పనులు ప్రారంభమయ్యాయి. వినాయక చవితి పర్వదినమైన సోమవారం ఉదయం 10 గంటలకు తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా మహాగణపతికి తొలి పూజ నిర్వహించనున్నారు. ఆ తర్వాత అధికారికంగా భక్తుల దర్శనాలు ప్రారంభమవుతాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా త్వరలో స్వామివారిని దర్శించుకోనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సెప్టెంబర్ 25 వరకు పూజలు కొనసాగనున్నాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు, హైదరాబాద్‌లోని మరో ప్రసిద్ధ గణపతి



మండపమైన బాలాపూర్‌లో ఈ ఏడాది పూరీ జగన్నాథ్ ఆలయ థీమ్‌తో మండపాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

# మోదీ మారథాన్ దౌత్యం.. రెండున్నర రోజుల్లో 15 భేటీలు!

**మొదటిపేజీ తరువాయి..** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దౌత్యపరంగా తనదైన శైలిని, అలుపెరగని శక్తిని మరోసారి ప్రదర్శించారు. ఢిల్లీలోని భారత్ మండపం వేదికగా విజయవంతంగా ముగిసిన 18వ బ్రిక్స్ సదస్సు, ఆయన నిబద్ధతకు అద్దం పట్టింది. శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఆదివారం మధ్యాహ్నం వరకు కేవలం రెండున్నర రోజుల వ్యవధిలో, ప్రధాని మోదీ ఏకంగా 15 ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించి తన దౌత్య వేగాన్ని చాటుకున్నారు. ఈ అధికారిక సమావేశాలే కాకుండా, బ్రిక్స్ సదస్సు సెషన్లు, ఔట్‌రీచ్ సమావేశాల మధ్యలో పలువురు ప్రపంచ నేతలు, అంతర్జాతీయ సంస్థల అధిపతులతో కూడా ఆయన అనేక పుల్–అసైడ్ (అనధికారిక) సమావేశాల్లో పాల్గొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో చర్చలతో ప్రధాని మోదీ ఈ దౌత్య మారథాన్‌ను ప్రారంభించారు. అదే రోజు సాయంత్రం ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్, ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్‌లతో వేర్వేరుగా భేటీ అయ్యారు. శనివారం ఉదయం హైదరాబాద్ హౌస్‌లో ఇథియోపియా ప్రధాని అబియ్ అహ్మద్ అలీతో చర్చలతో రోజును ప్రారంభించిన మోదీ, ఆ తర్వాత మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం, అబుదాబి క్రౌన్ ప్రిన్స్ షేక్ ఖలీద్ బిన్ మహమ్మద్, వియత్నాం ప్రధాని లే మిన్ హంగ్‌లతో వరుసగా సమావేశమయ్యారు. అనంతరం బ్రిక్స్ సదస్సులో పాల్గొని, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో కీలక ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. సదస్సులో భాగంగా 'భారత్ ఇన్నోవేట్స్' ఎగ్జిబిషన్‌ను తిలకించడం, నేతలతో కలిసి మొక్కలు నాటడం వంటి కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు. ఆదివారం కూడా ప్రధాని సమావేశాల పరంపర ఆగలేదు. బ్రిక్స్ భాగస్వామ్య, ఔట్‌రీచ్ దేశాల నేతలతో భేటీ అనంతరం, కజకిస్థాన్ ప్రధాని, ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు, ఈజిప్ట్ అధ్యక్షుడు, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు, బురుండి అధ్యక్షుడు, నైజీరియా ఉపాధ్యక్షుడు, ఉగాండా ఉపాధ్యక్షురాలితో ఒకరి తర్వాత ఒకరితో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. మొత్తం మీద, బ్రిక్స్ సదస్సు వేదికగా ప్రధాని మోదీ చూపిన చొరవ, ఆయన జరిపిన వరుస సమావేశాలు ప్రపంచ దేశాలతో సంబంధాలను బలోపేతం చేయాలన్న భారత్ సంకల్పాన్ని మరోసారి స్పష్టం చేశాయి.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు హైటెక్ భద్రత..
## తొలిసారిగా సరికొత్త టెక్నాలజీల వినియోగం

**నేటి శుభోదయ, తిరుమల :**
తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు టీటీడీ ఈసారి భద్రత విషయంలో సాంకేతికతకు పెద్దపీట వేస్తోంది. లక్షలాదిగా తరలివచ్చే భక్తుల రద్దీని సమర్థంగా నియంత్రించడం, అత్యవసర సమయాల్లో కమ్యూనికేషన్‌కు ఎలాంటి అంతరాయం లేకుండా చూడటం లక్ష్యంగా అధునాతన టెక్నాలజీలను ప్రవేశపెడుతోంది. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత కెమెరాలు, నెట్‌వర్క్ స్లైసింగ్ వంటి టెక్నాలజీలతో భద్రతా వ్యవస్థను మరింత పటిష్ఠం చేస్తోంది.

**తొలిసారిగా నెట్‌వర్క్ స్లైసింగ్ టెక్నాలజీ**

గరుడ సేవ వంటి ప్రధాన ఘట్టాల సమయంలో మాడ వీధులకు సుమారు 3.5 లక్షల మంది భక్తులు వస్తారని టీటీడీ అంచనా వేస్తోంది. ఇంత భారీ రద్దీ ఉన్నప్పుడు సాధారణ మొబైల్ నెట్‌వర్క్‌లు పనిచేయకపోవడం, వాకీటాకీల ఫ్రీక్వెన్సీలు ఓవర్‌ల్యాప్ కావడం వంటి సమస్యలు తలెత్తుతాయి. దీనిని అధిగమించేందుకు జియోతో కలిసి ప్రయోగాత్మకంగా 'నెట్‌వర్క్ విథిన్ ది నెట్‌వర్క్' పేరుతో నెట్‌వర్క్ స్లైసింగ్ టెక్నాలజీని అమలు చేస్తోంది. దీని కింద 30 అధునాతన కమ్యూనికేషన్ పరికరాలను ఏర్పాటు చేశారు. సాధారణ సిగ్నల్స్ జామ్ అయినా, ఈ పరికరాలు కమాండ్ కంట్రోల్ రూమ్‌తో అనుసంధానమై పని చేస్తాయి. 11 కీలక సబ్–కంట్రోల్ పాయింట్ల వద్ద ఉన్న తాధికారులకు వీటిని అందించనున్నారు.

**రద్దీని అంచనా వేయనున్న ఏఐ కెమెరాలు**



గ్యాలరీల్లో భక్తుల రద్దీని కచ్చితంగా అంచనా వేసేందుకు ఈసారి తొలిసారిగా ఏఐ, సాఫ్ట్‌వేర్ ఆధారిత హెడ్ కౌంటింగ్ కెమెరాలను వినియోగిస్తున్నారు. ఇందుకోసం దాదాపు 200 కెమెరాలను ఏర్పాటు చేశారు. గ్యాలరీలను గ్రిడ్లుగా విభజించి, ప్రతి గ్రిడ్‌లో ఉన్న భక్తుల సంఖ్యను ఈ కెమెరాలు రియల్ టైంలో లెక్కిస్తాయి. ఏదైనా గ్యాలరీ సామర్థ్యానికి మించి నిండిపోతే, వెంటనే అప్రమత్తమై భక్తులను ప్రత్యామ్నాయ మార్గాల్లోకి మళ్లించేందుకు ఇది దోహదపడుతుంది.

**తోపులాటల నివారణకు కొత్త ఎగ్జిట్ ప్లాన్**

గ్యాలరీల నుంచి భక్తులు ఒకేసారి బయటకు వచ్చే సమయంలో తోపులాటలు జరగకుండా ఈసారి దిశల వారీగా కొత్త ఎగ్జిట్ ప్లాన్‌ను అమలు చేస్తున్నారు. ఏ మాడ వీధిలో ఉన్న భక్తులు అదే దిశలో బయటకు వెళ్లేలా మార్గాలను నిర్దేశించారు. దక్షిణ మాడ వీధిలోని భక్తుల కోసం ఎస్–3 గేట్ వద్ద ప్రత్యేక ర్యాంప్ ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి వారు నేరుగా ఆర్టీసీ బస్సుల్లో తిరుపతి లేదా తిరుమల బస్టాండ్‌కు చేరుకోవచ్చు.

మొత్తం మీద సుమారు 3,000 సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు. అలిపిరి టోల్‌గేట్, నడక మార్గాల వద్ద ఫేషియల్ రికగ్నిషన్, ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరాలను అమర్చారు. విజిలెన్స్, పోలీసు సిబ్బంది కలిపి 5,300 మందితో పటిష్ఠ బందోబస్తు నిర్వహిస్తున్నారు. తిరుమలలో 4,600 వాహనాలకు మాత్రమే పార్కింగ్ సౌకర్యం ఉండటంతో ఆ పరిమితి దాటితే తిరుపతిలోని ఏడు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యామ్నాయ పార్కింగ్ స్థలాలకు వాహనాలను మళ్లిస్తారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో
# మట్టి విగ్రహాల పంపిణీ



**మంథని, సెప్టెంబర్-13, నేటి శుభోదయ :** వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసినట్లు యువజన కాంగ్రెస్ నాయకులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ మంథని మండల అధ్యక్షుడు సాధుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆదివారం మంథని అంబేద్కర్ చౌరస్తాలో భక్తులకు మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాధుల శ్రీకాంత్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి సెగ్గం రాజేష్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం మాట్లాడుతూ.. మట్టి విగ్రహాల వినియోగంతో పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీవోపీ) విగ్రహాల వల్ల నీటి కాలుష్యం ఏర్పడటంతో పాటు పర్యావరణానికి నష్టం కలుగుతుందని తెలిపారు. భక్తులు మట్టి విగ్రహాలను వినియోగించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు. మంథని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు, వివిధ విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కడ్లాపూర్ రైతులకు అండగా బీఆర్ఎస్..
# చైతన్య కిరణ్ చొరవ



**వికారాబాద్, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** వికారాబాద్: కడ్లాపూర్ రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు చేపట్టిన కార్యక్రమంలో న్యాయవాది మల్కాపురం చైతన్య కిరణ్ పాల్గొన్నారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న కడ్లాపూర్ రైతులను వికారాబాద్‌లోని డీటీసీ పోలీస్ కార్యాలయంలో ఉంచడంతో, వారి విడుదల కోసం పరిగి డీఎస్పీతో చర్చించి రైతులను విడుదల చేసి స్వగ్రామాలకు పంపించేలా చొరవ తీసుకున్నట్లు తెలిపారు.అదేవిధంగా రైతులకు మద్దతుగా వెళ్తున్న బుద్దుల శ్రవణ్ రెడ్డిని చేంగోముల్ పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకోవడాన్ని చైతన్య కిరణ్ ఖండించారు. ఆయన విడుదల కోసం చేంగోముల్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి పోలీసులతో మాట్లాడారు.పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి నాయకత్వంలో రైతుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని చైతన్య కిరణ్ పేర్కొన్నారు. రైతుల హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.



## శ్రీకృష్ణుడు శోభాయాత్ర కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన జక్కిడి ప్రభాకర్ రెడ్డి





**చైతన్యపురి, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** చైతన్యపురి డివిజన్ ప్రభాత్ నగర్ కాలనీలో త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణుడి శోభాయాత్ర కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డిమాట్లాడుతూ... ధర్మాన్ని కాపాడుతూ, సత్యం, న్యాయం, సమానత్వం కోసం శ్రీకృష్ణుడు చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. భక్తిశ్రద్ధలతో పండుగలను నిర్వహించుకోవడం ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలు మరింత బలోపేతం అవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగి రమేష్, విటల్ రెడ్డి, రాహుల్ జైన్, ఉదయ్ కిరణ్, త్రైత సిద్ధాంతం భక్తులు గిరి కుమార్, నరసింహచారి, సతీష్, కృష్ణ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై దాడి

**8 మంది అరెస్ట్, 7 సెల్ ఫోన్లు, 7290 నగదు ,6 ద్విచక్ర వాహనాలు స్వాధీనం.**





**ఏన్కూర్, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** ఏన్కూరు మండల పరిధిలోని గార్లఒడ్డు శివారులో పేకాట స్థావరాలపై ఏన్కూర్ ఎస్సై సంధ్య తన సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న ఎనిమిది మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.7,290 నగదు, ఆరు ద్విచక్ర వాహనాలు, 7 సెల్ ఫోన్లు స్వాధీన చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ఎనిమిది మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సంధ్య తెలిపారు. అక్రమ వ్యాపారాలు, పేకాట, జూదం నిర్వహించే వ్యక్తులపై పోలీసులకు కఠినంగా వ్యవహరించాల్సిన పరిస్థితి ఉందని, ఇలాంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలకు యువత దూరంగా ఉండాలని, ఎస్ఐ సంధ్య కోరారు. గ్రామాల్లో ఎక్కడైనా పేకాట ఆడితే సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై సంధ్య తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్‌గా సాముల రామ్‌రెడ్డి

- కోదాడ బార్ అసోసియేషన్ అభినందనలు



**కోదాడ, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** గ్రామీణ ప్రాంతం నుంచి తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్‌గా ఎన్నికైన సాముల రామ్‌రెడ్డికి కోదాడ బార్ అసోసియేషన్ సభ్యులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలోని హుజూర్‌నగర్ ప్రాంతానికి చెందిన గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చి, ప్రముఖ న్యాయవాదులను ఎదుర్కొని హైదరాబాద్‌లో తెలంగాణ రా8ష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్‌గా ఎన్నిక కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కోదాడ బార్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, రామ్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలోని న్యాయవాదుల సంక్షేమం, గౌరవం, హక్కుల పరిరక్షణకు మరింత కృషి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. న్యాయవాదులతో పాటు ప్రజలకు కూడా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ తన సహాయ సహకారాలను అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, సీనియర్ న్యాయవాదులు ఎస్.ఆర్.కె. మూర్తి, మేకల వెంకట్రావు, కొండల్ రెడ్డి తదితర న్యాయవాదులు పాల్గొని రామర◌ెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## కన్నుల పండువగా వెల్జాల్ లో బోనాల పండుగ

- హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, సింగిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ఉప్పల వెంకటేష్, మాజీ ఎంపీపీ సీఎం శ్రీనివాస్ యాదవ్
- అంగరంగ వైభవంగా బోనాల సమర్పణ..
- సర్పంచ్ వానరాశి రాములమ్మ, తనయుడు వానరాసి వెంకటేష్



**తలకొండపల్లి, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** తలకొండపల్లి: మండలంలోని వెల్జాల్ గ్రామంలో రామసిపల్లి మైసమ్మ తల్లి బోనాల పండుగను గ్రామ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా ఆదివారం నిర్వహించారు మాజీ ఎంపీపీసీఎల్ శ్రీనివాస్ యాదవ్ .సర్పంచ్ వానరాశి రాములమ్మ, ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్, ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి వాడ నుంచి భక్తులు తరలివచ్చి అమ్మ వారికి బోనాలు సమర్పించారు.డప్పు వాయిద్యాలు, డమరుకాల మోతలు, పోతురాజుల విన్యా సాలు, గ్రామ యువకుల ఉత్సాహంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించడంతో గ్రామం భక్తులతో కిక్కిరిసింది.బోనాల పండుగ సందర్భంగా ఆలయాలన్నీ ప్రత్యేక అలంకరణతో ఏర్పాటు చేయడం జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కసారెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ఉప్పల వెంకటేష్,మాజీ ఎంపీపీ సివిల్ శ్రీనివాస్ యాదవ్ హాజరై అమ్మ వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెల్జాల్ గ్రామంలో ఈసారి రామాసి పల్లి మైసమ్మ తల్లి బోనాల పండుగ ఎంతో అద్భుతంగా, భక్తిభావంతో నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామ సర్పంచ్ రాములమ్మతో పాటు తనయుడు వాన రాశి వెంకటేష్ బోనాల నిర్వహణకు సహకరించిన గ్రామ పెద్దలు, యువకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్, జిల్లా కో ఆప్షన్ మాజీ సభ్యుడు ముజీబ్ రహమాన్, ఏం సి డైరెక్టర్ చిర్ల వెంకట్ రెడ్డి,రిపోర్టర్ విష్ణువర్ధన్ యాదవ్, విజయ్ యాదవ్, ,గ్రామ పెద్దలు, మాజీ ఎంపీటీసీ అంబాజీ, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ యువకులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




# కొండారెడ్డిపల్లిలో వినాయక భక్తికి భారీ చేయూత.. రూ.3.20 లక్షల విరాళం

- 19 సంఘాలు, యూత్‌లకు విరాళం

**కేశంపేట, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :**

కొండారెడ్డిపల్లి గ్రామంలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మాజీ జడ్పీటీసీ నర్సింగ్‌రావు, కంటెస్టెడ్ సర్పంచ్ ప్రేమ్‌కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.గత ఎనిమిదేళ్లుగా వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తూ గ్రామంలోని యువతను ప్రోత్సహిస్తున్న ప్రేమ్‌కుమార్ గౌడ్ ఈ ఏడాది కూడా వివిధ సంఘాలు, యువజన సంఘాలకు ఉదారంగా విరాళాలు అందించారు. గ్రామంలోని 19 సంఘాలు, యూత్‌లకు కలిపి సుమారు రూ.3.20 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు.బజరంగ్‌దళ్ యూత్, అంబేద్కర్ యూత్, భగత్‌సింగ్ యూత్, ఫ్రెండ్స్ యూత్, న్యూస్టార్ యూత్, గౌడ్స్ యూత్, వడ్డె సంఘం యూత్, మైసమ్మ సంఘం యూత్, త్రిశూల్ యూత్, ఆరేకటిక సంఘం యూత్, జై సేవాలాల్ తండా యూత్, యంగ్‌స్టార్ యూత్ తదితర సంఘాలకు సహాయం అందించారు. అన్ని వర్గాలను సమానంగా ప్రోత్సహిస్తూ ఉత్సవాల నిర్వహణకు అండగా నిలిచినందుకు పలువురు నాయకులు ప్రేమ్‌కుమార్ గౌడ్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏర్పుల లింగం, వార్డు సభ్యులు



వెంకట్రామ్‌రెడ్డి, మాధవ్, అరవింద్, దశరత్, రామకృష్ణరెడ్డి, ఉదయ్‌గౌడ్, కోనేరు శ్రీనివాస్, నిరంజన్, యాదయ్య, రాఘవేందర్, కుమ్మరి శివ, అనిల్, మనీష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ లో రాజీ పడితే ఇరు వర్గాలు గెలిచినట్లే

- ఇల్లందు జడ్జి స్వరూప కాటం.



**ఇల్లందు, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :**

ఇల్లందు కోర్టు ఆవరణం నందు ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్జి స్వరూప కాటం హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశం కక్షిదారులు క్షణికావేశంలో పెట్టుకున్న రాజీ పడదగిన పోలీస్ కేసులు, గృహ హింస కేసులు, మనోవర్తి కేసులు, చెక్ బౌన్స్ కేసులు, సివిల్ ధావాలు ఇట్టి కేసులు ఇరు వర్గాలు వచ్చి పంతాలకు పోకుండా రాజీ కుదుర్చుకున్నట్టయితే తమ విలువైన కాలాన్ని, డబ్బును ఆదా చేసుకున్న వారు అవుతారని, ఒకసారి లోక్ అదాలత్ లో రాజీ పడినట్లయితే పై కోర్టు వెళ్లి అప్పీల్ చేసుకుని అవకాశం కూడా ఉండదని, ఇరు వర్గాలు కూడా గెలిచినట్లే అవుతుందని తెలిపారు. కావున కక్షిదారులు ఈ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు. శనివారం లోక్ అదాలత్ లో 583 కేసులు పరిష్కరించబడ్డాయి అని తెలిపారు. ఇల్లందు మండల న్యాయాధికార సంస్థ ఆధ్వర్యంలో జడ్జి చేతులమీదుగా కక్షిదారులకు అరటి పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్జి తో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్. కే. యం. డి కాసిం, సీనియర్ న్యాయవాదులు బాలకృష్ణ, దంతాల ఆనంద్, పప్పుల గోపీనాథ్, జూనియర్ న్యాయవాదులు కీర్తి కార్తిక్, మామిడి సత్య ప్రకాష్, పైల జయప్రకాష్, కే. ఉమామహేశ్వరరావు ఎస్, సత్యనారాయణ దొర, ఎస్. బన్సీలాల్, కోర్టు సూపర్డెంట్ శ్రీరంగం రామకృష్ణ, పోలీస్ మరియు బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్‌లో చేరారా? ప్రచారం అవాస్తవం

- గ్రామ సర్పంచ్ ఎదిరె నాగేశ్వర్

**కేశంపేట, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :**

కేశంపేట మండల పరిధిలోని బోధునంపల్లి గ్రామానికి చెందిన 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సర్పంచ్ నాగేశ్వర్ స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం వాస్తవాలను వక్రీకరించి ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ నుంచి 100 మంది కార్యకర్తలు బిఆర్ఎస్‌లో చేరారంటూ ప్రచారం చేయడం హాస్యాస్పదమని అన్నారు. చేరికలుగా పేర్కొంటున్న వారిలో కొందరికి కాంగ్రెస్ పార్టీలో ప్రాథమిక సభ్యత్వం లేదా అధికారిక పదవులు ఉన్నాయా అనే విషయంపై స్పష్టత లేదని పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు అనుకూలంగా పనిచేసిన వ్యక్తులు ప్రస్తుతం రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా పార్టీ మారితే, దానిని కాంగ్రెస్ కార్యకర్తల చేరికలుగా చూపించడం సరికాదన్నారు.అంజయ్య యాదవ్, నవీన్ రెడ్డి వర్గాల మధ్య కొనసాగుతున్న అంతర్గత రాజకీయ విభేదాల్లోకి కాంగ్రెస్ పార్టీని లాగడం సమంజసం కాదని సర్పంచ్ నాగేశ్వర్ అన్నారు. బిఆర్ఎస్‌లోని ఒక



వర్గం నుంచి మరో వర్గానికి నాయకులు మారిన ఘటనలను కాంగ్రెస్ నుంచి భారీగా చేరికలుగా ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.బిఆర్ఎస్ నాయకులు తమ రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం కార్యకర్తలను పావులుగా ఉపయోగించుకోవద్దని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి ఉన్న కార్యకర్తలు ఎవరూ బిఆర్ఎస్ వైపు వెళ్లలేదని స్పష్టం చేశారు. ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు అసత్య ప్రచారాలను నమ్మకుండా వాస్తవాలను గమనించాలని సర్పంచ్ నాగేశ్వర్ కోరారు.

# సహారా బాధితులకు డబ్బులు వెంటనే చెల్లించాలని రౌండ్ టేబుల్ సమావేశం

**నిజామాబాద్ రూరల్ సిరికొండ, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :**

ధర్పల్లి మండల కేంద్రంలో సహారా ఇండియా సంస్థలో పేద మధ్యతరగతి ప్రజలు పొదుపు చేసుకున్న దేశంలో 13 కోట్ల సహారా బాధితులకు 3 లక్షల కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని వెంటనే చెల్లించాలని కాంగ్రెస్ బిజెపి బహుజన సమాజ్ పార్టీ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ బీసీ ఎస్సీ ఎస్టీ పార్టీల నాయకులు పాల్గొని మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార పార్టీ ప్రతినిధి చెలిమెల నరసయ్య మాట్లాడుతూ భవిష్యత్తులో అవసరాలకు పనికొస్తాయని కొండంత ఆశతో పేద మధ్య తరగతి ప్రజలు పొదుపు చేసుకుంటే సహార సంస్థ టైంలో చెల్లించకపోవడంతో కేంద్ర ప్రభుత్వం ఆలస్యం చేయడం మూలంగా వేలాదిమంది ఖాతాదారులు వందలాది మంది ఏజెంట్లు సొసైడ్ చేసుకొని చనిపోయారని అన్నారు కాంగ్రెస్ పార్టీ ధర్పల్లి మాజీ సర్పంచ్ మిట్టపల్లి గంగారెడ్డి మాట్లాడుతూ వడ్డీ రేట్లు అధికం చూపెడుతూ పేద ప్రజల్ని ఆకర్షిస్తూ డిపాజిట్లు సేకరించిన తర్వాత ప్రభుత్వ అండదండలతో ప్రజల్ని మోసం చేస్తున్నారని ప్రైవేట్ సంస్థలపై ప్రభుత్వన్నిగా లేకపోవడం మూలంగానే ఇట్లాంటి తప్పిదాలు జరుగుతున్నాయని విమర్శించారు. బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షులు లోలం గంగారెడ్డి మాట్లాడుతూ ప్రజల అమాయకత్వాలను ఆసరా చేసుకుని పుట్టగొడుగుల ప్రైవేటు కంపెనీలు అరచేతిలో వైకుంఠం చూపెడుతూ ఆర్థికంగా ప్రజల్ని నష్టం చేస్తూ పెట్టుబడిదారుల ఆస్తులు మాత్రం పెంచుకుంటున్నారని 13 కోట్ల పేద మధ్యతరగతి ప్రజలపై ప్రేమ ఉంటే వెంటనే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి ఖాతాదారులు డబ్బులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బీసీ ఎస్సీ ఎస్టీ సంఘాల జిల్లా నాయకుడు మహిపాల్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారుల ఆస్తులను పెంచడానికె ఉన్నాయని ప్రజల కష్టాలను తీర్చడం కోసం లేవని సహారా సంస్థలో బడుగు బలహీన వర్గాల ప్రజలు పొదుపు చేసుకుంటే గద్దలాగా దోచుక తింటున్నారనీ ఆదాని అంబానీ ఆస్తులు పెంచడానికి కేంద్ర ప్రభుత్వం పని చేస్తుంది తప్ప పేదల కోసం కాదని అన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల నాయకులు అనిల్ మాట్లాడుతూ దేశంలో 80 శాతం పేద ప్రజల కష్టాజితన్నీ 20 శాతం ఉన్న ధనవంతులు పరోక్షంగా దోచుకుంటున్నారని వెయ్యిల కోట్ల రూపాయలను నేషనల్ బ్యాంకుల ద్వారా కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు రుణమాఫీ చేస్తున్నారని, పేదవాడు పొదుపు చేసుకున్న డబ్బులు మాత్రం వారికి ఇవ్వడానికి ప్రభుత్వానికి చేతులు రావడం లేదని అన్నారు సహారా ఇండియా బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి బాలయ్య మాట్లాడుతూ





పొదుపు చేసుకున్న డబ్బులు ఇవ్వాలని గత ఐదు సంవత్సరాల నుంచి కేంద్ర ప్రభుత్వం పై పోరాటం చేస్తున్న చెవిటి వాని ముందు శంకు దినట్లుగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఖాతాదారుల డిమాండ్లను పెడచెవున పెడుతూ 13 కోట్ల ఖాతా రుల్ని మోసం చేస్తుందని అన్నారు సుప్రీంకోర్టులో 2012 నుంచి ఇప్పటివరకు కేసును నాల్చడం వల్ల ఎన్నో కుటుంబాలు బజారున పడ్డాయి ఎన్నో కుటుంబాల్లో విషాదాలు మిగిలాయి కోర్టు ముందు ధర్నా చేసిన వినిపించుకోకుండా కోర్టు కాలయాపన చేయడం తగదు. న్యాయం కోసం కోర్టులు పనిచేస్తున్నాయని చెబుతున్నప్పటికీ పేదవారికి న్యాయం చేయడంలో కింది కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు విఫలమవుతున్నాయని అన్నారు.సహారా ఇండియా యొక్క ఆస్తుల్ని ఆదానికి అప్పగించాలని లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు కాలయాపన చేస్తున్నట్లు అర్థమవుతుంది.ఇప్పటికైనా దేశంలో 13 కోట్ల పేద మధ్యతరగతి ప్రజల డబ్బుల్ని సహార ఆస్తుల్ని అమ్మి ప్రతి ఖాతాదారునికి అందే విధంగా కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం లేనియెడల భవిష్యత్తులో జరిగే ఎలక్షన్లలో తగిన గుణపాఠం చెప్పాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నాం . ఈ కార్యక్రమంలో సహారా బాధితులు సురేష్ లక్ష్మీనరసయ్య కిషన్ తదితరులు పాల్గొన్నారు

# వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి: సిరికొండ ఎస్సై రామకృష్ణ



**నిజామాబాద్ రూరల్ సిరికొండ, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ**

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను నిబంధనలకు లోబడి, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సిరికొండ ఎస్సై రామకృష్ణ ఉత్సవ కమిటీ నిర్వాహకులకు, యువకులకు సూచించారు. మండల కేంద్రంలోని ఎం ఎన్ ఫంక్షన్ హాల్లో విగ్రహాలు ప్రతిష్ఠించే యువకులు మరియు ఉత్సవ కమిటీ సభ్యులతో ఎస్సై ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. పండుగ వేళ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ పక్కా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మండపాల ఏర్పాటు నుండి నిమజ్జనం వరకు పాటించాల్సిన చట్టపరమైన నిబంధనలు మరియు ఆంక్షలను వివరించారు.వినాయక మండపాల ఏర్పాటుకు సంబంధిత పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ మరియు స్థానిక అధికారుల నుండి ముందస్తు అనుమతి (పరిమిషన్) పొందాలి. రాత్రి వేళల్లో మైక్ సెట్లు, డిజేలకు అనుమతి ఉండదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం శబ్ద కాలుష్యం లేకుండా నిర్ణీత వేళల్లో మాత్రమే మైకులు ఉపయోగించాలి.మండపాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. రాత్రి వేళల్లో మండపం వద్ద కమిటీ సభ్యులు కాపలా ఉండాలి.ఉత్సవాల పేరుతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినా, మద్యం సేవించి గొడవలు సృష్టించినా చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.శాంతిభద్రతల పరిరక్షణకు, పండుగను ప్రశాంతంగా జరుపుకోవడానికి యువత మరియు ఉత్సవ కమిటీల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక పోలీసులు, ఉత్సవ కమిటీ సభ్యులు మరియు గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- జిల్లా అధ్యక్షుడు గాంగ్య నాయక్ డిమాండ్



**వికారాబాద్, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల: సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని జిల్లా సంఘం అధ్యక్షుడు గాంగ్య నాయక్ డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సమగ్ర శిక్ష ఉద్యోగుల సేవలను ప్రభుత్వం గుర్తించి, వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యోగ భద్రత సాధించే వరకు జిల్లావ్యాప్తంగా శాంతియుత నిరసనలు కొనసాగిస్తామని తెలిపారు. అధికార పార్టీ నాయకులు ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగులకు న్యాయం చేయాలని గాంగ్య నాయక్ కోరారు.

## వంతెన పనుల వద్ద 30 వేల స్టీల్ రాడ్లు మాయం

- సబ్ ఇన్స్పెక్టర్ ఎన్. సందీప్ కుమార్




**మంథని, సెప్టెంబర్ -13, నేటి శుభోదయ** మంథని మండలం పోతారం గ్రామ శివారులో గోదావరి నదిపై కొనసాగుతున్న వంతెన నిర్మాణ పనుల వద్ద ఉంచిన సుమారు ఐదు క్వింటాళ్ల స్టీల్ రాడ్లు కనిపించకుండా పోయిన ఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. వీటి విలువ సుమారు రూ.30 వేలు ఉంటుందని సంబంధితులు తెలిపారు.బుర్ర శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. వంతెన నిర్మాణానికి తీసుకొచ్చిన స్టీల్ రాడ్లు కనిపించడం లేదని మధ్యాహ్నం 12 గంటల సమయంలో సైట్ భద్రతా సిబ్బంది ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దీంతో ఆయన వెంటనే అక్కడికి చేరుకుని పరిశీలించారు.స్టీల్ రాడ్లు మాయమైన ఘటనలో అనిల్ అనే వ్యక్తి ప్రమేయం ఉండవచ్చనే అనుమానం వ్యక్తమైందని శ్రీనివాస్ తెలిపారు. అయితే దీనిపై అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉందని పేర్కొంటూ, ఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని అధికారులను కోరారు. మాయమైన స్టీల్ రాడ్లను గుర్తించి రికవరీ చేయడంతో పాటు, బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని బుర్ర శ్రీనివాస్ పిర్యాదులో పేర్కొన్నట్లుగా ఎస్ఐ ఎన్. సందీప్ కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు.

# రామగిరి మండల బీజేవైఎం అధ్యక్షునిగా మైదాం సందీప్



**మంథని/రామగిరి,సెప్టెంబర్ -13, నేటి శుభోదయ :** రామగిరి మండల బీజేవైఎం అధ్యక్షునిగా ఆదివారం పేట్ గ్రామానికి చెందిన మైదాం సందీప్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు,బీజేపీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి,రామగిరి మండల బీజేపీ అధ్యక్షులు కొండు లక్ష్మణ్ కలిసి నూతన అధ్యక్షుడు మైదాం సందీప్‌కు నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నూతన బీజేవైఎం మండల అధ్యక్షుడు మైదాం సందీప్ మాట్లాడుతూ....తన నియామకానికి సహకరించిన మంథని నియోజకవర్గ ఇంచార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి కి,రామగిరి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ కు, ప్రధాన కార్యదర్శి తొట్ల రాజు,ఉపాధ్యక్షుడు నాంసాని మహేష్లకు తనకు సహకరించిన తోటి నాయకులు, కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.బీజేవైఎం బలోపేతానికి,యువత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రానున్న ఎన్నికల్లో మంథనిలో బిజెపి జెండా ఎగరవేస్తామని సందీప్ తెలిపారు.

# గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసు శాఖ సూచనలు తప్పనిసరిగా పాటించాలి.....

- ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి: జీనోమ్ వ్యాలీ సీఐ గోపగాని గురువయ్య గౌడ్



**శామీర్ పేట, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** వినాయక చవితి, గణేష్ నవరాత్రుల సందర్భంగా మండపాల నిర్వాహకులు పోలీసు శాఖ సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జీనోమ్ వ్యాలీ సీఐ గోపగాని గురువయ్య గౌడ్ సూచించారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీసు శాఖకు పూర్తిగా సహకరించాలని కోరారు.

**ఆన్‌లైన్‌లో మండపాల నమోదు**

గణేష్ మండపాల వివరాలను పోలీసు శాఖ రూపొందించిన ఆన్‌లైన్ పోర్టల్‌లో ముందస్తుగా నమోదు చేసుకోవాలని సీఐ సూచించారు. ఈ నమోదుకు ఎలాంటి రుసుము లేదని, మండపం, నిర్వాహకులు, భద్రతకు సంబంధించిన వివరాలను పోలీసులకు అందుబాటులో ఉంచడం ద్వారా బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, ఇతర పోలీసు ఏర్పాట్లను సమర్థవంతంగా చేపట్టేందుకు వీలవుతుందని తెలిపారు.నిర్వాహకులు కంప్యూటర్ లేదా మొబైల్ ద్వారా ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేసి, దరఖాస్తు ప్రతిని పోలీస్ స్టేషన్‌లో సమర్పించాలని సూచించారు.

**మండపాల ఏర్పాటులో జాగ్రత్తలు**

ప్రజా రవాణాకు, అంబులెన్స్‌లు, అగ్నిమాపక వాహనాలు, ఇతర అత్యవసర వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా మండపాలను ఏర్పాటు చేయాలని సీఐ స్పష్టం చేశారు. సంబంధిత శాఖల అనుమతులతో పాటు విద్యుత్ శాఖ అనుమతి తీసుకున్న తర్వాతే విద్యుత్ కనెక్షన్ పొందాలని సూచించారు. నాణ్యమైన విద్యుత్ తీగలు, పరికరాలను మాత్రమే వినియోగించాలని, విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ప్రతి మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, మండప కమిటీ సభ్యులు, బాధ్యత వహించే వ్యక్తుల పేర్లు, ఫోన్ నంబర్లను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. మండపాల వద్ద 24 గంటలూ కనీసం నలుగురు వాలంటీర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.మండపం నిర్మాణానికి నాణ్యమైన షెడ్డు ఏర్పాటు చేయడంతో పాటు అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక పరికరాలు, నీటి డ్రమ్ములు, ఇసుక తదితరాలను ముందస్తుగా సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా క్యూలైన్లు ఏర్పాటు చేసి, తగిన సంఖ్యలో వాలంటీర్లను నియమించుకోవాలని తెలిపారు.

**డీజేలకు అనుమతి లేదు**

గణేష్ మండపాల వద్ద, శోభాయాత్రలో డీజేలను ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధమని సీఐ స్పష్టం చేశారు. విద్యాసంస్థలు, ఆసుపత్రులు, ప్రార్థనా మందిరాలు, వృద్ధులు, చిన్నారులకు ఇబ్బంది కలగకుండా పోలీసుల అనుమతితో పరిమిత శబ్దంతో చిన్న స్పీకర్లను మాత్రమే వినియోగించాలని సూచించారు. మండపాల వద్ద భక్తి గీతాలు మాత్రమే ప్రసారం చేయాలని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాత్రి 10 గంటల తర్వాత లౌడ్‌స్పీకర్ల వినియోగం చేయరాదని తెలిపారు.మండపాల వద్ద మద్యం సేవించడం, జూదం ఆడటం, అసభ్యకర నృత్యాలు నిర్వహించడం, ఇతరుల మనోభావాలను కించపరిచే ప్రసంగాలు, పాటలు ఏర్పాటు చేయడం నిషేధమని పేర్కొన్నారు. ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయరాదని సూచించారు.అనుమానాస్పద వస్తువులపై అప్రమత్తంగా ఉండాలి మండపాల వద్ద అనుమానాస్పద బ్యాగులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 112కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సీఐ కోరారు. మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించాలనుకుంటే ముందుగానే పోలీసులకు సమాచారం అందించి అవసరమైన అనుమతులు పొందాలని సూచించారు.నిమజ్జన శోభాయాత్రలో నిబంధనలు పాటించాలిగణేష్ విగ్రహ ప్రతిష్ఠాపన రోజున నిర్ణయించిన సమయానికి విగ్రహం మండపానికి చేరుకునేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిమజ్జన శోభాయాత్రను వీలైనంత త్వరగా ప్రారంభించి, పోలీసులు నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తయ్యేలా సహకరించాలని సూచించారు.శోభాయాత్ర సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ర్యాలీ నిర్వహించాలని కోరారు. శోభాయాత్రలో ఇతరులపై రంగులు చల్లడం, ఇతరుల మనోభావాలను కించపరిచే నినాదాలు చేయడం, టపాసులు పేల్చడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.శోభాయాత్రకు వినియోగించే వాహనాలు మంచి స్థితిలో ఉండాలని, డ్రైవర్‌కు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ ఉండడంతో పాటు వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. మద్యం సేవించి ఎట్టి పరిస్థితుల్లోనూ శోభాయాత్రలో పాల్గొనరాదని హెచ్చరించారు.

**వదంతులను నమ్మొద్దు**

సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులు, అసత్య ప్రచారాలను నమ్మవద్దని సీఐ సూచించారు. ఏదైనా సందేహం లేదా సమస్య తలెత్తితే వెంటనే స్థానిక పోలీసులను లేదా డయల్ 112ను సంప్రదించాలని కోరారు. మహిళలు, చిన్నారుల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, వారికి ఇబ్బంది కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**మండపాలపై పోలీసుల నిరంతర పర్యవేక్షణ**

ప్రతి గణేష్ మండపం వద్ద పాయింట్ బుక్ ఏర్పాటు చేస్తామని సీఐ తెలిపారు. ఉదయం, సాయంత్రం, రాత్రి వేళల్లో పోలీసులు మండపాలను పర్యవేక్షించే సమయంలో నిర్వాహకులు పూర్తిగా సహకరించాలని కోరారు.పోలీసు శాఖ సూచించిన అన్ని నియమ నిబంధనలను పాటిస్తూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని సీఐ గోపగాని గురువయ్య గౌడ్ కోరారు. శాంతియుతంగా గణేష్ ఉత్సవాల నిర్వహణకు పోలీసు శాఖతో పాటు ప్రజలు, మండపాల నిర్వాహకుల సహకారం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు.

# కన్నుల పండుగగా రామాసి సిపల్లి మైసమ్మ తల్లి బోనాలు

- హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్
- పోతురాజులతో శివశక్తులతో మైసమ్మ పలారం బండితో ఘనంగా ఊరేగింపు
- అంగరంగ వైభవంగా బోనాల సమర్పణ..
- బిజెపి సీనియర్ నాయకుడు తిరుమని రాఘవేందర్ గౌడ్





**తలకొండపల్లి, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** తలకొండపల్లి: మండలంలోని వెల్జాల్ గ్రామంలో రామాసి సిపల్లి మైసమ్మ బోనాల పండుగను గ్రామ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా శనివారం నిర్వహించారు. బోనాల పండుగ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకుడు తిరువని రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కాళికామాత విగ్రహంతో పోతురాజులతో, శివశక్తులతో మైసమ్మ పలారం బండితో ఊరేగింపు కొనసాగుతూ బొడ్రాయి మహారాజ్ చెట్టు ప్రదక్షిణాలు చేసి రామచిపల్లి మైసమ్మ దగ్గరికి సన్నిధికి చేరుకొని అమ్మవారికి తొట్టెల సమర్పించిన దృశ్యం కన్నుల పండుగ ప్రతి వాడ నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు.డప్పు వాయిద్యాలు, డమరుకాల మోతలు, విన్యాసాలు, గ్రామ యువకుల ఉత్సాహంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించడంతో గ్రామం భక్తులతో కిక్కిరిసింది. బోనాల మహోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ పల్ల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, టిఆర్ఎస్ పార్టీ సర్పంచులు సీనియర్ నాయకులు, పాల్గొన్నారు. బోనాల పండుగ సందర్భంగా ఆలయాలన్నీ ప్రత్యేక అలంకరణతో ఏర్పాటు చేయడం జరిగింది.మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ.. వెల్జాల్ గ్రామంలో ఈసారి రామాసి పల్లి మైసమ్మ తల్లి బోనాల పండుగ ఎంతో అద్భుతంగా, భక్తిభావంతో నిర్వహించడం అభినందనీయమన్నారు. బోనాల నిర్వహణకు సహకరించిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు వద్దే సాయి, పులిజాల రాము, గౌడ సంఘం నాయకులు భాజపా, కాంగ్రెస్,బిఆర్ఎస్ నాయకులు గ్రామ పెద్దలు, యువకులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో,గ్రామ పెద్దలు, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీ అంబాజీ, వార్డు సభ్యులు, గ్రామ యువకులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

## కురవి మండలం సూధనపల్లి పాఠశాలలో మట్టి వినాయకుల (ఎకో ఫ్రెండ్లీగణపతి )తయారీ

- ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు వద్దు
- మట్టి వినాయకులే ముద్దు అని పిలుపు
- ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు చిన్నం ప్రదీప్ కుమార్



**మహబూబాబాద్, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** కురవి మండలం లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల సూధనపల్లి లో విద్యార్థులందరూ మట్టి వినాయకులను( ఎకో ఫ్రెండ్లీ గణపతి) తయారు చేయడం జరిగింది .ఈ కార్యక్రమానికి ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మరియు స్కూల్ అసిస్టెంట్ శ్రీ చిన్నం ప్రదీప్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రజలందరూ మట్టి వినాయకుడిని పూజించాలి. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారైన వినాయకుల వాళ్ళ నీటి కాలుష్యం పెరుగుతుందని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎండి .అంజద్ పాషా, గాండ్ల బాలరాజు, బి. సరోజ, వి.శుభ, కె. సారంగం, ఏ .ప్రగతి,ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ రేఖ మాధవి, ఆయా నీలం వాసవి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎలమశెట్టి ధనమ్మ , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ

- షాబాద్‌లో హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విగ్రహాల పంపిణీ




**షాబాద్, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** షాబాద్ పట్టణంలో హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు.ఈ సందర్భంగా హోప్ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని, మట్టి విగ్రహాలతో పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించవచ్చని తెలిపారు.ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడమే తమ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని, ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి మట్టి వినాయకుడి ప్రతిమలను ఉపయోగించాలని వారు కోరారు కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ ప్రతినిధులు మల్లికార్జున్,కొండ ప్రదీప్, శ్రీనివాస్, అశోక్, బస్వరాజ్, రాఘవేందర్, సత్యేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగ ఉద్యోగుల హక్కులను కాపాడాలి



**శామీర్ పేట , సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** వికలాంగ ఉద్యోగులకు చట్టబద్ధంగా కల్పించాల్సిన హక్కులు, సౌకర్యాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేయాలని విజువల్లి ఛాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం డిమాండ్ చేసింది. మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు.2016 వికలాంగుల హక్కుల చట్టం, సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖల్లో అంధులైన ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. అలాగే శాఖాపరమైన పరీక్షల నుంచి, ఎన్నికల విధుల నుంచి, ముఖ గుర్తింపు ఆధారిత హాజరు నుంచి మినహాయింపు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. వికలాంగ ఉద్యోగుల సామర్థ్యాలను గుర్తించి వారికి అనుకూలమైన పని వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సమావేశంలో పేర్కొన్నారు.మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు కె. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎం.డి. షరీఫ్, అసోసియేట్ అధ్యక్షుడు వై. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బి. మురళి, వై. కోటేశ్వరి, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు కె. సందీప్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డి. బస్వరాజు, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీశైలం, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. నందన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ పోరాటాన్ని మతపోరాటంగా వక్రీకరించొద్దు



**మల్కాజిగిరి, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని ముస్లింలపై హిందువులు జరిపిన పోరాటంగా చిత్రీకరించడం చారిత్రక వాస్తవాలను వక్రీకరించడమేనని సీపీఎం నాయకుడు కోమటి రవి అన్నారు. బీజేపీ చేస్తున్న ఈ వక్రీకరణను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వారోత్సవాలు, సీపీఎం మల్కాజిగిరి మండల దివంగత నాయకుల సంస్మరణ సభను ఆదివారం మల్కాజిగిరి గాంధీ పార్కులో మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.సభకు మండల కార్యదర్శి గుంటి లక్ష్మణ్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా హాజరైన కోమటి రవి మాట్లాడుతూ.. 1948 నుంచి 1953 వరకు ఐదేళ్లపాటు సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం సాగిన ప్రజా పోరాటమని తెలిపారు. భూస్వాముల దోపిడీ, దౌర్జన్యాలు, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా గ్రామగ్రామాన ప్రజలు సంఘటితమై ఉద్యమించారని పేర్కొన్నారు.భూస్వాములు, జాగీర్దారులు నిజాం పాలనకు అనుకూలంగా వ్యవహరిస్తూ రైతులపై పన్నులు, శిస్తులు విధించారని, పంటలను బలవంతంగా స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు. మహిళలపై తీవ్ర అణచివేత, అత్యాచారాలు జరిగాయని, కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలపై కూడా తీవ్ర నిర్బంధం కొనసాగిందన్నారు. ఈ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రజలు సంఘటితమై సాయుధ పోరాటం సాగించారని చెప్పారు.పోరాట కాలంలో భూస్వాముల ఆధీనంలోని సుమారు పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని, మూడు వేల గ్రామాలు విముక్తి పొందాయని తెలిపారు. నాలుగు వేల మంది పోరాట యోధులు ప్రాణత్యాగం చేశారని పేర్కొన్నారు. రజాకార్ల కాల్పుల్లో తొలుత అమరుడైన దొడ్డి కొమరయ్యను స్మరించుకున్నారు. సుందరయ్య, రావి నారాయణరెడ్డి, చండ్ర రాజేశ్వరరావు, బద్దం ఎల్లారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, మగ్దూం మొహియుద్దీన్ తదితరులు పోరాటానికి నాయకత్వం వహించారని తెలిపారు.అనంతరం సీనియర్ నాయకుడు కృపాసాగర్ మాట్లాడుతూ మల్కాజిగిరి ప్రాంతంలో పార్టీ, ప్రజా ఉద్యమానికి సేవలందించిన దివంగత నాయకులు చిందం నర్సింహ, పిల్లి నర్సింగరావు, బిక్షపతి, విజయభాస్కర్, వెంకట్, వెంకటేశ్వర్లు, స్వామిగౌడ్, ముత్యాలు, ఏరాజమల్లయ్య, మల్లయ్య, నాగమణ్యం, రఘుపాల్, భుజంగరావు, గాంధీనగర్ బిక్షపతి, పీసీ పిళ్లై సేవలను కొనియాడారు. వారి కుటుంబ సభ్యులను సన్మానించారు.మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలను సీపీఎం నాయకురాలు లీల ఖండించారు. అనంతరం వెంకట్‌రెడ్డి, హరి, శీను, విజయకుమార్, శ్రీనివాస్, కొండల్, సీనియర్ నాయకుడు నర్సయ్య ప్రసంగించారు. కార్యక్రమంలో సూర్యకుమార్, వైష్ణవి, పద్మ, సరోజ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుడినే పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం:బిమిడి జైపాల్ రెడ్డి




**శామీర్‌పేట, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడటంతో పాటు నీటి వనరుల పరిరక్షణకు తోడ్పడవచ్చని తెలిపారు.వినాయక చవితిని పురస్కరించుకుని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శామీర్‌పేట డివిజన్ పరిధిలోని దేవరయాంజాల్ శ్రీ సీతారామస్వామి దేవస్థానం వద్ద మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భీమిడి జైపాల్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్‌రెడ్డి తదితరులు భక్తులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.మట్టి విగ్రహాలు నీటిలో సులభంగా కలిసిపోవడంతో చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరులు కలుషితం కాకుండా ఉంటాయని వారు తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనాలతో తయారయ్యే విగ్రహాల వల్ల నిమజ్జనం సమయంలో నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. పర్యావరణహిత మట్టి విగ్రహాల వినియోగాన్ని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని కోరారు.భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రకృతి, పరిశుభ్రమైన నీటి వనరులను అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ చేపట్టిన మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం అభినందనీయమని పేర్కొన్నారు.కార్యక్రమంలో మాజీ దేవస్థానం చైర్మన్లు దాసరి గోపాల్‌రెడ్డి, పేండం లక్ష్మి నారాయణ, బీజేపీ నాయకులు పట్నం నర్సింహారెడ్డి, దుర్గం ప్రకాశ్‌గౌడ్, దేవరయాంజాల్ సూపర్‌వైజర్లు ఆనంద్, రజిని తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లు కోల్పోయే ఆర్‌ఓబీ వద్దు.. ఆర్‌యూబీ ముద్దు





**మల్కాజిగిరి, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** అభివృద్ధి పేరుతో తమ ఇళ్లు, ఆస్తులు కోల్పోయే పరిస్థితి కల్పించవద్దని మల్కాజిగిరి నియోజకవర్గంలోని పలు కాలనీలకు చెందిన ప్రజలు డిమాండ్ చేశారు. ఓల్డ్ మల్కాజిగిరి నుంచి జెడ్‌టీసీ–లాల ◌ాపేట్ బ్రిడ్జికి అనుసంధానం చేసేలా ప్రతిపాదించిన ఆర్‌ఓబీ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. "ఆర్‌ఓబీ వద్దు.. ఆర్‌యూబీ కావాలి" అంటూ తమ అభిప్రాయాన్ని స్పష్టం చేశారు.మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఓల్డ్ మల్కాజిగిరి, బాల సరస్వతి నగర్, లక్ష్మీ సరస్వతి నగర్, సర్దార్ పటేల్ నగర్, దుర్గా నగర్, కృష్ణ సాయి కాలనీ, హైదర్ నగర్, ఉప్పరిగూడ తదితర ప్రాంతాల ప్రజలు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి సమస్యను వివరించారు. ప్రతిపాదిత ఆర్‌ఓబీ నిర్మాణంతో తమ ఇళ్లు, ఆస్తులు కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాభిప్రాయానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం స్థానికుల నిర్ణయం మేరకే తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలకు నష్టం కలిగించేలా అభివృద్ధి పనులు చేపట్టకూడదని, ప్రత్యామ్నాయాలను పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు.సుమారు 400 ఇళ్లకు ముప్పుమాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ మాట్లాడుతూ ప్రతిపాదిత ఆర్‌ఓబీ నిర్మాణంతో సర్దార్ పటేల్ నగర్, దుర్గా నగర్, కృష్ణ సాయి కాలనీ, బాల సరస్వతి నగర్, లక్ష్మీ సరస్వతి నగర్, హైదర్ నగర్, ఉప్పరిగూడ, ఓల్డ్ మల్కాజిగిరి ప్రాంతాల్లో సుమారు 400 ఇళ్లు ప్రభావితమయ్యే అవకాశం ఉందన్నారు. అనేక కుటుంబాలు తమ ఇళ్లు, ఆస్తులను కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూనే ప్రజల నివాసాలకు నష్టం కలగకుండా తక్కువ ప్రభావంతో కూడిన ఆర్‌యూబీ నిర్మాణాన్ని పరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర అధ్యయనం చేసిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో బద్దం పరుశురాం రెడ్డి, చిన్న యాదవ్, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మణరావు, సతీష్, శ్రీకాంత్‌తో పాటు వివిధ కాలనీల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.ప్రజల ఇళ్లు, ఆస్తులు కాపాడుతూ ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపేలా అధికారులు ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని కాలనీవాసులు స్పష్టం చేశారు.

# ఇళ్లు కోల్పోయే ఆర్‌యూబీ వద్దు



**నేరేడ్ మెట్ , సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** చంద్రగిరి కాలనీ మీదుగా ప్రతిపాదించిన రైల్వే అండర్ బ్రిడ్జి (ఆర్‌యూబీ) నిర్మాణంతో ఇళ్లు, ఆస్తులు కోల్పోయే పరిస్థితి ఏర్పడితే అంగీకరించేది లేదని కాలనీవాసులు స్పష్టం చేశారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగానే అభివృద్ధి పనులపై నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.వినాయక్‌నగర్ డివిజన్‌లోని ఈస్ట్ చంద్రగిరి కాలనీ, వెస్ట్ చంద్రగిరి కాలనీ, సంతోష్‌మా నగర్, పరిసర ప్రాంతాల కాలనీవాసులు జేఏసీగా ఏర్పడి ఆదివారం సూర్యోదయ వెల్ఫేర్ సొసైటీ కమ్యూనిటీ హాల్‌లో సమావేశమయ్యారు. కార్యక్రమానికి మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజర య్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల అభి ప్రాయానికి వ్యతిరేకంగా ఎలాంటి నిర్ణయాన్ని తీసుకోనివ్వబో మని స్పష్టం చేశారు. ప్రతిపాదిత ఆర్‌యూబీ కారణంగా స్థానికులు ఇళ్లు కోల్పోయే పరిస్థితి ఉన్నందున ప్రజల అభిప్రా యాలను రైల్వే అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రతిపాదనను పునఃపరిశీలించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల ఇళ్లు, ఆస్తులకు నష్టం కలగకుండా చూడటం తన బాధ్యత అన్నారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులు చేపట్టడమే లక్ష్యమని తెలిపారు. వాజ్‌పేయి నగర్ రైల్వే గేటు వద్ద తక్కువ సంఖ్యలో ఇళ్లు మాత్రమే ప్రభావి తమయ్యేలా ఆర్‌యూబీ ప్రతిపాదనను ఆమోదింపజేసి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఆర్కే పురం ఫ్లైఓవర్ విషయంలోనూ పేదల ఇళ్లు కోల్పోయే పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందించేలా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.మల్కాజ్‌గిరి ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న 22ఏ నిషేధిత జాబితా సమస్యను కూడా ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు."మాకొద్దు ఆర్‌యూబీ" అంటూ నినాదా లుప్రతిపాదిత ఆర్‌యూబీ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ కాలనీవా సులు "మాకొద్దు ఆర్‌యూబీ" అంటూ నినాదాలు చేశారు. ప్రజల ఇళ్లు, ఆస్తులకు నష్టం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గంలో నిర్మాణం చేపట్టాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు.సమావేశంలో జేఏసీ ప్రతినిధులు సీతా రాంవర్మ, నజీర్, సంజీవరెడ్డి, భరద్వాజ్, అశోక్‌కుమార్ యాదవ్, శ్వేత, నిషిత, బీఆర్ఎస్ నాయకులు పరశురాం రెడ్డి, జీకే హనుమంతరావు, చిన్న యాదవ్, చంద్రమౌళీ, హేమంత్‌రెడ్డి, పేపర్ శ్రీను, బాలకృష్ణ, ఉమేష్, హేమంత్ పటేల్, శివగౌడ్, అరుంధతి, లక్ష్మీ, అరుణ, లావణ్య తదితరులు పాల్గొన్నారు. స్థానిక కాలనీలకు చెందిన యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ప్రజల రాకపోకలకు మెరుగైన సౌకర్యం కల్పించడంతో పాటు వారి నివాసాలు, ఆస్తులకు నష్టం వాటిల్లకుండా ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంపిక చేయాలని కాలనీవాసులు కోరారు.

# కాసర్ల గడ్డ బస్టాండ్ వద్ద బురదమయమైన రోడ్డు

- **ఫోన్ కాల్ కు వెంటనే స్పందించి చిప్స్ తో మరమ్మతులు**
- *** మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు**



**ముత్తారం, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** వైముత్తారం మండలం కాసర్లగడ్డ బస్టాండ్ సమీపంలో వినాయక మండపం ముందు ముత్తారం—పెద్దపల్లి ప్రధాన రహదారిపై బురద పేరు కుపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని శ్రీ విఘ్నేశ్వర రామాంజనేయ యూత్ సభ్యులు మాజీ జడ్పీటీసీ నాగినేని జగన్మోహన్‌రావు దృష్టికి తీసుకె ళ్లారు.విషయం తెలుసుకున్న వెంటనే నాగినేని జగన్మోహన్‌రావు స్పందించి, వెంటనే లారీచిప్స్ తెప్పించి రోడ్డుపై వేయించి మరమ్మతులు చేయించారు. దీంతో వాహన దారులకు,వినాయక మండపం వద్దకు వచ్చే భక్తుల రాకపోకల ఇబ్బందులు కొంతమేర తొలగిపోయాయి.సమస్యను ఫోన్ ద్వారా తెలియజేయగానే వెంటనే స్పందించి రోడ్డుకు మరమ్మ తులు చేయించిన మాజీ జడ్పీటీసీ నాగినేని జగన్మోహన్‌రావుకు శ్రీ విఘ్నేశ్వర రామాంజనేయ యూత్ కాసర్లగడ్డ సభ్యులు కృత జ్ఞతలు తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి వెంటనే స్పందించిన వారి సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.వి. చారి,అమ్ము లక్ష్మణ్,తిరునహరి రాజు,గుజ్జుల తిరుపతి రెడ్డి,రవీందర్ రెడ్డి,బి.రాజు,రఘుపతి,రమేష్,శ్రీకాంత్,రాజు,శివ,తదితరులు పాల్గొన్నారు.

# 9 ఎకరాల్లో ఎండిన పంట.. మిగిలిన అప్పులు!

- **కౌలు రూ.2 లక్షలు.. సాగు ఖర్చు రూ.4 లక్షలు..**
- **చివరకు పశువులకు మేతగా మారిన పంట**
- **జూరాల నీళ్లు రాక వర్షాభావంతో రైతు కుటుంబానికి తీరని నష్టం**





**వనపర్తి, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :**
చిన్నంబావి మండల కేంద్రంలోని లక్ష్మీపల్లి గ్రామంలో రైతు మధుగం మహేష్ యాదవ్ 9 ఎకరాల భూమి కౌలుకు తీసుకొని ఆశతో మొక్కజొన్న పంట సాగు చేసిన పంట రైతు కుటుంబానికి కన్నీళ్లనే మిగిల్చింది. కౌలు రైతు మధుగం మహేష్ యాదవ్ కుటుంబం, పంట చేతికందకపోవడంతో తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది. 9 ఎకరాల భూమిని కౌలుకు తీసుకోవడానికి రూ.2 లక్షలు, మొక్కజొన్న సాగు కోసం మరో రూ.4 లక్షలు ఖర్చు చేసినట్లు రైతు కుటుంబం తెలిపింది. మొత్తం సుమారు రూ.6 లక్షల పెట్టుబడి పెట్టి పంటపై ఆశలు పెట్టుకున్నారు. అయితే వర్షాలు లేకపోవడంతో పాటు జూరాల కాలువకు సాగునీరు అందక పోవడంతో మొక్కజొన్న పంట పూర్తిగా ఎండిపోయింది. 9 ఎకరాల మొక్కజొన్న పంట ఎండింది. కౌలు రైతుకు మిగిలిన అప్పులు పంటను కాపాడుకునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసినా నీరు అందకపోవడంతో చివరకు చేసేదేమీ లేక ఎండిపోయిన మొక్కజొన్న పంటను పశువులు, గొర్రెలకు మేతగా ఇవ్వాల్సిన దుస్థితి ఏర్పడింది. పంట చేతికందకపోగా, కౌలు డబ్బులు, వ్యవసాయ పెట్టుబడి కోసం చేసిన అప్పులు కుటుంబంపై భారంగా మారాయి.పెట్టుబడి పోయింది.. పంట పోయింది.. అప్పులు మాత్రం మిగిలాయి!పంట ద్వారా ఆదాయం వస్తుందని భావించిన రైతు కుటుంబానికి ఇప్పుడు పెట్టుబడి కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. ఒకవైపు కౌలు భారం మరో వైపు వ్యవసాయ ఖర్చుల కోసం చేసిన అప్పులు దీంతో మధుగం మహేష్ యాదవ్ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది. సాగు నీరు సకాలంలో అందక పోవడం వల్ల తమ లాంటి కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ప్రభుత్వం తమ పంట నష్టాన్ని పరిశీలించి పంట నష్టప పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

# భక్తుల దాహం తీర్చేందుకు వాటర్ డిస్పెన్సర్ విరాళం:డి.జి.వెంకటేష్ గౌడ్



**శామీర్‌పేట, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** ఆలయానికి వచ్చే భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో శామీర్‌పే టలోని కట్ట మైసమ్మ దేవా లయానికి దేశం వెంకటేష్ హాట్ అండ్ కోల్డ్ వాటర్ డిస్పెన్సర్‌ను విరాళంగా అందజేశారు. వేడి, చల్లని నీరు అందించే ఈ యంత్రాన్ని భక్తుల విని యోగార్థం ఆలయ నిర్వాహకులకు అందించారు.ఈ సందర్భంగా దేశం వెంకటేష్ మాట్లాడుతూ.. ఆలయానికి నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారని, వారి సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని తాగునీటి వసతి కల్పించాలనే ఉద్దేశంతో వాటర్ డిస్పెన్సర్‌ను అందించి నట్లు తెలిపారు. భక్తులకు అవసరమైన సమయంలో వేడి, చల్లని నీరు అందుబాటులో ఉండేలా ఈ సౌకర్యం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.భక్తుల అవసరాలను గుర్తించి సేవా దృక్పథంతో వాటర్ డిస్పెన్సర్‌ను విరాళంగా అందించడం పట్ల ఆలయ నిర్వాహకులు, భక్తులు అభినందించారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**శామీర్ పేట, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :**
అలియాబాద్ మున్సిపాలిటీకి చెందిన వేల్పుల భూషణం ఇటీవల మృతి చెందారు. ఆదివారం అలియాబాద్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు తోట లక్ష్మణ్ ఆధ్వర్యంలో షామీర్పేట మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్ సమక్షంలో వేల్పుల భూషణం కుటుంబ సభ్యులకు రూ. 5000 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్నూరు కాపులు ఏలాంటి ఆపదలో ఉన్న వారికి అండగా ఉండి మున్నూరు కాపు సంఘం సభ్యులు ముందుకు వచ్చి ఆదు కుంటామని తెలిపారు. బాధిత కుటుంబీకులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు వైల ఎల్లయ్య, వైల నర్సింగరావు, కరుణాకర్, శ్రీనివాస్, రాజేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్. ఎస్. నేత జె. కే. సాయి అందించిన గణేష్ మండపాలకు లడ్డూ ప్రసాదం పంపిణీ



**నేరేడ్ మెట్,సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :**
గణేష్ చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని నేరేడ్‌మెట్ ప్రాంతంలోని వివిధ గణేష్ మండపాలకు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి లడ్డూ ప్రసాదాన్ని పంపిణీ చేశారు. నేరేడ్‌మెట్ బీఆర్ఎస్ నాయకుడు జేకే సాయిగౌడ్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గణేష్ ఉత్సవాలు భక్తితో పాటు సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రావుల అంజయ్య, జీకే హనుమంతరావు, బద్దం పరుశురాం రెడ్డి, చిన్న యాదవ్, జేకే సాయిగౌడ్, శివగౌడ్, శంకర్‌రావు, రాజేష్‌గౌడ్, నవీన్‌రాజు, అవినాష్, రఘుపతిరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు. మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# మేడ్చల్ కోర్టు సముదాయ భవనానికి శంకుస్థాపన





**మేడ్చల్ కలెక్టరేట్ , సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** మేడ్చల్‌లో కోర్టు సముదాయ భవన నిర్మాణానికి ఆదివారం శంకు స్థాపన జరిగింది. ప్రధాన న్యాయమూర్తి, పరి పాలనా న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ విజ య సేన్‌రెడ్డి, జస్టిస్ నందికొండ నర్సింగ్‌రావు ఈ కార్య క్రమం లో పాల్గొని నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.
మేడ్చల్‌లో కోర్టు సముదాయ భవనం ఏర్పాటు చేయాలన్న దశాబ్దాల కల సాకారం కావడంతో న్యాయవాదులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి ఆర్అండ్‌బీ శాఖ అధికారులు నిర్ణీత గడువులోగా భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలని సూచించారు. కోర్టు సముదాయ భవనం ఏర్పాటుకు పరిపాలనా న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్ నైతిక బాధ్యత తీసుకుని అవసరమైన మార్గదర్శకత్వం అందించారని తెలిపారు. హైకోర్టు న్యాయమూర్తులు సైతం నిర్మాణానికి అవసరమైన సాంకేతిక అనుమతులు తదితర ప్రక్రియల్లో సహకారం అందించారని పేర్కొన్నారు.కోర్టు భవన నిర్మాణం కోసం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. హనుమంత్‌రెడ్డి చేసిన నిరంతర కృషిని జస్టిస్ విజయసేన్‌రెడ్డి అభినందించారు. మేడ్చల్‌లో న్యాయ సేవలు మరింత అందుబాటులోకి తీసుకురావడంలో నూతన కోర్టు సముదాయ భవనం కీలకంగా నిలవనుంది.

# సెప్టెంబర్ 17ను విలీన దినోత్సవం గా ప్రకటించాలి.

- **సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ సభ్యుడు గూగులోత్ రామ్ చందర్**




**ఇల్లందు, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** టేకులపల్లి/ మండల కేంద్రంలో కార్యాలయము నందు మాజీ రాజ్యసభ సభ్యులు జాతీయ సహాయ కార్యదర్శి కామ్రేడ్ నల్లమల గిరి ప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రైతన్న సాయుధ పోరాటాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలి లక్షలాది ఎకరాలు పేదలకు పంచిన ఘనత సిపిఐదే చరిత్రను వక్రీకరించడం సిగ్గుమాలిన చేర్యానీ గూగులోత్ రామ్ చందర్ అన్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ విలీన దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆదివారం టేకులపల్లి మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం నందు తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల సభ చింత కన్నయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రామ్ చందర్ మాట్లాడుతూ తెలంగాణ రైతన్న సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చి ఆ పోరాటంలో కీలక పాత్ర పోషించిన కమ్యూనిస్టుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాలని కోరారు. తెలంగాణలో భూస్వామ్య. నిజాం. నీరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన రైతంగా పోరాటం ఫలితంగా లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత సిపిఐ కి ఉందన్నారు వేలాది మంది రైతులు కార్మికులు ప్రజలు పోరాటంలో పాల్గొని త్యాగాలు చేశారని పేర్కొన్నారు. నిజమైన చరిత్రను ప్రజలకు ముఖ్యంగా యువతకు అందించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు 1947 ఆగస్టు 15 దేశానికి స్వతంత్రం వచ్చిన తెలంగాణ నిజాం నవాబు నిరంకుశ పాలనకు దేశ ముక్కలు భూస్వాములు ఈ ప్రాంత ప్రజలను పీడిస్తూ వెట్టి చాకిరికి బానిసత్వం కొనసాగిస్తూ దీనికి వ్యతిరేకంగా ఆనాడు దొడ్డి కొమరయ్య. మోహిం మొహిద్దిన్. బద్దం ఎల్లారెడ్డి. నాయకత్వన ఆనాడు చాకలి ఐలమ్మ. మల్లు స్వరాజ్యం. చంద్ర రాజేశ్వరరావు నల్లమల గిరిప్రసాద్ నాయకత్వంలో వేలాదిమంది కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సహితులై నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాటం చేసీ సుమారు 5000 మంది ప్రాణ త్యాగం చేశారు. సెప్టెంబర్ 11 నుండి 17 వరకు జరిగిన పోరాటంలో వేలాది మంది కమ్యూనిస్టు పార్టీ నాయకులు చనిపోయారని. 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె రాంబాబు సి కోటేష్ కన్నయ్య శ్యాం బాబు ప్రసాద్ యువరాజు సోనీ అరుణ సుగుణ పాపమ్మ దేవమ్మ భాను శాంత సంధ్య తదితరులు పాల్గొన్నారు

# పినపాక లో భారీ వర్షాలు రైతాంగానికి ఉపశమనం

- **జలమయమైన వాగులు, చెరువులు**





**పినపాక, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం బలహీన పడటంతో పినపాక మండల వ్యాప్తంగా గత రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో వివిధ గ్రామాల్లోని వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. వరి పొలాల్లో నీరు నిండుగా చేరుకున్నాయి. మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న కొన్ని చెరువులు నీటి నిల్వ స్థాయిని దాటి అలుగులు పద్దాయి. భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలపడంతో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలుపుతున్నారు. గత కొన్ని రోజులుగా ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనడం, ఎండలు తీవ్రత అధికంగా ఉండటంతో వరి పొలాల్లో నాటు వేసిన రైతులు నీటి కోసం నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎట్టకేలకు వరునుడి కరుణతో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రైతన్న ముఖంలో ఆశలు చిగురించాయి. ఈ వర్షాలు ఇంకా కొన్ని రోజులు కొనసాగితే అప్పుల ఊబిలో చిక్కుకోకుండా, పెట్టిన పెట్టుబడి, తాము పండిస్తున్న పంట నష్టపోకుండా ఉంటామని రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి పండించే రైతన్నకు ప్రకృతి తన వంతు సహాయం చేసి వరుణుడి దయతో గట్టెక్కాలని అందరం కోరుకుందాం.

# మట్టి వినాయకులను పూజిద్దాం-పర్యావరణాన్ని కాపాడుదాం : చైతన్యపురి బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి.



**చైతన్యపురి, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** గణేష్ చవితి సందర్భంగా చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గారి సహకారంతో డివిజన్ లోని న్యూ దిల్ సుఖ్ నగర్ గౌతమ్ మాడల్ స్కూల్ దగ్గర సుమారు 250 మట్టి ప్రతిమలు కాలనీవాసులకు ఉచితంగా పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్మన్ ఘాట్ హనుమాన్ గుడి మాజీ చైర్మన్ నర్సిరెడ్డి,సీనియర్ నాయకురాలు శోభారాణి,సీనియర్ నాయకులు లక్ష్మి నారాయణ గౌడ్, కవిత,దిల్సుఖ్నగర్ కనక దుర్గ అమ్మవారి గుడి డైరెక్టర్ రామకృష్ణ,కాలనీ సెక్రటరీ సంతోష్,కార్మిక శాఖ అధ్యక్షులు జలంధర్,యువ నాయకులు నరేష్,శ్రీధర్, అఖిల్,రాజు, శ్రవణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఆర్యవైశ్యుల ఆత్మగౌరవం కోసం భవనం








**మేడ్చెల్, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం కలిగిన వారని, సమాజంలో గౌరవం కోసం జీవించే ఆర్యవైశ్యుల్లో ఎంతో మంది పేదలు ఉన్నప్పటికీ తమను పేదలుగా గుర్తించాలని కోరుకోరని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆర్య వైశ్యుల ఆత్మగౌరవం కోసం నిర్మిస్తున్న భవనం పేద ఆర్యవైశ్య కుటుంబాల పిల్లలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. ఆదివారం ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరికి కష్టం వచ్చినా, అవసరమైనప్పుడు అప్పుగా సహాయం అందించడంలో ఆర్యవైశ్యులు ముందుంటారని అన్నారు. గ్రామంలో ఏ శుభకార్యం జరిగినా ముందుగా గుర్తుకొచ్చేది
ఆర్యవైశ్య సోదరులేనని పేర్కొన్నారు. ప్రపంచంలో ప్రధానంగా వ్యవసాయం, వ్యాపారం అనే రెండు వృత్తులే ఉన్నాయని, వ్యాపార రంగంలో ఆర్యవైశ్యులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.మాజీ ముఖ్యమంత్రులు చెన్నారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గల్లాపెట్టె నిర్వహణ బాధ్యతలను ఆర్యవైశ్యులకే అప్పగించేవారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో రాష్ట్రం ఆవిర్భవించడానికి అప్పటి ఆర్థిక మంత్రి రోశయ్య కృషి కారణమని అన్నారు.రోశయ్యతో తనకు ఉన్న అనుబంధాన్ని సీఎం గుర్తుచేసుకున్నారు. శాసనమండలిలో తాను దూకుడుగా మాట్లాడినప్పుడు రోశయ్య పిలిచి ఆవేశాన్ని తగ్గించుకుని అనుభవంతో ముందుకు సాగాలని సూచించారని తెలిపారు. రోశయ్య విమర్శించే వ్యక్తి కాదని, చురకలు వేస్తూ సూచనలు చేసే వారని అన్నారు. ఆయన గౌరవాన్ని కాపాడాలనే ఉద్దేశంతో హైదరాబాద్ నడిబొడ్డున విగ్రహాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు.గాంధీ, పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయంప్రపంచస్థాయి నాయకుడిగా గుర్తింపు పొందిన ఏకైక భారతీయుడు మహాత్మాగాంధీ అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రపంచంలోని ఏ దేశానికి వెళ్లినా గాంధీ
గొప్పతనం తెలియని వారు ఉండరని అన్నారు. భారతదేశం నుంచి ప్రపంచ స్థాయి నాయకుడిగా ఎదిగిన ఆర్యవైశ్య బిడ్డ మహాత్మాగాంధీ కావడం గర్వకారణమన్నారు. అనేక మంది ఆర్యవైశ్య ప్రముఖులు కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించారని తెలిపారు.పొట్టి శ్రీరాములు పోరాటం ఫలితంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని, దేశ సమగ్రత కోసం మహాత్మాగాంధీ ప్రాణత్యాగం చేస్తే రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ప్రాణాలు అర్పించారని పేర్కొన్నారు.ఆర్యవైశ్యులకు రావాల్సిన గుర్తింపు ఇంకా పూర్తి స్థాయిలో దక్కలేదని, వారి పట్ల తమ ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉందని సీఎం తెలిపారు. ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. భవనం పేద ఆర్యవైశ్య కుటుంబాల పిల్లలకు పూర్తిస్థాయిలో ఉపయోగపడేలా చూడాలని సూచించారు.ఐక్యతతోనే రాజకీయ ప్రాధాన్యంఆర్యవైశ్యులంతా ఐక్యంగా ఉంటేనే బలం చేకూరుతుందని రేవంత్‌రెడ్డి అన్నారు. సమైక్యంగా ఒక్క తాటిపై నడిస్తే సమాజంలో మరింత గౌరవం లభిస్తుందని పేర్కొన్నారు. ఆర్య వైశ్యులకు ఒక కార్పొరేషన్ పదవి ఇచ్చామని, కొడంగల్‌లోని ఓ మున్సిపాలిటీలో ఆర్యవైశ్యులకు చైర్మన్ పదవి కల్పించామని గుర్తుచేశారు. రాజకీయాల్లో ఆర్యవైశ్యులు తమ వాటాను సాధించుకోవాలని, ఐక్యతతోనే అది సాధ్యమవుతుందని అన్నారు.కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డి, మాజీ మంత్రి టీజీ వెంకటేశ్, ఏమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్య నారాయణగుప్త, బండారి లక్ష్మారెడ్డి, ప్రకాశ్‌గౌడ్, మల్‌రెడి రంగారెడ్డి, నవీన్‌యాదవ్, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్త, మాజీ ఎంపీ మధుయాష్కీతో పాటు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# మట్టి గణపతుల వైపే మంథని అడుగులు

- పర్యావరణ పరిరక్షణకు ప్రజలు సహకరించాలి... మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్



**మంథని, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** మంథని పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ తో కలసి ఆదివారం పంపిణి చేసారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూమట్టి గణపతిని పూజిద్దాం-పర్యావరణాన్ని రక్షిద్దాం అనే నినాదం తో ప్రజలకు పిలుపునిచ్చారు. వినాయక చవితి ఉత్సవాలను పర్యావరణహితంగా నిర్వహించాలని, మట్టి గణపతి విగ్రహాలను ఉపయోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు.గణపతి ఉత్సవాల్లో ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ ప్లేట్లు తదితర ప్లాస్టిక్ వస్తువులను వినియోగించకుండా పర్యావరణ హిత వస్తువులను ఉపయోగించాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం కలగడంతో పాటు ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్లాస్టిక్ రహిత మంథనిగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి , పాలకవర్గ సభ్యులు కుర్ర లింగయ్య, ఎల్లెంకి వంశీధర్, నాయకులు సమ్మయ్య, రాజు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నవధాన్యాల గణపతి రామకోటి రామరాజు వినూత్న ఆలోచన

- భక్తికి సృజనాత్మకత జోడించి నవధాన్యాలతో గణపతి
- 30ఏళ్ల నుండి ఎన్నో చిత్రాలను చిత్రించిన రామకోటి సంస్థ



**గజ్వేల్, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** వినాయక చవితి సందర్భంగా నవధాన్యాలను కళాత్మకంగా ఉపయోగించి, భక్తి, సృజనాత్మకతను మేళవిస్తూ అద్భుతమైన వినాయక చిత్రాన్ని రూపొందించి అందరినీ ఆకట్టుకున్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్‌కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. వివిధ రంగులు, ఆకృతులతో అలరించే వినాయక చిత్రాలకు భిన్నంగా మన సంప్రదాయానికి ప్రతీకలైన నవధాన్యాలతో విఘ్నేశ్వరుడి రూపాన్ని తీర్చిదిద్దడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా రామకోటీ రామరాజు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా వివిధ రకాల భగవంతుని చిత్రాలను వినూత్న పద్ధతుల్లో రూపొందిస్తూ ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని కలిగించే సందేశాలను అందిస్తున్నా నన్నారు. సకల విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి చిత్రాన్ని మూడు రోజులపాటు ఎంతో శ్రమించి, భక్తిశ్రద్ధలతో నవధాన్యాలతో రూపొందించానని తెలిపారు. ప్రతి సంవత్సరం కొత్త ఆలోచనతో, కొత్త తరహాలో భగవంతుని చిత్రాలను రూపొందించి తద్వారా ఆధ్యాత్మిక సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నానని రామకోటి రామరాజు పేర్కొన్నారు.

# బీజేపీలో భారీగా యువత చేరికలు




**వికారాబాద్, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** వికారాబాద్ జిల్లా నవాబుపేట: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం, బీజేపీ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై నవాబుపేట మండలం ముబారక్‌పూర్ గ్రామానికి చెందిన యువత పెద్ద సంఖ్యలో బీజేపీలో చేరారు. చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.మండల అధ్యక్షుడు చంద్రకాంత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి, గ్రామ బూత్ అధ్యక్షుడు కిరణ్ పాల్గొన్నారు. వార్డు సభ్యుడు జాకా ప్రకాష్‌తో పాటు సంతోష్, శంకర్, దశరథ్, రాములు, పవన్, వెంకటపతి, సంజీవరెడ్డి, డాకయ్య, చంద్రయ్య, బుచ్చయ్య, అనంతయ్య, శ్రీపతి, వెంకట్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, పర్మారెడ్డి, వంశీరెడ్డి, పాండురంగా రెడ్డి, నర్సింలు, సుశాంత్‌రెడ్డి, బిక్షపతి, మల్లారెడ్డి, పరమేష్, విట్టల్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు బీజేపీలో చేరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కంజర్ల ప్రకాష్, శ్రీశైలం, శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌తో పాటు సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీకి ప్రజల మద్దతు పెరుగుతోందని నాయకులు పేర్కొన్నారు.

# రైతులను నిర్బంధించడం దుర్మార్గం: మెతుకు ఆనంద్




**వికారాబాద్, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** వికారాబాద్: పరిగి మండలం కాడ్లాపూర్ రైతుల సమస్యలను తెలుసుకునేందుకు వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌ను పోలీసులు అడ్డుకోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను పోలీసులు అదుపులోకి తీసుకుని, కనీసం తాగునీరు కూడా అందించలేదని ఆరోపించారు. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి, అదుపులో ఉన్న రైతులను వెంటనే విడుదల చేయాలని కోరారు.కాడ్లాపూర్‌లో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు రైతుల నుంచి బలవంతంగా భూములు తీసుకోవడం సరికాదని మెతుకు ఆనంద్ అన్నారు. రైతులు భూములు ఇచ్చారని పరిగి ఎమ్మెల్యే శాసనసభలో చెప్పడం వాస్తవానికి విరుద్ధమని విమర్శించారు. భూములు ఇవ్వని రైతులను ఒత్తిడికి గురిచేయడం, తమ నిరసన తెలిపిన రైతులను అర్ధరాత్రి అరెస్టు చేయడం అన్యాయమన్నారు.పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ఇతర ప్రాంతాల్లో అనువైన భూములు ఉన్నప్పటికీ కాడ్లాపూర్ రైతులనే ఎందుకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ప్రశ్నించారు. జిల్లాకు ముఖ్యమైన పదవుల్లో ఉన్న ముఖ్యమంత్రి, శాసనసభాపతి రైతుల సమస్యపై స్పందించాలని కోరారు. కాడ్లాపూర్ రైతుల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, బలవంతపు భూసేకరణను నిలిపివేయాలని మెతుకు ఆనంద్ డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యే పాయం చొరవతో నియోజకవర్గానికి భారీగా నిధులు

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొడిశాల రామనాథం



**పినపాక, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా పినపాక శాసన సభ్యులు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకురావడం పట్ల, కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి జిల్లా ఉపాధ్యక్షులు గోడిశాల రామనాథం హర్షం వ్యక్తం చేశారు.నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే పాయం చేస్తున్న కృషి మూలంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి 186 కోట్ల రూపాయల నిధులు తీసుకురావడం పట్ల ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలుపుతూ పినపాక మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా, అభివృద్ధి అంటేనే పాయం అన్నట్టుగా ఎమ్మెల్యే ఎంతో చిత్తశుద్ధితో పని చేస్తూ రహదారులు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తో చర్చించి భారీ స్థాయిలో నిధులు తీసుకొని వచ్చారని ప్రజల అవసరాలను గుర్తించి ఏడు ఏజెన్సీ మండలాల్లో తాగునీరు, రోడ్లు, వంతెనల మరమ్మత్తులు, ఇతర సౌకర్యాల కల్పనకు నిధులు ఉపయోగిస్తామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలను కల్పించడమే లక్ష్యంగా పనులను దసరా లోపే ప్రారంభించి, 15 సంవత్సరాల పాటు నిర్వహణ బాధ్యత సంబంధిత సంస్థలకు అప్పజెప్పే విధంగా పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఎమ్మెల్యే పాయం చేస్తున్న ప్రయత్నాలకు ప్రజల సహకారం అవసరమని గొడిశాల రామనాథం కోరారు. నియోజకవర్గ ప్రజల చిరకాల సమస్యలకు పరిష్కారం దిశగా ఈ స్థాయిలో భారీ నిధులను సమకూర్చటం నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

# మధుయాష్కి గారికి శుభాకాంక్షలు తెలిపిన దేప భాస్కర్ రెడ్డి.



**మహేశ్వరం, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్ పర్సన్ గా నియమితులైన సందర్భంగా టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి, జ్ఞాపికను అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలుక ఉపేందర్ రెడ్డి, ఆర్కే పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత, డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లెంకి ధనరాజ్ గౌడ్, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, శ్రీ ఖిల్లా మైసమ్మ దేవాలయ మాజీ ఛైర్మెన్ సురేష్, యువజన కాంగ్రెస్ నాయకులు పెద్దపూర సైదులు, షేక్ అక్బర్, ఇమ్రాన్ అలీ, జంగా రెడ్డి, సంతోష్_ గార్లు తదితరులు పాల్గొన్నారు.

# కుల్కచర్ల మండల టీయూడబ్ల్యూజే కమిటీ ఎన్నిక



**వికారాబాద్, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** వికారాబాద్ జిల్లా కుల ్కచ ర ్ల: ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు జర్నలిస్టులు నిబద్ధతతో పనిచేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల కమిటీ ఉపాధ్యక్షులు దోరెపల్లి శ్రీనివాస్ అన్నారు.కుల్కచర్ల మండల కేంద్రంలో పరిగి వర్కింగ్ జర్నలిస్టుల కమిటీ ఆధ్వర్యంలో టీయూడబ్ల్యూజే (హెచ్-143) మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మిద్దె నర్సిములు, ఉపాధ్యక్షులుగా దోరెపల్లి శ్రీనివాస్, రాఘవేందర్ చారి, ప్రధాన కార్యదర్శిగా అల్లం శ్రీనివాస్, కోశాధికారిగా రవికుమార్, కార్యదర్శిగా చిల్లా చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎర్ర విష్ణువర్ధన్ రెడ్డి ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా చీమ ఆనంద్, మందుల శంకర్, కృష్ణ, కేశవులు, రామస్వామి ఎంపికయ్యారు.నూతన కమిటీ సభ్యులకు పలువురు జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పరిగి అధ్యక్షులు శ్రీనివాసరావు, ఎన్టీవీ రిపోర్టర్ శ్రీనివాస్, రిపోర్టర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ..

**మియాపూర్, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** మియాపూర్ డివిజన్ పరిధిలోని జనప్రియ వెస్ట్ సిటీలో , ఆర్ బి ఆర్ కాంప్లెక్స్, వీడియాకాలని, ఆనంద నిలయం, ఎస్ ఆర్ ఎస్టేట్స్, ప్రగతి ఎన్క్లేవ్, దోవ కాలని, మాతృశ్రీనగర్ లలో ఘనంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేశారు. "పర్యావరణాన్ని పరిరక్షణ, మట్టి వినాయక ప్రతిమల పూజ అనే నినాదంతో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ వారి సతీమణి దోనేపూడి రమాదేవి లు వారి మిత్రబృందం ఆధ్వర్యంలో నిర్వహించారు.పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, పర్యావరణహిత వినాయక చవితి వేడుకలను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రతి సంవత్సరం ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మియాపూర్-మక్త మహబూబ్‌పేట్ , మాతృశ్రీ నగర్ డివిజన్ ల పరిధిలోని వివిధ కాలనీ లలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ వారి సతీమణి దోనేపూడి రమాదేవి, ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు , వెస్ట్ సిటీ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు సందీప్ రెడ్డి , గోవర్ధన్ , ప్రసాద్, మరియు వివిధ కాలనీ సభ్యులతో, వెంకట్రావు , రావిళ్ల శ్రీను, ఇతర స్థానిక నాయకులతో కలిసి కాలనీ వాసులకు మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ టీమ్ సభ్యులు మరియు స్థానిక నాయకులు భాష, సురేందర్, పరమేశ్వర రావు, శ్రీనివాస్, ప్రసాద్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ప్రసాద్, దొప్పలపూడి వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, రాజేష్, వరుణ్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), మూర్తి,పవన్, అభిజిత్, రాము, యశ్వంత్, నాని తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో స్థానిక నాయకులు, యువత, మహిళలు, కాలనీ వాసులు భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## వీడియో విత్ మట్టి వినాయకుడు కార్యక్రమం

- మిరియాల ప్రీతమ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభం..



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** ఇల్లందు కోర్టు ఆవరణం నందు ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్జి స్వరూప కాటం హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశం కక్షిదారులు క్షణికావేక్షంలో పెట్టుకున్న రాజీ పడదగిన పోలీస్ కేసులు, గృహ హింస కేసులు, మనోవర్తి కేసులు, చెక్ బౌన్స్ కేసులు, సివిల్ ధావాలు ఇట్టి కేసులు ఇరు వర్గాలు వచ్చి పంతాలకు పోకుండా రాజీ కుదుర్చుకున్నట్టయితే తమ విలువైన కాలాన్ని, డబ్బును ఆదా చేసుకున్న వారు అవుతారని, ఒకసారి లోక్ అదాలత్ లో రాజీ పడినట్లయితే పై కోర్టు వెళ్లి అప్పీల్ చేసుకుని అవకాశం కూడా ఉండదని, ఇరు వర్గాలు కూడా గెలిచినట్లే అవుతుందని తెలిపారు. కావున కక్షిదారులు ఈ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు. శనివారం లోక్ అదాలత్ లో 583 కేసులు పరిష్కరించబడ్డాయి అని తెలిపారు. ఇల్లందు మండల న్యాయాధికార సంస్థ ఆధ్వర్యంలో జడ్జి చేతులమీదుగా కక్షిదారులకు అరటి పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్జితో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్. కే. యం. డి కాసిం, సీనియర్ న్యాయవాదులు బాలకృష్ణ, దంతాల ఆనంద్, పప్పుల గోపీనాథ్, జూనియర్ న్యాయవాదులు కీర్తి కార్తిక్, మామిడి సత్య ప్రకాష్, పైల జయప్రకాష్, కే. ఉమామహేశ్వరరావు ఎస్, సత్యనారాయణ దొర, ఎస్. బన్సీలాల్, కోర్టు సూపర్డెంట్ శ్రీరంగం రామకృష్ణ, పోలీస్ మరియు బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బుద్వేల్ నుంచి కిస్మత్ పూర్ వెళ్ళే దారిలో ఏర్పాటు చేసిన శ్రీ కనకధార హోమ్ ఫుడ్స్ ను ప్రారంభించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 13 , నేటి శుభోదయ :** బుద్వేల్ నుంచి కిస్మత్ పూర్ వెళ్లే దారిలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ కనకదుర్గా హోమ్ ఫుడ్స్ స్వీట్ షాప్ ను ఆదివారం ఉదయం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. శ్రీ కనకదుర్గ హోమ్ ఫుడ్స్ ను న్యూ గ్రీన్ సిటీకి చెందిన రామ్ గోపాల్, కీర్తి, ఆర్య , సుబ్రహ్మణ్యేశ్వర రావు, అహల్య ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త వేణు కాకుమాను లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుకాణ యజమాని రామ్ గోపాల్ మాట్లాడుతూ, హోమ్ ఫుడ్ ఎక్స్ పీరియన్స్ ను వినియోగదారులకు అందించడానికి శ్రీ కనకధార హోమ్ ఫుడ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజలకు మేలైన ఆహార పదార్థాలు అందజేయడానికి కృషి చేయాలన్నారు. శ్రీ కనకదుర్గ ఓం ఫుడ్స్ లో లభించే మిఠాయిలు, తినుబండారాలు ఇంట్లో తయారు చేసిన మాదిరిగా ఉన్నాయన్నారు. కిష్టమ్మ గుట్ట ప్రాంతం బాగా అభివృద్ధి చెందుతుందని, బుద్వేల్, కిస్మత్ పూర్ తదితర ప్రాంతాలకు ఈ దుకాణం సెంటర్ పాయింట్ గా అవుతుందన్నారు. వినియోగదారులు ఇష్టపడే వివిధ రకాల తినుబండరాలను అందుబాటులో ఉంచాలన్నారు. దుకాణ యజమాని రామ్ గోపాల్ మాట్లాడుతు , సరసమైన ధరలకు, నాణ్యమైన మిఠాయిలు, ఇతర తెనుబండరాలను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. కార్యక్రమంలో సినీ నటులు రచ్చ రవి, రాజేందర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు పడమటి శ్రీధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోరని బాలరాజ్, రగడంపల్లి శ్రావణ్, ఎం ప్రభాకర్ రెడ్డి, రాపోలు సత్తయ్య, స్థానిక నాయకులు పెండ్యాల సాయి మల్లిక్, అప్పారెడ్డి గూడెం మహేందర్, బి రాజ్ గోపాల్, మహేశ్వరి, సీనియర్ పాత్రికేయులు అప్పారెడ్డిగూడెం భీమయ్య, మాధవి, అక్షయ, స్నిగ్ధ, కోరని కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మియాపూర్‌లో పర్యావరణహిత వినాయక చవితికి ప్రోత్సాహం అందించిన యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు ..

- సాయిరాం నగర్, జనప్రియ వెస్ట్ సిటీ, ఆరోబిందో కాలనీలలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ
- సంప్రదాయాలకు గౌరవం ప్రకృతికి రక్షణ... పర్యావరణహిత వినాయక చవితి మన సమిష్టి బాధ్యత: యలమంచి ఉదయ్ కిరణ్..



**మియాపూర్ , సెప్టెంబర్ 13, నేటి శుభోదయ** పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, సంప్రదాయాలను కొనసాగిస్తూనే పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలను నిర్వహించాలనే సందేశంతో యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మియాపూర్ ,మక్త మహబూబ్‌పేట్ డివిజన్స్ పరిధిలోని సాయిరాం నగర్ కాలనీ, జనప్రియ వెస్ట్ సిటీ, ఆరోబిందో కాలనీలలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాలను యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో యలమంచి ఉదయ్ కిరణ్ స్థానిక కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, నాయకులు, యువత, సభ్యులతో కలిసి కాలనీ వాసులకు మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు. పర్యావరణహిత వినాయక చవితి నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, మట్టి విగ్రహాల ప్రాధాన్యతను వివరించారు.ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ, మన విశ్వాసాలు, ఆధ్యాత్మిక సంప్రదాయాలు, సంస్కృతిని గౌరవించడంతో పాటు ప్రకృతిని పరిరక్షించడం కూడా ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. పర్యావరణానికి హాని కలిగించే విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాలను ఎంచుకుని వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో, పర్యావరణహితంగా జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.మట్టి వినాయక విగ్రహాల వినియోగం ద్వారా నీటి వనరుల కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించవచ్చని పేర్కొన్నారు. పండుగల సందర్భంగా మనం తీసుకునే చిన్నచిన్న బాధ్యతాయుత నిర్ణయాలు భావితరాలకు ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన పర్యావరణాన్ని అందించేందుకు దోహదపడతాయని అన్నారు.

## జగదీశ్వర్ గౌడ్, నల్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో లేబర్ కార్డుల పంపిణీ..





**చందానగర్, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ స్టేడియంలో రాష్ట్ర ఐఎన్టీయూసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, టిపిసిసి లేబర్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ నల్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డు అవగాహన సదస్సు మరియు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ హాజరై కార్మికులకు లేబర్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డు తీసుకోవడం వల్ల తెలంగాణ ప్రభుత్వం ద్వారా అనేక సంక్షేమ పథకాలను పొందవచ్చని అన్నారు. ప్రమాద మరణానికి రూ.6 లక్షలు, సహజ మరణానికి రూ.1.30 లక్షలు , అంత్యక్రియల ఖర్చు, వైకల్యానికి రూ.5 లక్షల వరకు సాయం, ఆడబిడ్డ పెళ్లికి రూ.30,038, ప్రసూతి సాయం రూ.30,038, ఉచిత వైద్యం, ఈ స్ ఐ , ఈ పి ఫ్ , పిల్లలకు స్కాలర్ షిప్, ఉచిత టూల్ కిట్లు, నైపుణ్య శిక్షణ వంటి ప్రయోజనాలు లేబర్ కార్డు ద్వారా లభిస్తాయని వివరించారు.ఈ కార్యక్రమంలో లేబర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి వీర బొమ్మ రమేష్, లేబర్ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు వీరమల్ల వీరేందర్ గౌడ్, ఉయ్యూరు శ్రీదేవి, డిసిసి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి,లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ ముద్దంగుల తిరుపతి లేబర్ సెల్ శేర్లింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు మాదిరెడ్డి మోహన్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి కట్ల శేఖరరెడ్డి,వీరమల్ల సంగీత వీరేందర్ గౌడ్, , శేరిలింగంపల్లి నియోజక వర్గం లేబర్ సెల్ జనరల్ సెక్రెటరీ బి. నాగరాజు, శేరిలింగంపల్లి నియోజకవర్గం లేబర్ సెల్ సెక్రెటరీ నగరపు జాన్సన్, లేబర్ సెల్ మియాపూర్ డివిజన్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి,లేబర్ సెల్ శేర్లింగంపల్లి డివిజన్ అధ్యక్షులు పల్లె వెంకటరెడ్డి లేబర్ సెల్ చందనగర్ డివిజన్ అధ్యక్షురాలు శాంత, ఉపాధ్యక్షురాలు నజియా బేగం, మూర్తి, మాణిక్యం, రాబర్ట్, రమేష్, గోపాల్ ,శాంతమ్మ, ఐ న్ టీ యూ సి, లేబర్ సెల్, కాంగ్రెస్ నాయకులు, నాయకురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాల పంపిణీ





**బాలానగర్, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణ కోసం జహీరాబాద్ ఎంపి సురేష్ కుమార్ శెట్కార్ సూచనల మేరకు బాలానగర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, మల్లికార్జున్ ఆ ధ్వ ర్యంలో ఆదివారం రాజు కాలనీ గాంధీ బొమ్మ వద్ద ఉచితంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జి, ఖమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్, కూకట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, బాలానగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు పులి శివ కుమార్ గౌడ్ హాజరై విగ్రహాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, నగరంలో పర్యావరణహిత మట్టి విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో మాదిరిగానే స్థానిక మున్సిపల్, పర్యావరణ శాఖ లేదా స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఉచిత మట్టి విగ్రహాలను పెద్ద ఎత్తున పంపిణీ ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు పులి శ్రీకాంత్ పటేల్, అధికార ప్రతినిధి మధు మోహన్, సీనియర్ నాయకులు సత్యాపాల్ రెడ్డి, మహంకాళి శ్రీనివాస్, శ్రీకాంత్ గౌడ్, సదా గౌడ్, దండు రవి గౌడ్, జల్లా శివ, జావీద్, భారత్, మహిళా నాయకురాలు సాయి భారతి, పద్మావతి, ఊర్మిళ, శ్రీమలత తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో ఈ నెల 19న భారీ మెగా జాబ్ మేళా





**కోదాడ, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** సూర్యాపేట జిల్లా నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు కల్పించే లక్ష్యంతో ఈ నెల 19న కోదాడలోని సి.సి.రెడ్డి పాఠశాలలో భారీ మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.ఆదివారం అధికారులతో వెబెక్స్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఈ జాబ్ మేళాలో 10వ తరగతి ఉత్తీర్ణుల నుంచి ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, పాలిటెక్నిక్ తదితర ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చేసిన అభ్యర్థుల వరకు అందరూ పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు.జాబ్ మేళాలో దాదాపు 250కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయని మంత్రి వెల్లడించారు. అభ్యర్థులు kodadmegajobmela.com వెబ్‌సైట్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని, లేదా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.నమోదు పూర్తయిన అనంతరం ప్రతి అభ్యర్థికి ప్రత్యేక క్యూఆర్ కోడ్‌తో కూడిన అక్నాలెడ్జ్‌మెంట్ అందుతుందని తెలిపారు. ఒక్కో అభ్యర్థి గరిష్టంగా 5 కంపెనీల ఇంటర్వ్యూలను ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుందని వివరించారు.జాబ్ మేళా రోజున అభ్యర్థులు తమ అక్నాలెడ్జ్‌మెంట్ ప్రింటౌట్‌తో పాటు 5 సెట్ల బయోడేటా ప్రతులను తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. 19వ తేదీ ఉదయం 8 గంటల నుంచే ఎంపిక ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు.గ్రామస్థాయిలో టామ్‌టామ్ ద్వారా ప్రచారం నిర్వహించాలని, సామాజిక మాధ్యమాలు, వాట్సాప్ గ్రూపుల ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించాలని మండల స్థాయి అధికారులను మంత్రి ఆదేశించారు. సూర్యాపేట, ఉమ్మడి నల్గొండ పరిధిలోని జూనియర్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లు, యాజమాన్యాలతో మాట్లాడి విద్యార్థులు అధిక సంఖ్యలో నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

# ఆకలితో ఉన్న వారికి ఆహార దానం

- **ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి వద్ద సుమారు 200 మందికి మధ్యాహ్న భోజనం పంపిణీ**

**హైదరాబాద్, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** ఆకలితో ఉన్న వారికి అండగా నిలవడం, ఆపదలో ఉన్నవారికి మానవతా దృక్పథంతో సహాయం అందించడమే లక్ష్యంగా యూనివర్సల్ హ్యూమానిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. దీమా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో హైదరాబాద్‌లోని ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి వద్ద సుమారు 200 మందికి మధ్యాహ్న భోజనాన్ని పంపిణీ చేశారు. క్యాన్సర్ వంటి తీవ్రమైన అనారోగ్యంతో ఆసుపత్రులకు వచ్చే రోగులు, వారి కుటుంబ సభ్యులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చులతో పాటు రోజువారీ భోజనం కూడా భారంగా మారుతుందని నిర్వాహకులు తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో కనీసం ఒక పూట భోజనం అందించడం ద్వారా వారికి కొంత ఊరట కలిగించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఆసుపత్రి పరిసరాల్లో ఆకలితో ఉన్న వారిని గుర్తించి, వారికి ఆప్యాయతతో భోజనం అందించారు. ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా సమాజంలోని అవసరమైన వారికి సహాయం చేయడమే నిజమైన మానవత్వానికి నిదర్శనమని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమంలో యూనివర్సల్ హ్యూమానిటీ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కింతల విజయరాణి, ఉపాధ్యక్షురాలు శ్రావ్య అర్చన, కొలిపాక సాయికిరణ్, మొహమ్మద్ రఫీక్ తదితరులు పాల్గొని, కార్యక్రమాన్ని సమన్వయం చేస్తూ అవసరమైన వారికి భోజనం అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఆకలితో ఉన్న వ్యక్తికి ఒక పూట భోజనం అందించడం కేవలం ఆహారం ఇవ్వడం మాత్రమే కాదని, ఆ సమయంలో అతనికి అండగా నిలవడమని అన్నారు. మానవత్వం, సేవాభావం ప్రతి ఒక్కరిలో పెంపొందాలని, సమాజంలో అవసరమైన వారిని గుర్తించి వారికి చేతనైన సహాయం అందించాలనే లక్ష్యంతో యూనివర్సల్ హ్యూమానిటీ చారిటబుల్ ట్రస్ట్ ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ సేవా కార్యక్రమానికి సహకారం అందించిన దీమా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యానికి, నిర్వాహకులకు ట్రస్ట్ ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సేవా కార్యక్రమాలకు సంస్థ అందిస్తున్న సహకారం అభినందనీయమని, భవిష్యత్తులో కూడా మరిన్ని మానవతా కార్యక్రమాలను కలిసి నిర్వహించేందుకు సహకారం కొనసాగించాలని ఆకాంక్షించారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడినవారు, అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలు,



ఆకలితో ఉన్న నిరుపేదలను గుర్తించి వారికి అవసరమైన సమయంలో సహాయం అందించడమే ట్రస్ట్ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో ఆహార పంపిణీతో పాటు విద్య, వైద్యం, పేద కుటుంబాలకు సహాయం, అత్యవసర పరిస్థితుల్లో మానవతా సేవలు వంటి పలు కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఒక్కరి ఆకలి తీర్చడం చిన్న సహాయం కావచ్చు, కానీ ఆ వ్యక్తికి అది ఆ రోజు అందిన గొప్ప మానవత్వం కావచ్చనే సందేశంతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు.

## జెవీఆర్ ఈవీ మొబిలిటీ స్టోర్ ప్రారంభించిన ఎమ్మెల్యేపద్మావతి రెడ్డి





**సూర్యాపేట, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** సూర్యాపేట జిల్లాకోదాడ పట్టణంలో జేవిఆర్ మొబిలిటీ ఆధ్వర్యంలో ఈ– బైక్స్ ఈ – ఆటో ఎలక్ట్రిక్ వాహనాలకు సంబంధించిన ఈవీ మొబైల్ స్టోర్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి ప్రారంభించారు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించడం పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే గ్రీవ్ మొబిలిటీ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం వారి లక్ష్యమని జిల్లేపల్లి వెంకటేశ్వరరావు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆవుల రామారావు , కనగాల వెంకటరామయ్య ,నూనె సులోచన, సిపిఎం నాయకులు బసవయ్య, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు బషీర్, సంస్థ ఎండి జిల్లేపల్లి వెంకటేశ్వరరావు, జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల వీర ఆంజనేయులు ,పట్టణ పుర ప్రముఖులు మరియు మేళ్లచెరువు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

- **పర్యావరణ పరిరక్షణపై తెలంగాణ యువత అవగాహన కార్యక్రమం**



**షాపూర్ జీడిమెట్ల, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** తెలంగాణ యువత ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించే ఉద్దేశంతో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం జీడిమెట్ల షాపూర్‌లోని భాస్కర్ హాస్పిటల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ యువత రాష్ట్ర అధ్యక్షులు ఇమ్మడి సతీష్, జనరల్ సెక్రటరీ మల్లికార్జున్, తెలంగాణ డాక్టర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు డా. కిరణ్ కుమార్ తదితరులు పాల్గొని ప్రజలకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.పర్యావరణ పరిరక్షణపై అవగాహనఅనంతరం ప్రజలకు పర్యావరణ పరిరక్షణ, చెరువులు–కుంటల సంరక్షణ ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయడం వల్ల జలవనరులు కలుషితమై పర్యావరణానికి హాని కలుగుతుందని వివరించారు. ప్రకృతిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా భాస్కర్ హాస్పిటల్ ఎండీ డా. ప్రదీప్, తెలంగాణ డాక్టర్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. కె. కళ్యాణ్ కుమార్, డా. అన్వేష్, డైరెక్టర్ వినయ్, తెలంగాణ డాక్టర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు, వైద్య బృందం సభ్యులు, తెలంగాణ యువత నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాపర్తి శరత్ జన్మదిన వేడుకలు

**ఖమ్మం, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :**
ఖమ్మం మాజీ కార్పొరేటర్ రాపర్తి శరత్ జన్మదిన వేడుకలు ఆదివారం రాపర్తి శరత్ క్యాంప్ ఆఫీస్ నందు మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు అధ్యర్యంలో చాలా ఘనంగా జరిగాయి. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పాత్రికేయ మిత్రులు,హితులు, మున్నూరు కాపు నాయకులు, వార్డు సభ్యుల నడుమ భారీ కేక్ కటింగ్ తో జరిగాయి. ఈ కార్యక్రమంలో డి సి సి జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య, చందు జనార్ధన్,శీలంశెట్టి వీరభద్రం, పసుపులేటి దేవేందరరావు, మదూరూ పూర్ణ చందర్ రావు,మెంతుల శ్రీశైలం, బచ్చు మధు, తాళ్లూరి హనుమంతరావు, పసుపులేటి నాసరయ్య,తోట రామారావు, జంగిలి రమణ, రంగా జనార్ధన్,ఉండేలా గంగాధర్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, పసుమర్తి రామ్మోహన్, ప్రసన్న, గంగిశెట్టి శ్రీనివాస్, బొమ్మిశెట్టి రమేష్,యర్రా అప్పారావు,మాటేటి రవి సి హెచ్ విప్లవ కుమార్, బైరిశెట్టి శ్రీనివాస్, సూరపనేని బాబురావు, పసుపులేటి నాగరాజు, ఉపేందర్, నాగసాయి శేఖర్, పాల్వంచ రామారావు, తీగల విజయ్, ముత్యం ఉప్పలరావు, పసుపులేటీ నాగేశ్వరరావు, హుస్సేన్, యాకుబ్ , వెంకట్ నాయుడు మరియు భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాడు భూస్వాముల పెత్తనం, నేడు కార్పొరేట్ల ఆధిపత్యం

- **మారిన దోపిడీ రూపాలు**
- **కర్నాటి కృష్ణయ్య పోరాట స్ఫూర్తితో ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి**

**ఖమ్మం, నేలకొండపల్లి, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :**
నాడు నైజాం పాలనలో భూస్వాములు, జమిందార్లు, దేశ్‌ముఖ్‌ల పెత్తనం కొనసాగితే.. నేడు కార్పొరేట్ సంస్థలు భూములు, సహజ వనరులు, ప్రభుత్వ రంగ సంస్థలపై ఆధిపత్యం కోసం ప్రయత్నిస్తున్నాయని సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు అన్నారు. దోపిడీ రూపాలు మారినా దోపిడీ స్వభావం మాత్రం కొనసాగుతోందని, కర్నాటి కృష్ణయ్య పోరాట స్ఫూర్తితో నేటి ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా ఆదివారం నేలకొండపల్లిలోని కర్నాటి కృష్ణయ్య స్తూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం వేలాది మంది రైతులు, కూలీలు, పేదలు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో వీరోచితంగా పోరాడారని గుర్తుచేశారు. నైజాం నిరంకుశ పాలన, భూస్వాముల దోపిడీ, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా కర్నాటి కృష్ణయ్య వంటి యోధులు ప్రజలను చైతన్యపరిచి ఉద్యమంలోకి తీసుకువచ్చారని తెలిపారు.నేలకొండపల్లి మండలానికి చెందిన కర్నాటి కృష్ణయ్య తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించడంతో పాటు, అనంతరం ఖమ్మం తొలి శాసనసభ్యుడిగా ప్రజల సమస్యలను శాసనసభలో బలంగా వినిపించారని హేమంతరావు పేర్కొన్నారు. పేదలు, రైతులు, కార్మికుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన ఆయన ప్రజా సేవ, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమన్నారు.నాడు భూస్వాములు రైతుల భూములు, శ్రమను దోచుకుంటే, నేడు కార్పొరేట్ శక్తులు వ్యవసాయ భూములు, సహజ వనరులు, ప్రభుత్వ రంగ సంస్థలను తమ ఆధీనంలోకి తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని హేమంతరావు విమర్శించారు. ప్రజల సంపదను కొద్దిమంది చేతుల్లో కేంద్రీకరించే విధానాలను ప్రతిఘటించాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను భావితరాలకు తెలియజేయాలని, కర్నాటి కృష్ణయ్య వంటి పోరాట యోధుల ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. రైతులు, కార్మికులు, కూలీలు, యువత, పేదల హక్కుల పరిరక్షణకు ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. నాడు నైజాం నిరంకుశత్వంపై సాగిన పోరాట స్ఫూర్తితో.. నేడు కార్పొరేట్ ఆధిపత్యం, ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలను బలోపేతం చేయడమే కర్నాటి కృష్ణయ్యకు నిజమైన నివాళి అని బాగం హేమంతరావు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భానుప్రసాద్, యర్ర బాబు, తోట రామాంజనేయులు, తాటి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్తియ శ్రీనివాసరావు, మండల కౌన్సిల్ సభ్యులు కాశబోయిన అయోధ్య, పాలపాటి అశోక్, చావ గణపతి, బాలిన కృష్ణంరాజు, ఎస్.కె. సలాం, కనకబండి రామయ్య, చిర్ర ప్రసాద్, తేజావత్ రూప్లా, పొలంపల్లి నారయణ, పాలకూర్తి తిరుపతిరావు, బాలేబోయిన వెంకటేశ్వర్లు, ఆలేటి ఉమామహేష్,రావెళ్ల కృష్ణ, మూడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించకపోతే పోరాటమే

- **టియస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలం వెంకట్**

**ఖమ్మం, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :**
రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించకపోతే పోరాడుతామని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలం వెంకట్ తెలియజేశారు. ఆదివారం స్థానిక యుటిఎఫ్ భవన్ నందు షేక్.రంజాన్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యోగ సంఘాల జేఏసీ కి ఇచ్చిన హామీ మేరకు వెంటనే పిఆర్సి నివేదిక తెప్పించుకొని అమలు చేయాలని, డిఏ లను విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరారు. సిపిఎస్ విధానం రద్దు చేయాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వెంటనే అమలు చేయాలని కోరారు. హామీలను అమలు చేయకపోతే పెద్ద ఎత్తున జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని తెలియజేశారు. అదేవిధంగా అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల షెడ్యూల్ ని విడుదల చేయాలని, సర్వీసు రూల్స్ సమస్యను పరిష్కరించి డైట్ లెక్చరర్లు, ఎంఈఓ, డిప్యూటీఇఓ పదోన్నతులను ఇవ్వాలని కోరారు. కేజీబీవీ ఉద్యోగ, ఉపాధ్యాయులకు మినిమం టైం




స్కేల్
అమలు చేయాలని, గురుకుల ఉపాధ్యాయులకు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 హెడ్ ద్వారా వేతనాలు చెల్లిస్తూ, హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఆశ్రమ పాఠశాలల్లోని పండిట్, పీఈటి పోస్టులు అప్గ్రేడ్ చేసి పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నెలకు రూ 2,000 కోట్ల చొప్పున పెండింగ్ బిల్లులకు విడుదల చేయాలని కోరారు. పాఠశాలలకు కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్లను నియమించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటును పారదర్శకంగా చేపట్టాలని కోరారు. విద్యార్థులకు సరిపడా నోటు పుస్తకాలను, వర్క్ బుక్ లను ,టెస్ట్ పుస్తకాలను అందించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు జిల్లా ఉపాధ్యక్షులు బుర్రి వెంకన్న, షమి, వల్లంకొండ రాంబాబు, నరసయ్య, సురేష్, ఉద్దండు ,వలి, ఉమామహేశ్వర్ రెడ్డి, విజయ్ కుమార్, సుధాకర్ ,వివి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఘనంగా 'ప్రాణా న్యాచురల్స్' ప్రారంభం

- **ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య**

**ఖమ్మం, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :**
ఆరోగ్యకరమైన జీవనశైలికి ప్రకృతిసిద్ధమైన ఆహారోత్పత్తులు ఎంతో అవసరమని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పేర్కొన్నారు. ఖమ్మం బైపాస్ రోడ్డు, రాపర్తి నగర్ (హెచ్‌పీ పెట్రోల్ పంపు ఎదురుగా) నూతనంగా ఏర్పాటు చేసిన 'ప్రాణా న్యాచురల్స్' స్టోర్‌ను ఆదివారం వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా స్టోర్ నిర్వాహకులు కోలేటి



ప్రవీణ్, నవీన్‌లను అతిథులు అభినందిస్తూ ప్రజలకు నాణ్యమైన సహజసిద్ధ ఉత్పత్తులను అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నాయకులు బెల్లం వేణుగోపాల్, పగడాల




నాగరాజు, బత్తుల మురళి, భాషబోయిన వీరన్న, ముత్యాల వెంకటప్పారావు, బలుసు మురళీకృష్ణ, బంక మల్లయ్య, చామకూరి రాజుతో పాటు పలువురు స్థానిక ప్రముఖులు, వ్యాపారవేత్తలు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# 16 న విద్యా రంగం పరిరక్షణ కై రౌండ్ టేబుల్ సమావేశం



**ఖమ్మం, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :**
తెలంగాణా రాష్ట్ర విద్యా రంగం పరిరక్షణ కోసం తెలంగాణ పీపుల్స్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా బస్సుయాత్ర లో బాగంగా ఈనెల16న (బుధవారం) ఖమ్మంలో రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందని తెలంగాణా పీపుల్స్ ఫ్రంట్ ,బస్సుయాత్ర ఆర్గనైజర్ దండా లింగయ్య సి ఆర్ పిఎఫ్ నేడు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈనెల 16న ఉదయం 10–30 గంటలనుండి 1–30 గంటల వరకు రౌండ్ టేబుల్ సమావేశం ఖమ్మం మయూరి సెంటర్ లోని శ్రీధర లాడ్జి సమావేశం మందిరంలో జరుగుతుంది. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చట్టం తీసుకు రావాలి. విద్యకు ప్రతి ఏటా బడ్జెట్ లో 18శాతం నిదులు కెటాయిస్తూ చట్టం చేయాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానం చేసిన విధంగా అన్ని మండలాల్లో "తెలంగాణా పబ్లిక్", "తెలంగాణా ఫౌండేషన్ స్కూల్స్"ఏర్పాటు చేయాలి. ఈ మూడు డిమాండు లపై తెలంగాణా పీపుల్స్ ఫ్రంట్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జరిగే సమావేశంలో మాజీ తెలంగాణా విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళి,మాజీ ఐఏయస్ అధికారి యం.చంపాలాల్, ప్రొపెసర్.పద్మజ , సీనియర్ జర్నలిస్టు ఎన్.తిర్మల్ తదితరులు పాల్గొంటారు.ఈ డిమాండులతో ఏకీభవించే, బావ సారూప్యత ఉన్న ఉపాద్యాయ, విద్యార్థి సంఘాలు, రిటైర్డ్ ఉద్యోగ సంఘాలు, విద్యా రంగం పై పనిచేసే స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,విద్యాబిమానులు, ప్రజాస్వామిక వాదులు, ప్రైవేటు, ప్రభుత్వ బడుల తల్లిదండ్రులు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొనాల్సిందిగా ఆహ్వానం తెలుపు తున్నాం. ఖమ్మం బస్సుయాత్ర –బడినిద్రలో బాగం గా ఈనెల 15వతేదీ సాయంత్రం ఖమ్మం పట్టణంలోని రాజీవ్ గృహ కల్ప,రమణగుట్ట ప్రాథమిక పాఠశాల సందర్శనతో పాటు,15రాత్రి కొణిజెర్ల మండలం ఎల్లన్న నగర్ పాఠశాలలో"బడి నిద్ర "కార్యక్రమం ఉంటుంది.అక్కడ పిల్లల తల్లిదండ్రులు తో ప్రత్యేక సమావేశం జరుగుతుంది అని ఆయన తెలిపారు.

# మధిర 100 పడకల ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం.. రోగుల అవస్థలు!

- **సగం సెలైన్ కింద కారుతున్నా పట్టించుకోని సిబ్బంది.. 'రెండు చుక్కలేగా' అంటూ హెడ్ నర్స్ వెటకారం**
- **ఇది నా డ్యూటీ కాదు' అంటూ తప్పించుకుంటున్న వైద్యులు**
- **ఉప ముఖ్యమంత్రి భట్టి నియోజకవర్గం కేంద్రం మధిరలో అధ్వానంగా మారిన ప్రభుత్వ వైద్యం..**
- **ఫొటోలకే పరిమితమైన కలెక్టర్ తనిఖీలు.. వైద్యం శూన్యం!**
- **నిన్నే 100 పడకల ఆసుపత్రి సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్**



**మధిర, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ**
మధిరలో పేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో కొందరు వైద్యులు, నర్సింగ్ సిబ్బంది నిర్లక్ష్య ధోరణి పరాకాష్టకు చేరింది. అత్యవసర వైద్య సేవల కోసం వచ్చిన రోగులను పట్టించుకోకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న తీరుపై బాధితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సెలైన్ కింద కారుతున్నా పట్టని నర్సింగ్ సిబ్బందిఆసుపత్రిలో కనీస సేవల పట్ల సిబ్బంది ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యం రోగుల ప్రాణాలతో చాలగటం.అనారోగ్యంతో వచ్చిన ఓ రోగికి సెలైన్ బాటిల్ ఎక్కిస్తుండగా, అది సగం వరకు కిందకు కారిపోతున్నా గమనించని దుస్థితి నెలకొంది. రోగి బంధువులు విషయాన్ని గుర్తించి వార్డులో ఉన్న నర్సును అడగ్గా, అక్కడికి వచ్చిన హెడ్ నర్స్ సమస్యను సరిదిద్దాల్సింది పోయి ఎదురు దాడికి దిగడం విస్మయానికి గురిచేసింది. "ఏమి.. రెండు చుక్కలేగా కింద పడేది, దానికింత గొడవా?" అంటూ నిర్లక్ష్యంగా, వెటకారంగా సమాధానం చెప్పడంతో రోగులు, వారి బంధువులు తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. ఓ డాక్టర్ను ప్రశ్నించగా 'నా డ్యూటీ కాదు' అంటూ వైద్యుల దాటవేతనొప్పి, బాధతో అల్లాడుతూ చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చిన బాధితులను పరీక్షించడంలో వైద్యులు తీవ్ర అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారు. "ఇది నా డ్యూటీ కాదు, వేరే డాక్టర్ వస్తారు వారినే అడగండి" అంటూ బాధ్యతారహితంగా సమాధానం ఇస్తూ దాటవేస్తున్నారు. ప్రాణాపాయ స్థితిలో వచ్చినా నిమిషాల వ్యవధిలో చికిత్స అందించాల్సిన వైద్యులే ఇలాంటి సమాధానాలు చెప్పడం ప్రభుత్వ వైద్య వ్యవస్థ తీరుపై ప్రజల్లో తీవ్ర అసహనాన్ని పెంచుతోంది.ఫొటోలకే పరిమితమైన అధికారుల పర్యటనలువంద పడకల ఆసుపత్రి విస్తరణ, మౌలిక వసతులపై జిల్లా కలెక్టర్ సహా ఉన్నతాధికారులు పర్యటనలు చేయడం, ఆసుపత్రి ప్రాంగణంలో ఫొటోలు దిగి వెళ్లడానికే పరిమితమవుతోందని స్థానికులు మండిపడుతున్నారు. క్షేత్రస్థాయిలో అందుతున్న సేవలపై సమీక్షలు లేకపోవడంతో ఆసుపత్రిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదని, అధికారుల పర్యటనల వల్ల ఫలితం శూన్యంగా మారిందని ప్రజలు విమర్శిస్తున్నారు.డిప్యూటీ సీఎం నియోజకవర్గంలోనే ఈ దుస్థితా?రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న సొంత నియోజకవర్గంలోనే ప్రభుత్వ ఆసుపత్రి ఇంత దారుణంగా మారడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# తలసేమియా చిన్నారులకు ఉచిత వైద్య పరీక్షలు





**ఖమ్మం, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** ఖమ్మంలోని సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సంకల్ప డే కేర్ సెంటర్‌లో తలసేమియా చిన్నారులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. హైదరాబాద్ నుండి వచ్చిన ప్రముఖ హెమటాలజిస్ట్ డాక్టర్ దండమూడి రమణ తన వైద్య బృందంతో కలిసి చిన్నారులకు పరీక్షలు చేపట్టారు. పిల్లల రక్త పరీక్షలు, స్కానింగ్ రిపోర్ట్‌లను పరిశీలించి, అవసరమైన వారికి మందును ఔషధాలను సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ దండమూడి రమణ మాట్లాడుతూ తల్లిదండ్రులు వైద్యులు, సంస్థ ప్రతినిధుల సలహాలు పాటిస్తూ చిన్నారులకు క్రమం తప్పకుండా మందులు వాడాలని సూచించారు. ప్రతి మూడు నుండి ఆరు నెలలకోసారి తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. రక్తంలో హిమోగ్లోబిన్ శాతం 8 కంటే తగ్గకుండా జాగ్రత్త వహించాలని, హిమోగ్లోబిన్ తగ్గితే పిల్లలు త్వరగా అలసటకు గురై, ఆ ప్రభావం శరీరంలోని ఇతర అవయవాలపై పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. చిన్నారులకు సకాలంలో రక్తం ఎక్కించడంతో పాటు, సమయానికి మందులు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిన్నెర మెమోరియల్ ట్రస్ట్ బాధ్యులు కంటమనేని రాజగోపాల్, డాక్టర్ ఎం.సోహితరెడ్డి, డాక్టర్ రుచిత, డాక్టర్ శరత్, రేడియాలజిస్ట్ డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ నారాయణ మూర్తి, సంకల్ప సంస్థ బాధ్యులు పి.రవిచందర్, పి.అనిత, పి.పావని, వైద్య బృందం సభ్యులు పాల్గొన్నారు.

# రామచంద్రరావు చిత్రపటానికి నివాళులు ఆర్పించిన తాతా



**ఖమ్మం, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** ఖమ్మంలోని రాపర్తి నగర్ లో ఇటీవల మరణించిన రిటైర్డ్ ఉపాధ్యాయులు మామునూరు రామ చంద్రరావు చిత్రపటానికి నివాళులర్పించిన శాసన మండలి సభ్యులు తాతా మధుసూదన్, సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బెల్లం వేణుగోపాల్, మాజీ జడ్పీటీసీ వరప్రసాద్.ఈ సందర్భంగా రామచంద్రరావు కుమారుడు మామునూరు రాజేశ్వరరావును కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# గృహ ప్రవేశానికి హాజరైన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా నేత నూతి



**ఖమ్మం, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** కొలికపొంగు జ్యోతి, రమేష్ నూతనంగా నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గజ్జల వెంకన్న , సీనియర్ కాంగ్రెస్ నాయకులు నారపోగు సుదర్శన్ , రంగా జనార్ధన్ , వేల్పుల మురళి, మద్దినేని రమేష్ , ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొట్టే రాజశేఖర్, నాగరాజు , పంది రాజు, తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ



**ఖమ్మం, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు రాష్ట్ర ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించి శుభఫలితాలను ప్రసాదించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ పండుగను అందరూ భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని, సంప్రదాయాలను పాటిస్తూనే మట్టి గణపతి విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షిద్దామని పిలుపునిచ్చారు. వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న స్వచ్ఛంద సంస్థలను నామ అభినందించారు. వినూత్నంగా కొందరు విత్తన గణపతి విగ్రహాలను ఉపయోగించడం ఆదర్శనీయమని పేర్కొన్నారు. పర్యావరణహితంగా పండుగను నిర్వహించడం ద్వారా భావితరాలకు మంచి సందేశాన్ని అందించాలని కోరారు. వినాయకుడి ఆశీస్సులతో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి జీవితంలో సకల విజయాలు సాధించేందుకు గణనాయకుడి కృప లభించాలని నామ కోరుకున్నారు.

# హెల్పింగ్ హోమ్ నుండి ఆశ్రమానికి దానం

- దాతల వితరణకు "అభినందనలు"
- ఆదరణ సేవా ఫౌండేషన్ కు దుస్తులు, సామానులు పంపిణి



**ఖమ్మం, మధిర, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** మానవత్వం –పరిమిళించే, మంచిమనసుకు "స్వాగతం " అన్న సినీ కవి మాటలు నిజం అంటున్నారు, ప్రముఖ సంఘ సేవకులు లంకా కొండయ్య, ప్రముఖ సంఘ సేవకురాలు మైలా నిస్సీ. ఆదివారం ఉదయం స్థానిక అజాద్ రోడ్ లో లంకా సేవా ఫౌండేషన్ నిర్వహకులు లంకా కొండయ్య బృందం నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ ఉచిత పాత బట్టల కేంద్రం, హెల్పింగ్ హోమ్ ద్వారా వివిధ దయార్ద్ర హృదయులు వితరణ చేసిన బట్టలు, సామానులను ఈరోజు ఉదయం ఎంతో వ్యాయప్రయాసలతో ఆదరణ ఫౌండేషన్ స్వచ్ఛందంగా నడుపుతున్న వృద్ధులు, మానసిక వికలాంగులు కేంద్రంనందు లంకా కొండయ్య చేతుల మీదుగా నిస్సికి అందజేసీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గ ప్రజలు ప్రముఖులు మానవసేవే భగవంతుడు సేవ అని సామజిక సేవకులను ప్రోత్సహిస్తూ, మేమున్నామని, మీకేమి కాదని కొండంత చేయూత నివ్వటం మాకు బలం అని వారు దాతలకు హృదయ పూర్వక కృతజ్ఞతలు మీడియా ముఖంగా తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తమ వంతుగా భాగస్వామ్యమై ఆ భగవంతుడు కృపకు పాత్రులు ఐన ప్రముఖ ఆర్య వైశ్య పెద్దలు సీనియర్ న్యాయవాది మాజీ మధిర పంచాయతి చైర్మన్ తూములూరి కృష్ణారావు, మా మిత్రులు ఆర్యవైశ్య సహోదరులు వేముల శ్రీనివాసరావు పల్లపోతుల నర్సింహా రావు తదితరులు, రైతు కుటుంబాలు, రాజకీయ నాయకులు, ఉద్యోగ ఉపాధ్యాయ బృందం ఇంకా అనేక మంది సహృదయంతో కొండయ్య గృహం వద్ద చేర్చగా వాటిని పలు నిరుపేద కుటుంబంలకు ఉచితంగా వితరణ చేస్తున్నారు.

# భక్తి నీడన బతుకు సమరం

- శిల్పకారుల కన్నీటి గాథ



**ఖమ్మం, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** వినాయక చవితి వచ్చిందంటే చాలు, తెలుగు నేలమంతా ఒక రకమైన ఆధ్యాత్మిక పులకరింతతో ఊగిపోతుంది. గల్లీ గల్లీలో వెలిసే పందిళ్లు, ఆకాశాన్ని తాకే ఎత్తులో కొలువయ్యే భారీ విగ్రహాలు, చూపరులను కట్టిపడేసే వర్ణాల ఆర్భాటం, ఇదీ మనకు కనిపించే బాహ్య ప్రపంచపు పండుగ కోలాహలం. కానీ, ఈ రంగుల కన్నుల పండుగ వెనుక, అద్భుత ప్రతిమలను చెక్కే చేతుల వెనుక ఒక చేదు నిజం దాగి ఉంది. ఉత్సవాల వేళ కోట్లాది మంది ఇళ్లలో వెలుగులు నింపే ఆ విఘ్నేశ్వరుడి రూప శిల్పుల జీవితాలు మాత్రం ఏటా అప్పుల ఊబిలో, అనారోగ్యపు చీకట్లలోనే మగ్గుతున్నాయి.ఖమ్మం జిల్లా కేంద్రంలో పెద్ద పరిమాణంలో, తేలికపాటి బరువుతో, తక్కువ వ్యయంలో దొరికే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకే ఉత్సవ కమిటీలు ఆసక్తి చూపిస్తున్నాయి. అయితే, ఈ ఆకర్షణీయ ప్రతిమల తయారీ వెనుక తయారీదారులు చెల్లిస్తున్న మూల్యం సామాన్యమైనది కాదు. తెల్లటి పీఓపీ పౌడర్, కెమికల్ రంగుల పొగలు, ఆవిర్లు కక్కే షెడ్ల మధ్య శిల్పులు రోజంతా శ్రమిస్తారు. ఊపిరి పీల్చుకున్న ప్రతిసారీ వారి ఊపిరితిత్తుల్లోకి చేరే విషపూరిత ధూళి, ఆస్తమా, శ్వాసకోశ వ్యాధులు, చర్మ రోగాలను బహుమతిగా ఇస్తోంది. మన కళ్లను మైమరిపించే ఆ రంగుల వెనుక, ఒక శిల్పి ఆరోగ్యం నిశ్శబ్దంగా కరిగిపోతోందన్న సత్యం ఎందరికి తెలుసు?

**పెరిగిన పెట్టుబడులు, గుండెల్లో రైళ్లు పరిగెత్తించే మార్కెట్ అభద్రత**

ఒక్కో భారీ విగ్రహం తయారీకి లక్షల్లో పెట్టుబడి పెట్టాల్సి వస్తోంది. ఇటీవలి కాలంలో పీఓపీ,ఇనుప తీగలు, గడ్డి, రసాయన రంగుల ధరలు చుక్కలనంటాయి. దీనికి తోడు షెడ్ల అద్దెలు, రవాణా చార్జీలు క్రమంగా తయారీదారుల నడుం విరుస్తున్నాయి. రూపాయి రూపాయి కూడబెట్టి, వడ్డీలకు అప్పులు తెచ్చి వ్యాపారంలో పెడతారు. పండుగ నాటికి ఆ విగ్రహాలు పూర్తిగా అమ్ముడుపోతేనే వారి శ్రమకు ప్రతిఫలం దక్కుతుంది. వాతావరణం సహకరించక వర్షాలు పడినా,లేదా విగ్రహాలు మిగిలిపోయినా, ఆ కుటుంబాలు ఘోరమైన ఆర్థిక నిరాశలో కూరుకుపోతాయి. భక్తితో మొదలయ్యే సీజన్, వారి పాలిట రుణగ్రస్థతతో ముగుస్తోంది.

**పర్యావరణానికి కోలుకోలేని దెబ్బ**

ఈ మానవ శ్రమ కోణంతో పాటు,ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వల్ల ప్రకృతికి జరుగుతున్న నష్టం తీవ్రమైన పర్యావరణ సంక్షోభానికి దారితీస్తోంది. నీటిలో సులభంగా కరగని పీఓపీ,ఏళ్ల తరబడి చెరువులు, నదుల అడుగుభాగంలో పూడికలా పేరుకుపోతుంది.ఆ విగ్రహాలకు వాడే పెయింట్లలో ఉండే సీసం, కాడ్మియం, మెర్క్యూరీ వంటి భార లోహాలు జలాశయాలను విషతుల్యం చేస్తున్నాయి. ఫలితంగా జలచరాలు మృత్యువాత పడటమే కాక,ఆ నీటి వనరుల ద్వారా మానవ ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పు వాటిల్లుతోంది.

**పరిష్కారం ఎక్కడ? సంస్కృతిని, శిల్పిని, ప్రకృతిని కాపాడుకునే మార్గం**

భక్తి ఉత్సవాలను ఆపలేం, ఆపకూడదు. కానీ ఆ భక్తి పర్యావరణానికి శాపంగా,శిల్పి జీవితానికి శోకంగా మారకూడదు. ఇక్కడ ప్రభుత్వం, సమాజం ఉమ్మడిగా బాధ్యత వహించాల్సిన అవసరం ఉంది.కేవలం ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ విగ్రహాలకు నిషేధం విధించి చేతులు దులుపుకోవడం కాకుండా,సాంప్రదాయ శిల్పులకు నాణ్యమైన మట్టి, సహజసిద్ధమైన రంగులను ప్రభుత్వం సబ్సిడీ ధరలపై అందుబాటులోకి తీసుకురావాలి.మట్టితో కూడా ఆకర్షణీయమైన,పెద్ద విగ్రహాలను వేగంగా తయారు చేసే విధంగా శిల్పులకు ఆధునిక సాంకేతిక శిక్షణ ఇవ్వాలి.బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణ సదుపాయం కల్పించాలి. భక్తులు, గణేష్ ఉత్సవ మండలి నిర్వాహకులు కేవలం 'ఎత్తు, రంగు'ల ఆధారంగా కాకుండా, పర్యావరణహిత మట్టి ప్రతిమలనే ప్రతిష్టించేలా మానసిక మార్పు సాధించాలి.ఒక వైపు సంప్రదాయాన్ని కాపాడుకుంటూ,మరోవైపు పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ఎంత ముఖ్యమో, ఆ విఘ్నేశ్వరుడి రూపానికి ప్రాణం పోసే శిల్పకార కుటుంబాల బతుకుల్లో వెలుగులు నింపడం కూడా అంతే ముఖ్యం. దేవుడికి పూజలు చేసే సమాజం,ఆ దేవుడిని తయారు చేసే చేతులకు భరోసా ఇచ్చినప్పుడే నిజమైన పండుగ శోభ చేకూరుతుంది.

# చేపలు ఉన్న చెరువులో వినాయక నిమజ్జనం చేస్తే నష్టపరిహారం చెల్లించాలి, లేదంటే నిమజ్జనం అడ్డుకుంటాం

- ద్వంసలాపూరం పెద్ద చెరువు మత్స్యకారులు



**ఖమ్మం, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** చేపల పెంపకం జరుగుతున్న ద్వంసలాపురం పెద్ద చెరువులో మత్స్యకారులకు నష్టపరిహారం చెల్లించకుండా వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయవద్దని కొత్తగూడెం మత్స్యకారుల సోసైటీ సభ్యులు పగడాల మల్లేష్, అధ్యక్షులు ముద్రబోయిన అప్పారావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమజ్జనం వల్ల చేపలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని, తమ జీవనోపాధి దెబ్బతింటుందని చెరువులో చెపల పెంపకానికి ప్రభుత్వాని పన్ను చెల్లిస్తున్నామని చెరువుపై ఆదారపడి సుమారు 80 కుటుంబాల వారు జీవిస్తున్నారని చెరువులో చెపల పెంపకానికి సభ్యులు ఒక్కొక్కరు లక్ష పైన అప్పులు తెచ్చి సుమారు కోటి రూపాయలు ఖర్చు చేసామని, గతంలో ఖమ్మం నగరంలోని కలుషిత నీరు చెరువులోకి రావడంతో టన్నుల కొద్దీ చేపలు చనిపోవడం జరిగిందని, గత మూడు సంవత్సరాలుగా చేపలు పట్టెందుకు వీలులేకుండా మూలిగే నక్క మీద తాటిపండు పడ్డట్టు చెరువంతా గుర్రపుడెక్కతో నిండిపోయిందని మత్స్యకారులు తలపట్టుకుంటుంటే ఇప్పుడు వినాయక చవితి సందర్భంగా విగ్రహాలు చెరువులో నిమజ్జనం చేస్తే విగ్రహిల వల్ల చెరువులో నీళ్ళు విషపూరితమై చేపలన్ని మృత్యువాత పడతాయని, మత్స్యకారుల కుటుంబాలు రోడ్డున పడే ప్రమాకధం ఏర్పడుతుందని అదేవిధంగా విగ్రహాలలో ఉండే ఇనుప సువ్వలు మత్స్యకారులకు కుచ్చుకొనె ప్రమాదం లేకపోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. పంట పోలాలకు మూగజీవాలకు నిమజ్జనం వలన ప్రమాదమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా చెరువు పరిసర ప్రాంతాల్లో ప్రజల అవసరాలకు వాడే గ్రౌండ్ వాటర్ విషపూరితమయ్యే ప్రమాదం లేకపోలేదని అన్నారు. ప్రభుత్వం వినాయక నిమజ్జనం ద్వంసలాపురం పెద్ద చెరువు కాకుండా వేరే ప్రాంతానికి మార్చాలని డిమాండ్ చేశారు. చేపలు ఉన్న చెరువులో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయాల్సి వస్తే, ముందుగా మత్స్యకారులకు తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నష్టపరిహారం చెల్లించకుండా చెరువులో నిమజ్జనం చేపడితే తాము నిమజ్జనాన్ని అడ్డుకుంటామని ద్వంసలాపురం మత్స్యకారుల కొత్తగూడెం సోసైటీ సభ్యులు హెచ్చరించారు. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ సమస్యపై వెంటనే స్పందించి ప్రత్యామ్నాయ నిమజ్జన ప్రాంతాలను ఏర్పాటు చేయాలని వారు కోరారు. తమ జీవనోపాధికి నష్టం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు పగడాల శ్రీను, కార్యదర్శి పోతురాజు వెంకటేశ్వర్లు, సభ్యులు నాగటి శేషయ్య, మాకనబోయిన నాగేశ్వరరావు, రాంబాబు, చాగంటి శ్రీను, దుగ్యాల వెంకన్న, గొడుగు రాము, నాగటి వెంకన్న, పగడాల వెంకటేశ్వర్లు, లింగనబోయిన బాబు, నాగటి హనుమంతరావు, సలెంద్ర గోపి, మాకనబోయిన పార్వతి, దంతాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి : భూక్యా వీరభద్రం



**ఖమ్మం, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** ఈ నెల 27, 28 తేదీల్లో హైదరాబాద్‌లో సంతోష్‌నగర్‌లో జరగనున్న తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం కోరారు. ఆదివారం ఖమ్మం బంజారా భవన్‌లో భూక్యా కృష్ణ నాయక్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా స్థాయి విస్తృత సమావేశంలో రాష్ట్ర 4వ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ గిరిజన హక్కుల సాధన కోసం తెలంగాణ గిరిజన సంఘం నిరంతరం పోరాడుతోందన్నారు. గిరిజనుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ కోసం భవిష్యత్తు పోరాటాలకు మహాసభలు దిశానిర్దేశం చేస్తాయని తెలిపారు. ఈ నెల 27న ఠాను నాయక్ నగారా ఉత్సవాలతో రాష్ట్ర మహాసభలు ప్రారంభమవుతాయని, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రెండో రోజు రాష్ట్రంలోని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించి, వాటి పరిష్కారం కోసం భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను మహాసభలు రూపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ నెల 27న జరిగే సాంస్కృతిక సంబరాలు, బహిరంగ సభకు గిరిజనులు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గిరిజన ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, విద్యార్థులు, యువకులు, మేధావులు, ప్రజాసంఘాల నాయకులు మహాసభలకు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు మూడ్ గన్యా నాయక్, భూక్యా కృష్ణ నాయక్, అజ్మీరా శోభన్ నాయక్, న్యాయవాది భూక్యా నాగేశ్వరరావు,హలావత్ నరసింహారావు, బానోతు హరిచంద్, తేజావత్ కృష్ణకాంత్, తేజావత్ సీతారాములు, కోక్యా తండా మాజీ సర్పంచ్ హలావత్ రామీబాయి, తెలంగాణ గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు జగన్నాథం నాయక్, బానోతు రామ్మూర్తి, సేవాలాల్ సేన రైతు విభాగం అధ్యక్షులు భూక్యా భద్రు నాయక్, గుగులోత్ నెహ్రూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 17,618 అడుగుల ఎత్తులో తెలంగాణ పోలీస్ పతాకం

- ఖర్దుంగ్ లా ఛాలెంజ్‌ను విజయవంతంగా పూర్తి చేసిన తెలంగాణ పోలీస్ కానిస్టేబుల్ పిల్లి రాజు
- 72 కి.మీ. అత్యంత కఠినమైన పరుగు, 250 మంది పాల్గొంటే చివరి దశకు చేరిన 110 మంది
- పిల్లి రాజును ప్రత్యేకంగా అభినందించిన లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ వినయ్ కుమార్ సక్సేనా



**ఖమ్మం, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** ప్రతికూల వాతావరణం, మైనస్‌కు చేరువయ్యే ఉష్ణోగ్రతలు. తక్కువ ఆక్సిజన్, 17,618 అడుగుల అత్యంత ఎత్తైన ప్రదేశం, శరీరాన్ని పరీక్షించే చలి. మానసిక స్థైర్యాన్ని సవాలు చేసే పరిస్థితులు. వీటన్నింటినీ అధిగమిస్తూ తెలంగాణ పోలీస్ కానిస్టేబుల్ పిల్లి రాజు ఖర్దుంగ్ లా ఛాలెంజ్–2026 (72 కి.మీ.)ను సెప్టెంబర్ 11న విజయవంతంగా పూర్తి చేశారు.లడఖ్‌లోని ఖర్దుంగ్ లా పాస్ వద్ద నిర్వహించిన ఈ ప్రతిష్ఠాత్మక అల్ట్రా రన్‌లో ప్రపంచ వ్యాప్తంగా ఎంపికైన 250 మంది రన్నర్లు పాల్గొనగా, అత్యంత కఠినమైన పరిసితులను తట్టుకుని చివరి దశకు సుమారు 110 మంది మాత్రమే చేరుకున్నారు. వారిలో పిల్లి రాజు కూడా విజయవంతంగా పరుగు పూర్తి చేసి తెలంగాణ పోలీస్‌కు గర్వకారణంగా నిలిచారు.––– పరుగు కాదు, ఓ జీవన పరీక్షఖర్దుంగ్ లా ఛాలెంజ్ సాధారణ పరుగు కాదని, ఇది శారీరక సామర్థ్యం, మానసిక దృఢత్వం, క్రమశిక్షణ, సంకల్పానికి పరీక్ష అని పిల్లి రాజు తెలిపారు.ఉదయం సుమారు 3 గంటల సమయంలో సున్నా డిగ్రీలకు చేరువైన ఉష్ణోగ్రతల్లో పరుగు ప్రారంభమవుతుందని, ఎత్తు పెరుగుతున్న కొద్దీ ఆక్సిజన్ లభ్యత తగ్గడంతో శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, తల తిరగడం, కళ్లు మసకబారడం వంటి సమస్యలు ఎదురయ్యే పరిస్థితి ఉంటుందని తెలిపారు. ఖర్దుంగ్ లా టాప్ వైపు వెళ్తున్న సమయంలో తీవ్రమైన చలి, మంచుగాలులు, తక్కువ ఆక్సిజన్‌ను ఎదుర్కొంటూ పరుగును కొనసాగించానని చెప్పారు. అనంతరం సౌత్ పోల్ వైపు సాగుతున్న సమయంలో విపరీతమైన చల్లటి గాలులతో పాటు మధ్యాహ్నం సమయంలో తీవ్ర ఎండ, ఉక్కపోతను కూడా ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు.“శరీరం ఆగిపోవాలని చెప్పిన ప్రతి క్షణంలో నా సంకల్పం నన్ను ముందుకు నడిపించింది. తెలంగాణ పోలీస్ పతాకాన్ని గుండెలపై పెట్టుకుని పరుగెత్తడం నాకు మరింత బలాన్నిచ్చింది” అని పిల్లి రాజు తెలిపారు.––– గవర్నర్ అభినందనలు ప్రత్యేక ప్రోత్సాహంఖర్దుంగ్ లా ఛాలెంజ్‌ను విజయవంతంగా పూర్తి చేసిన అనంతరం లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ వినయ్ కుమార్ సక్సేనా పిల్లి రాజును ప్రత్యేకంగా అభినందించడం తనకు మరపురాని క్షణమని ఆయన తెలిపారు. దేశంలోని తెలంగాణ పోలీస్‌కు చెందిన ఓ కానిస్టేబుల్‌గా ఇంతటి అత్యంత కఠినమైన అంతర్జాతీయ స్థాయి రన్‌ను పూర్తి చేసినందుకు గవర్నర్ నుంచి వచ్చిన అభినందనలు తనకు మరింత ఉత్సాహాన్ని, బాధ్యతను పెంచాయని పిల్లి రాజు అన్నారు.“లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ వినయ్ కుమార్ సక్సేనా గారు ప్రత్యేకంగా అభినందించడం నా జీవితంలో ఎప్పటికీ మరచిపోలేని గౌరవం. ఆ అభినందనలు భవిష్యత్‌లో మరిన్ని సవాళ్లను స్వీకరించేందుకు నాకు గొప్ప ప్రేరణ” అని పిల్లి రాజు పేర్కొన్నారు.––– అధికారుల ప్రోత్సాహం, విజయానికి బలందేశంలో ఎక్కడ లాంగ్ డిస్టెన్స్ రన్నింగ్ ఈవెంట్ జరిగినా తెలంగాణ పోలీస్ పతాకంతో పాల్గొనడం తనకు గర్వకారణమని పిల్లి రాజు అన్నారు. మారథాన్‌లపై తనకు మొదటి నుంచి అవగాహన కల్పించి, ప్రోత్సహించిన ఏసీపీ తిరుపతి రెడ్డి ప్రోత్సాహాన్ని ఎప్పటికీ మరువలేనని తెలిపారు. ప్రస్తుతం ఏసీపీ సాంబరాజు వద్ద విధులు నిర్వహిస్తున్నానని, ఆయన అనుమతి, సహకారంతో శిక్షణ కొనసాగించి ఖర్దుంగ్ లా ఛాలెంజ్‌కు సిద్ధమైనట్లు చెప్పారు. అలాగే మహబూబ్‌నగర్ జిల్లా ఫైర్ ఆఫీసర్ జి.వి. ప్రసాద్ కూడా ఈ రన్‌లో పాల్గొని తనకు ఎంతో ప్రోత్సాహం అందించారని తెలిపారు.––– ప్రతి అడుగులో తోటి రన్నర్ అండతన ప్రతి రన్‌లోనూ తనకు అండగా నిలిచే బెంగళూరుకు చెందిన తోటి రన్నర్ అనిల్ గౌడ్ సహకారం ఎంతో ముఖ్యమని పిల్లి రాజు అన్నారు. ఇద్దరం కలిసి అనేక లాంగ్ డిస్టెన్స్ రన్నింగ్ ఈవెంట్లను విజయవంతంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు.––– భార్య శుభరాణి సహకారం మరువలేనిదితన విజయాల్లో కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, ముఖ్యంగా భార్య శుభరాణి అందిస్తున్న సహకారం ఎంతో కీలకమని పిల్లి రాజు పేర్కొన్నారు.శిక్షణ సమయంలో అవసరమైన పోషకాహారం విషయంలో ఆమె ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు స్పాన్సర్‌గా కూడా సహకరిస్తున్నారని తెలిపారు.“నా ప్రతి విజయానికి నా భార్య శుభరాణి వెన్నుదన్నుగా నిలిచారు. ఆమె ప్రోత్సాహం, పోషకాహారంపై శ్రద్ధ, ఆర్థిక సహకారం లేకుండా ఈ విజయాలను సాధించడం చాలా కష్టం” అని పిల్లి రాజు అన్నారు.––– యువతకు ‘యాంటీ డ్రగ్స్’ సందేశందేశవ్యాప్తంగా నిర్వహించే పలు మారథాన్‌లకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తూ యువతలో ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై అవగాహన పెంచడంతో పాటు యాంటీ డ్రగ్స్ సందేశాన్ని పరుగుల ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్లు పిల్లి రాజు తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలు, పరుగుల వైపు అడుగులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.“రన్ ఫర్ హెల్త్ – సే నో టు డ్రగ్స్” అనే సందేశంతో తన పరుగుల ప్రయాణాన్ని కొనసాగిస్తూ, తెలంగాణ పోలీస్‌కు గౌరవం తీసుకురావడంతో పాటు దేశ యువతకు స్ఫూర్తిగా నిలవడమే తన లక్ష్యమని పిల్లి రాజు తెలిపారు.

# పొదిల రవికుమార్ ని పరామర్శించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



**ఖమ్మం, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** ఖమ్మం సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొదిల రవికుమార్ తల్లితండ్రులు పొదిల దేవేంద్రనాద్, విజయలక్ష్మి ఇటీవల మరణించగా వారి చిత్రపటాలకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్ధించారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రవేశాల గడువు సెప్టెంబర్ 30 వరకు పొడిగింపు

**ఖమ్మం, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** నగరంలోని ఎస్.ఆర్ అండ్ బి.జి.ఎన్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం స్టడీ సెంటర్ నందు యూజీ, పీజీ, డిప్లొమా మరియు సర్టిఫికేట్ కోర్సులకు సంబంధించిన ప్రవేశాల ప్రక్రియను సెప్టెంబర్ 30 వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని ప్రాంతీయ సమన్వయ కేంద్రం కో–ఆర్డినేటర్ డాక్టర్ జీ.వీరన్న కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మహమ్మద్ జాకిరుల్లా లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.2026–27 విద్యా సంవత్సరానికి గాను నూతనంగా ఎం.ఎస్సీ. కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ, ఎన్విరాన్మెంటల్ సైన్స్ కోర్సులు అందుబాటులోకి వచ్చాయని, జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థినీ, విద్యార్థులు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.అదేవిధంగా, డిగ్రీ ద్వితీయ, తృతీయ సంవత్సరం మరియు పీజీ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తమ ట్యూషన్ ఫీజులను సకాలంలో చెల్లించాలని సూచించారు.మరిన్ని వివరాలకు కళాశాలలోని అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం స్టడీ సెంటర్ యందు ఉదయం 11 గంట నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు సంప్రదించగలరు.

# 15 ఏళ్లగా మట్టి విగ్రహాల పంపిణీ చేస్తున్న సోసైటీ

- గణపతి విగ్రహాల పంపిణీ కో-చైర్మన్ గా ముస్లిం యువకుడు
- పర్యావరణం, మతసామరాస్యం కు ప్రతీకగా సేవలు




**ఖమ్మం, నేలకొండపల్లి, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** భక్తి, బాధ్యత కలిస్తే పర్యావరణానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. ఈసంకల్పంతో భక్తరామదాసు సర్వీస్ సోసైటీ మట్టి విగ్రహాల పంపిణీకి శ్రీకారం చుట్టారు. గత 15 ఏళ్లగా ఈ సోసైటీ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల తయారు చేసి ఉత్సవాలకు ముందు భక్తులకు ఉచితంగా అందజేస్తున్నారు. ఎప్పటిలాగే ఈ సారి నేలకొండపల్లి మండల కేంద్రంలో మట్టి విగ్రహాల పంపిణీ చేస్తున్నారు. ఖమ్మం కు చెందిన కళాకారులతో ప్రత్యేకంగా మట్టి తో విగ్రహాల ను స్థానిక సత్యసాయిబాబా దేవాలయం లో తయారు చేశారు. ఆదివారం సాయంత్రం ప్రధాన సెంటర్ లో పంపిణీ కి ఏర్పాటు చేశారు. అంతే కాకుండా ఇటీవల కాలం లో పాఠశాలలు, కాలేజీలలో పర్యావరణం పై' అవగాహన సదస్సులు నిర్వహించారు ఇది ఇలా ఉండగా పోసైటీ. ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమం కు విగ్రహాల పంపిణీ కమిటి కో–చైర్మన్ గా షేక్ ఖాసింసాహెబ్ అనే ముస్లిం యువకుడు ను నియమించారు. ఇటు పర్యావరణం, అటు మతసామరాస్యం కు ప్రతీకగా ఖాసింసాహెబ్ ద్వారా పంపిణీ కార్యక్రమం ను నిర్వహిస్తున్నారు. ముస్లిం యువకుడు ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మట్టి విగ్రహాలతో పర్యావరణం కు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటి చైర్మన్ వెల్లంపల్లి శ్రీనివాసరావు, కో–చైర్మన్ షేక్ ఖాసింసాహెబ్, కొమ్మూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి సందర్భంగా తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన ఎం పి వద్దిరాజు రవిచంద్ర



**ఖమ్మం, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :**
వినాయక చవితి పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఏ శుభకార్యం మొదలుపెట్టినా ముందుగా గణపతిని పూజించడం మన సంప్రదాయం అని,తలపెట్టిన కార్యం నిర్విఘ్నంగా, విజయవంతంగా సాగాలంటే విఘ్న నాయకుడైన శ్రీగణేశుని అనుగ్రహం కావలసిందేనన్నారు.అందుకే దైవారాధనలో,పూజా కార్యక్రమాలలో,సర్వ శుభకార్యాల ప్రారంభంలో తొలి పూజలందుకునే దైవం వినాయకుడేనని ఎంపీ రవిచంద్ర తన సందేశంలో పేర్కొన్నారు."గణపతిని వేదాలు కొలిచాయి.ఉపనిషత్తులుకీర్తించాయి.పురాణాలు ప్రస్తుతించాయి.బ్రహ్మ జ్ఞానాన్ని, విష్ణు తత్వాన్ని,శివశక్తినీ తనలో ఇముడ్చుకున్న త్రిమూర్తి అంశంగా పూజిస్తారు"అని చెప్పారు."జైజై గణేశా..జయమునివ్వు గణేశా!అంటూ దేశమంతటా,ప్రపంచం నలుమూలల ఉన్న హైంధవులు భక్తిప్రపత్తులతో గణనాథుడికి తొమ్మిది రోజుల పాటు పూజలు చేస్తారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గొప్ప దైవ భక్తులు అని,గణేష్ మండపాల ఏర్పాటుకు అవసరమైన అనుమతులతో పాటు ఉచితంగా సదుపాయాలు కల్పించి, నిమజ్జనం,శోభాయాత్ర సందర్భంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా పకడ్బంధీగా చర్యలు తీసుకునేవారని కొనియాడారు. భావి తరాలకు సురక్షితమైన పర్యావరణం కోసం మనమందరం కంకణబద్ధులమై"ఎకో ఫ్రెండ్లీ" వినాయకుడిని (మట్టితో చేసిన గణపతి) పూజిద్దాం అని ఎంపీ రవిచంద్ర పిలుపునిచ్చారు. విఘ్నేశ్వరుడి కృపా కటాక్షాలతో విఘ్నాలన్నీ కూడా తొలిగిపోయి ప్రజలందరికి సకల శుభాలు కలిగి ఆయురారోగ్యాలతో, విజయాలు చేకూరి,కొత్త వెలుగులు నిండాలని,ప్రశాంతతను ప్రసాదించాలని ఎంపీ వద్దిరాజు ప్రార్థిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.

## రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల



**ఖమ్మం, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :**
తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఏర్పడే సకల విఘ్నాలను ఆ వినాయకుడు తొలగించాలని పరమ పవిత్రమైన వినాయక చవితి పర్వదినం సందర్భంగా మనమందరం ఇళ్లల్లో మట్టి వినాయకుడిని పూజిద్దామని మంత్రి తుమ్మల పిలుపునిచ్చారు. మట్టి వినాయకుడిని పూజించటం పర్యావరణానికి మేలు చేయటంతో పాటు మన సంస్కృతిని కాపాడుకుందాం అని మంత్రి తుమ్మల తెలిపారు. ఈ వినాయక చవితి తెలుగు ప్రజలు అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని మంత్రి తుమ్మల తన శుభాకాంక్షలు తెలిపారు.

# మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ

- వినాయక చవితిని భక్తితో జరుపుకుందాం
- ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వాడకాన్ని వీడాలి
- ప్రకృతి సమతుల్యత కాపాడడం అందరి బాధ్యత
- మట్టి వినాయకులను పూజించి ఆదర్శంగా నిలవాలి
- కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్



**ఖమ్మం, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :**
మట్టి విగ్రహాలను పూజించడం ద్వారానే పర్యావరణాన్ని కాపాడుకోవడం సాధ్యమవుతుందని, ప్రతిఒక్కరూ బాధ్యతగా మట్టి వినాయకులనే ప్రతిష్టించాలని కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ అన్నారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకుని కొత్తగూడెం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన కూడళ్లలో మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలకు మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీవోపీ)తో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు తీవ్రంగా కలుషితమై జీవరాశులకు ముప్పు వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతికి ఎటువంటి హాని కలగకుండా సాంప్రదాయబద్ధంగా పండుగలను జరుపుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. కార్పొరేషన్ చేపట్టిన ఈ మట్టి విగ్రహాల పంపిణీకి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించడం శుభపరిణామమని పేర్కొన్నారు. రాబోయే తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు పర్యావరణ హిత పద్ధతులను పాటించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మునిగడప పద్మ, కూరపాటి సుధాకర్, బండి నర్సింహా, బోయిన విజయ్ కుమార్, శాంతిప్రియ, శహెరా అహ్మద్, ధనలక్ష్మి , నాగలక్ష్మి , హరిత, దర్గయ్య, హిమశ్రీ, దాసరి శ్రీనివాస్, కళావతి, స్థానికులు సత్యనారాయణాచారి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# త్యాగధనుల పోరాటం చిరస్మరణీయం

- సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు
- ఎం, వెంకటయ్యపాలెం గ్రామంలో ఘనంగా తెలంగాణ రైతాంగ పోరాట వారోత్సవం



**ఖమ్మం, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :**
నైజాం నవాబ్ నిరంకుశ పాలనకు ఎదురొడ్డి, ప్రాణాలను సైతం త్యాగం చేసిన తెలంగాణ సాయుధ పోరాట యోధుల త్యాగాలు చిరస్మరణీయమని సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు.ఆదివారం ఖమ్మం రూరల్ మండలంలోని ఎం వెంకటాయపాలెం గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా రైతాంగ సాయుధ పోరాట యోధుడు గంగవరపు శ్రీనివాసరావు విగ్రహానికి సిపిఐ జిల్లా పార్టీ, ఖమ్మం రూరల్ మండలం కమిటీ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే గంగవరపు విజయ్కమార విగ్రహానికి కూడా పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ప్రజలను చైతన్యపరిచి, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం అలుపెరగని పోరాటాలు సాగించారని గుర్తుచేశారు. నాటి ఉద్యమంలో ఎందరో త్యాగధనులు తమ ప్రాణాలను అర్పించారని, వారి త్యాగాల ఫలితంగానే ప్రజల్లో హక్కులపై చైతన్యం పెరిగిందని అన్నారు. నైజాం పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేసి ఉద్యమాన్ని ముందుకు నడిపిన యోధులు గొప్ప సంఘ సంస్కర్తలుగా చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. నాటి నుంచి నేటి వరకు ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులు నిరంతరం పోరాటాలు చేస్తూ అనేక హక్కులను సాధించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. త్యాగధనుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని, అదే పోరాట పటిమతో నేటి ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులు మరింత ఉధృతంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్ధినేని కర్ణ కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్ర బాబు, మెడకంటి చిన్న వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉన్నం రంగారావు, పాసంగుల చందర్రావు, పగిళ్ల వీరభద్రం, ఎడ్లపల్లి శంకరయ్య, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మండల సమితి సభ్యులు ఏలూరి భాస్కర్, మెట్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా భక్తులకు"ఎకో ఫ్రెండ్లీ"విగ్రహాలను అందజేత

**ఖమ్మం, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :**
వినాయక చతుర్థి సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర భక్తులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ "ఎకో ఫ్రెండ్లీ"విగ్రహాలను అందజేశారు. ఎంపీ రవిచంద్ర పర్యావరణ పరిరక్షణను ఆకాంక్షిస్తూ గణనాథుని మట్టి విగ్రహాలను ప్రత్యేకంగా తయారు చేయించి పూజకు అవసరమైన వస్తువులతో పాటు ఖమ్మం, కొత్తగూడెంలలో భక్తులకు ఉచితంగా పంచిపెట్టారు. విగ్రహంతో పాటుగా విఘ్నేశ్వరుడిని పూజించే సందర్భంగా అవసరమయ్యే పత్రి, జంధ్యం,వస్త్రం,పసుపు, కుంకుమ, చక్కెర, నెయ్యి, కొబ్బరి కుడుక, పోక చెక్కలు,అగ్గి పెట్టె,అగర్ బత్తీలు,హారతి కర్పూరం,కంకణాలు, అక్షింతలు తదితర వస్తువులను అట్టపెట్టెలో భద్రపర్చి భక్తులకు అందజేశారు.అట్టపెట్టెలపై తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు,బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ లీడర్ తన్నీరు హరీష్ రావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు,ఎంపీ వద్దిరాజు ఫోటోలను ముద్రించడం జరిగింది. ఈవిధంగా ప్రత్యేకంగా చేయించిన విగ్రహాలను పూజా సామాగ్రితో పాటు ఖమ్మం బురహాన్ పురంలోని ఎంపీ రవిచంద్ర క్యాంప్ కార్యాలయంలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ పలువురు భక్తులకు అందజేశారు.అలాగే, కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ,త్రీ టౌన్ సీఐ కరుణాకర్ తదితర పోలీస్ సిబ్బందికి మునిసిపల్ మాజీ చైర్పర్సన్ కాపు సీతామహాలక్ష్మి, బీఆర్ఎస్ నాయకుడు భీమా శ్రీధర్,గాజుల రాజం బస్తీలో మాజీ కౌన్సిలర్ బండారు రుక్మేందర్,పలుచోట్ల భక్తులకు బీఆర్ఎస్ నాయకులు విగ్రహాలను పంపిణీ చేశారు.





# ప్రాణం ఉన్నంతవరకు ప్రజాసేవలోనే గడుపుతాం

- దివ్యాంగులకు కృత్రిమ పాదాలు పంపిణీ లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్












**ఖమ్మం, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** ప్రాణం ఉన్నంతవరకు ప్రజాసేవలోనే గడుపుతాం అని తెలంగాణ రాష్ట్ర మాజీ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఖమ్మం రోటరీ క్లబ్, పువ్వాడ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ పాదాలు పంపిణీ చేసే సేవా కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు.తన తండ్రి ఖమ్మం మాజీ శాసనసభ్యులు పువ్వాడ నాగేశ్వరరావు 88వ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14న ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, అయితే వినాయక చవితి రాకతో ఈ సారి ఒక రోజు ముందుగానే ఈ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.గత 14 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు 1,140 మంది దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ పాదాలను అమర్చినట్లు వెల్లడించారు.ఈ సేవా కార్యక్రమానికి పువ్వాడ ఫౌండేషన్ రూ. 3,52,000 ఆర్థిక సాయాన్ని రోటరీ ట్రస్ట్ ద్వారా అందజేసింది. తన తండ్రి 88 నిండు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, మానవతా దృక్పథంతో బాధితులకు చేయూతనందించాలనే ఉద్దేశంతో ఈ నిధులను సమకూర్చినట్లు ఈ రోజు ఒక్క రోజే 88 మందికి కృత్రిమ పాదాలు అందించినట్లు చెప్పారు. గత 30 ఏళ్లుగా ఖమ్మంలోని రోటరీ లింబ్ సెంటర్ ద్వారా వేలాది మందికి సేవలు అందించడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఈ సెంటర్ ఎంతో కృషి చేస్తోందన్నారు. పేదలకు ఉచిత, మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే 1996లో 'మమతా హాస్పిటల్' (జనతా హాస్పిటల్) ను ప్రారంభించామని, నాటి నుండి నేటి వరకు లక్షలాది మంది పేదలకు ఉచిత వైద్యం అందించామని గుర్తుచేశారు. కమ్యూనిస్టు నాయకుడిగా, ప్రజా పక్షాన నిలబడిన పువ్వాడ నాగేశ్వరరావు తమ కుటుంబానికి ఎంతో స్ఫూర్తి అని, ఆయన ఆశయాలకు అనుగుణంగానే తమ కుటుంబం విద్యా, వైద్య, సామాజిక రంగాల్లో సేవలందిస్తోందని స్పష్టం చేశారు. దివ్యాంగుల కదలికలకు, వారి ఆత్మవిశ్వాసానికి తోడ్పడుతున్న రోటరీ క్లబ్ సభ్యులకు, వైద్య బృందానికి, నిర్వాహకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రోటరీ ట్రస్ట్ చైర్మన్ మల్లాది వాసుదేవ్,రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం ప్రెసిడెంట్ హరి శ్రీనివాస్,వైస్ చైర్మన్ కాళ్ళ పాపారావు,సెక్రటరీ దొడ్డపనేని సాంబశివరావు,వంగల జగన్నాథం,పసుమర్తి రంగారావు, ఎన్ వి ఎన్ ఎస్ ఎన్ ప్రసాద్,చిటోజు రామకృష్ణ, వల్లభనేని రామారావు నాయకులు ఆర్ జే సి కృష్ణ, పగడాల నాగరాజు,బత్తుల మురళీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 1981, 1984 బ్యాచ్



**ఖమ్మం, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** ఆదివారం ఎస్ ఆర్ అండ్ బీజేఎన్ఆర్ గౌడ్ డిగ్రీ కళాశాల ఖమ్మం 1981, 1984 బి.ఏ ఈ.పీ.పీ బ్యాచ్ విద్యార్థుల 4వ ఆత్మీయ సమ్మేళనం ఖమ్మం జూబ్లీ క్లబ్ నందు ఆనందదాయకంగా నిర్వహించడం జరిగింది. 40 మంది బ్రాంచ్ మేట్స్ హాజరైనారు వీరిలో నలుగురు మహిళలు హాజరైనారు. మహిళలకు గౌరవపూర్వకంగా శారీస్ అందరి తరపున బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జూబ్లీ క్లబ్లో సెక్రటరీ ముఖ్యఅతిథిగా మోత్కూర్ నాగేశ్వరరావు వచ్చారు. వారిని ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హరినాథ్ సుదర్శన్, జమీల్, శ్రీహరి, నరసయ్య, రౌత్ రవి,బాబు ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులుగా వ్యవహరించారు.

# పలు శుభ కార్యక్రమాలకు హాజరైన మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ దయాకర్ రెడ్డి




**నేలకొండపల్లి, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం పలుచోట్ల జరిగిన శుభ కార్యక్రమాలకు హాజరయ్యారు. ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి లోని ఓ ఫంక్షన్ హాల్ లోజరిగిన ఉడుగుల కృష్ణమూర్తి కుమార్తెల ఓణీల అలంకరణ వేడుకకు హాజరై దీవించారు. నేలకొండపల్లి మండలం అమ్మగూడెంలో వాసంశెట్టి నాగార్జున కుమార్తెల పుష్పాలంకరణ వేడుకకు అలాగే.. ఖమ్మంలోని ఎస్సార్ కన్వెన్షన్ లో శీలం ఉమామహేశ్వర్ రెడ్డి కూతురి ఓణీల అలంకరణ కార్యక్రమానికి హాజరై కానుకలు అందజేసి ఆశీర్వదించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలి

- ప్రజలకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు

**ఖమ్మం, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించి, విజయాలను అందించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ప్రజలంతా భక్తిశ్రద్ధలతో వినాయక చవితిని జరుపుకోవాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని మంత్రి సూచించారు. గణనాథుడి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.

# మున్నూరు కాపు సంఘం సభ్యత్వం నమోదుకు వెబ్సైట్ ఆవిష్కరణ



**ఖమ్మం, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** తెలంగాణ మున్నూరు కాపు సంఘం ( పటేల్స్ ) సభ్యత్వాన్ని తీసుకోవాలని, తద్వారా జనాభా ఎంత ఉందో తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలంగాణ మున్నూరు కాపు సంఘం (పటేల్స్) వ్యవస్థాపక అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్ పేర్కొన్నారు. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో తమ కుల జనాభా మొదటి స్థానం నుండి 5వ స్థానానికి పడిపోయిందని , తమ జనాభాను చూపించడం లేదని అన్నారు. దీనివలన రాజకీయంగా వెనుకబడిపోయామని ఉద్యోగ ఉపాధి అవకాశాలు తగ్గాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం వస్తే తమకు న్యాయం జరుగుతుందని భావించామని, కానీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు. నేటి ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని విమర్శించారు. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా సంఘం వెబ్సైట్ ద్వారా సభ్యత్వం తీసుకోవాలని కోరారు.. మున్నూరు కాపులలో 8 కులాలను చేర్చాలని కొంతమంది ప్రయత్నిస్తే దానిని అడ్డుకున్నామన్నారు. ఒక్కరు ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోకపోతే తమ కుల జనాభా ఐదు నుండి 10వ స్థానానికి పడిపోయే ప్రమాదం ఉందని అన్నారు. ఈ వెబ్సైట్ ద్వారా తాము తిరస్కరించిన ఎనిమిది కులాల వారు సభ్యత్వం తీసుకుంటే గ్రామ, మండల కమిటీల ద్వారా విచారణ జరిపించి అవసరమైతే తీసివేస్తామన్నారు ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి ప్రకటించిందే తప్ప నిధులు ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా కార్పొరేషన్ కు 1000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం వెబ్సైట్ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, మున్నూరు కాపు సంఘం నాయకులు రాపర్తి శరత్, మాటేటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితిని భక్తితో జరుపుకోవాలి

- ఐక్యత, సుఖసంతోషాలతో పండుగ వేడుకలు జరుపుకుందాం
- మండపాల వద్ద పారిశుద్ధ్యం, విద్యుత్ విస్తృతంగా చేపట్టాలి
- ఉత్సావాల సందర్బంగా గట్టి బందోబస్తు కల్పించాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు



**ఖమ్మం, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :**
వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ఐక్యతతో, సుఖసంతోషాల నడుమ కలిసిమెలిసి జరుపుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆకాంక్షించారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఆదివారం ఆయన పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ ప్రాంతాలు, బస్తీలు, ప్రధాన కూడళ్లలో పెద్దఎత్తున ప్రతిష్ఠించిన వినాయక మండపాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మండపాల పరిసర ప్రాంతాల్లో మున్సిపల్ కార్పొరేషన్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు నిరంతరం పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించాలని, చెత్తాచెదారం పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని, రాత్రి వేళల్లో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. అలాగే భక్తులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులకు ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. నవరాత్రి ఉత్సవాలు ముగిసే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించేలా అన్ని శాఖల సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# ఘనంగా మాజీ కార్పొరేటర్ రాపర్తి శరత్ జన్మదిన వేడుకలు

**వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మున్నూరు కాపు ప్రముఖులు, పాత్రికేయులు, అభిమానుల మధ్య భారీ కేక్ కటింగ్**

**ఖమ్మం, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :**
మాజీ తాజా కార్పొరేటర్ రాపర్తి శరత్ జన్మదిన వేడుకలు ఆదివారం ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, మున్నూరు కాపు సంఘం నాయకులు, వార్డు సభ్యులు, పాత్రికేయులు, స్నేహితులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై భారీ కేక్‌ను కట్ చేసి రాపర్తి శరత్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజా జీవితంలో రాపర్తి శరత్ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజలతో సన్నిహితంగా ఉంటూ అందరినీ కలుపుకొని ముందుకు సాగే ఆయనకు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత అవకాశాలు లభించాలని ఆకాంక్షించారు.జన్మదిన వేడుకలు రాజకీయ, సామాజిక వర్గాలకు చెందిన ప్రముఖుల సమక్షంలో ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. శరత్‌ను అభిమానించే నాయకులు, కార్యకర్తలు, స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొని పుష్పగుచ్ఛాలు అందజేసి



శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయం సందడిగా మారింది. కార్యక్రమంలో డీసీసీ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య, చందు జనార్దన్, శీలంశెట్టి వీరభద్రం, పసుపులేటి దేవేందరరావు, మడూరు పూర్ణచందర్‌రావు, మెంతుల శ్రీశైలం, బచ్చు మధు, తాళ్లూరి హనుమంతరావు, పసుపులేటి నాసరయ్య, తోట రామారావు, జంగిలి రమణ, రంగా జనార్దన్, ఉండేలా గంగాధర్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజ్‌కుమార్, పసుమర్తి రామ్మోహన్, ప్రసన్న, గంగిశెట్టి శ్రీనివాస్, బొమ్మిశెట్టి రమేష్, యర్రా అప్పారావు, మాటేటి రవి, సీహెచ్ విప్లవక◌ుమార్, బైరిశెట్టి శ్రీనివాస్, సూరపనేని బాబురావు, పసుపులేటి నాగరాజు, ఉపేందర్, నాగసాయి శేఖర్, పాల్వంచ రామారావు, తీగల విజయ్, ముత్యం ఉప్పలరావు, పసుపులేటి నాగేశ్వరరావు, హుస్సేన్, యాకూబ్, వెంకట్ నాయుడు, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా డాక్టర్ లోకేష్ యాదవ్‌కు అవకాశం కల్పించాలి

- యువత, యాదవ సంఘాలు, బీసీ సంఘాలు, బలహీన వర్గాల నుంచి డిమాండ్



**ఖమ్మం, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ**
ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ నాయకుడిగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన డాక్టర్ లోకేష్ యాదవ్ అంచెలంచెలుగా ఎదుగుతూ కాంగ్రెస్ పార్టీలో కీలక బాధ్యతలు చేపడుతున్నారని యువత, యాదవ సంఘాల, బీసీ సంఘాల నాయకులు పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా పనిచేస్తూ వైరా, మధిర నియోజకవర్గాల ఇన్‌చార్జిగా, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు.రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ లోకేష్ యాదవ్‌కు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించాలని యువత, యాదవ సంఘాలు, బీసీ సంఘాలు, బలహీన వర్గాలు కోరుతున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పార్టీ కోసం నిరంతరం పనిచేస్తూ, ప్రజా సమస్యలపై స్పందించే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొన్నారు.పేదలు, బలహీన వర్గాలు, యువత సమస్యలపై స్పందిస్తూ వారికి అండగా నిలుస్తున్న లోకేష్ యాదవ్ రాజకీయాల్లో నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తున్నారని నాయకులు అన్నారు. "ఒకే పార్టీ, ఒకే జెండా" అనే సిద్ధాంతంతో పార్టీ కోసం పనిచేస్తూ, కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. అనర్గళంగా మాట్లాడే సామర్థ్యం, ఉన్నత విద్యావంతమైన నేపథ్యం, విషయ పరిజ్ఞానం కలిగిన నాయకుడిగా లోకేష్ యాదవ్ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. తనకు సాధ్యమైనంత మేరకు ఇతరులకు సహాయం చేస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు.ప్రజలు, కార్యకర్తలు ఫోన్ చేసినప్పుడు అందుబాటులో ఉండి స్పందించే నాయకత్వం ఆయనలో ఉందని, పదవుల కంటే ప్రజలకు సేవ చేయడానికే ప్రాధాన్యత ఇస్తున్నారని యాదవ సంఘాల, బీసీ సంఘాల నాయకులు అన్నారు. అహంకార రాజకీయాలకు దూరంగా పేదలు, బలహీన వర్గాలు, యువత పక్షాన నిలిచే నాయకత్వానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.డాక్టర్ లోకేష్ యాదవ్‌ను గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించి గెలిపిస్తే పార్టీలకు అతీతంగా విద్యావంతులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, యువత సమస్యలపై మరింత సమర్థవంతంగా పోరాడే అవకాశం ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు. బీసీ వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించే దిశగా కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఖమ్మం జిల్లాలో బీసీలకు రాజకీయ ప్రాధాన్యత లేనందున డాక్టర్ లోకేష్ యాదవ్ అభ్యర్థిత్వాన్ని పరిగణనలోకి తీసుకుని ఎమ్మెల్సీ టికెట్ ప్రకటించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# 22ఏ లెక్కల గందరగోళానికి తెరదించాలి, ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

- ఐదు లక్షల ఎకరాలా, 47,440 ఎకరాలా? లెక్కల్లో వ్యత్యాసమేంటి?
- జిల్లా, మండలం, గ్రామం, సర్వే నంబర్ వారీగా 22ఏ వైట్‌పేపర్ విడుదల చేయాలి
- బీజేపీ జాతీయ నాయకులు, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల సహ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్సీ డా. పొంగులేటి సుధాకర్‌రెడ్డి

**ఖమ్మం, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :**
తెలంగాణలో 22ఏ నిషేధిత భూములకు సంబంధించిన లెక్కల్లో ప్రభుత్వం వెల్లడిస్తున్న గణాంకాల మధ్య వ్యత్యాసాలు ఉన్నాయని బీజేపీ జాతీయ నాయకులు, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల సహ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్సీ డా. పొంగులేటి సుధాకర్‌రెడ్డి ఆరోపించారు. 22ఏ భూముల విస్తీర్ణం, రిజిస్ట్రేషన్లు, భూముల వర్గీకరణ, దేవాదాయ భూముల లెక్కలు, డేటా మార్పులపై ప్రభుత్వం సమగ్ర వివరాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. లెక్కల్లో గందరగోళానికి తెరదించి బాధితుల సమస్యలకు కాలపరిమితితో పరిష్కారం చూపాలని కోరారు.

### 47,440 ఎకరాలా, ఐదు లక్షల ఎకరాలా?

2023 డిసెంబరు 7 నాటికి రాష్ట్రంలో 1,02,52,690 ఎకరాలు 22ఏ పరిధిలో ఉన్నట్లు ప్రభుత్వం వెల్లడించిందని సుధాకర్‌రెడ్డి తెలిపారు. 2026 ఆగస్టు 31 నాటికి ఈ విస్తీర్ణం 1,02,05,250 ఎకరాలకు తగ్గినట్లు పేర్కొన్నారని అన్నారు. ఈ రెండు గణాంకాలను పరిశీలిస్తే 47,440 ఎకరాలు మాత్రమే తగ్గినట్లు కనిపిస్తోందని వివరించారు.అయితే సెప్టెంబరు 7న మీడియాలో వెల్లడైన వివరాల్లో దాదాపు ఐదు లక్షల ఎకరాలు తగ్గినట్లు పేర్కొన్నారని ఆయన అన్నారు. అసలు 22ఏ పరిధి నుంచి తగ్గిన భూమి ఐదు లక్షల ఎకరాలా.. లేక 47,440 ఎకరాలా అనే విషయంపై ప్రభుత్వం స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### రిజిస్ట్రేషన్ ఆదాయం పెరిగితే సమస్య పరిష్కారమైనట్లేనా?

రిజిస్ట్రేషన్ ఆదాయం పెరగడాన్ని మాత్రమే 22ఏ సమస్య పరిష్కారానికి ప్రామాణికంగా పరిగణించలేమని సుధాకర్‌రెడ్డి అన్నారు. 2025 ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు రిజిస్ట్రేషన్ ఆదాయం రూ.6,216 కోట్లు ఉండగా.. 2026లో అదే కాలానికి రూ.7,575 కోట్లకు పెరిగిందని తెలిపారు. 2026 జూన్ 5 నుంచి మార్కెట్ విలువలను సవరించిన నేపథ్యంలో రిజిస్ట్రేషన్ ఆదాయం పెరగడం సహజమేనని పేర్కొన్నారు. అందువల్ల 22ఏ అంశంలో వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలంటే ఎన్ని రిజిస్ట్రేషన్లు జరిగాయి? 22ఏ కారణంగా ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి? ఎన్ని దరఖాస్తులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి? అనే వివరాలను ప్రభుత్వం వెల్లడించాలని కోరారు.

### భూముల వర్గీకరణపైనా వివరణ ఇవ్వాలి

ప్రభుత్వం వెల్లడించిన గణాంకాల ప్రకారం ప్రభుత్వ వ్యవసాయ భూములు 96,36,777 ఎకరాలు, ప్రైవేటు వ్యవసాయ భూములు 3,73,930 ఎకరాలు, వ్యవసాయేతర భూములు 1,94,543 ఎకరాలుగా ఉన్నాయని సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మూడు వర్గాలను కలిపితే 1,02,05,250 ఎకరాలు అవుతున్నాయని పేర్కొన్నారు.అదే సమయంలో 5,12,792 ఎకరాల దేవాదాయ భూముల గణాంకాలు కూడా ప్రస్తావనకు వస్తున్నాయని అన్నారు. ఈ భూములు మొత్తం లెక్కల్లో ఏ వర్గంలో ఉన్నాయో ప్రభుత్వం స్పష్టంగా వివరించాలని డిమాండ్ చేశారు.

### 4.02 లక్షల ఎకరాల వ్యత్యాసం ఎందుకు?

98,02,544 ఎకరాలకు సంబంధించిన లెక్కకు, 1,02,05,250 ఎకరాల లెక్కకు మధ్య సుమారు 4.02 లక్షల ఎకరాల వ్యత్యాసం ఎందుకు వచ్చిందో కూడా ప్రభుత్వం ప్రజలకు వివరించాలని సుధాకర్‌రెడ్డి కోరారు. వేర్వేరు డేటాసెట్లు లేదా భూముల వర్గీకరణ విధానాల కారణంగానే ఈ తేడా ఏర్పడితే, ఆ వివరాలను బహిరంగంగా వెల్లడించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

### 25 వేల ఇళ్ల సమస్యకు పరిష్కారం ఎప్పుడు?

ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం సుమారు 23 వేల ఎకరాలను ప్రజలకు పునరుద్ధరించగా.. మరో 20 వేల ఎకరాలను పాత రికార్డుల్లోని పొరపాట్ల కారణంగా తొలగించినట్లు సుధాకర్‌రెడి తెలిపారు. అయినప్పటికీ సుమారు 25 వేల ఇళ్లు ఇంకా 22ఏ సమస్యను ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోందని అన్నారు. ఆయా కుటుంబాలకు గడువుతో కూడిన పరిష్కారాన్ని ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు.

### ప్రైవేటు ఆస్తులకు రక్షణ కల్పించాలి

'కొత్తగా భూమిని 22ఏ జాబితాలో చేర్చలేదు' అని చెప్పడం మాత్రమే సరిపోదని సుధాకర్‌రెడ్డి అన్నారు. డేటా అప్‌డేట్ తర్వాత గతంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్లు జరిగిన ప్రైవేటు ఆస్తుల్లో ఎన్ని కొత్తగా 22ఏ ప్రభావానికి గురయ్యాయో ప్రభుత్వం వెల్లడించాలని కోరారు. ప్రభుత్వ భూములు, దేవాదాయ భూములను రక్షించాల్సిందేనని.. అదే సమయంలో చట్టబద్ధమైన ప్రైవేటు ఆస్తులను 22ఏ పేరుతో ఇబ్బందులకు గురిచేయకూడదని సూచించారు. ఆస్తి హక్కులకు భంగం కలగకుండా ప్రభుత్వం పారదర్శకమైన విధానాన్ని అమలు చేయాలని కోరారు.

### సర్వే నంబర్ వారీగా వైట్‌పేపర్

22ఏ భూములకు సంబంధించి జిల్లా, మండలం, గ్రామం, సర్వే నంబర్ వారీగా పూర్తి వివరాలతో కూడిన వైట్‌పేపర్‌ను ప్రభుత్వం విడుదల చేయాలని పొంగులేటి సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రతి బాధిత కుటుంబం ఎదుర్కొంటున్న సమస్యను గుర్తించి.. దానికి కాలపరిమితితో కూడిన పరిష్కారం చూపాలని కోరారు. 22ఏ వ్యవహారంలో కేవలం లెక్కలపై వివాదం కాకుండా ప్రజలకు పూర్తి స్థాయిలో వాస్తవాలు తెలియజేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. "లెక్కల కంటే స్పష్టత అవసరం. ఆరోపణల కంటే పరిష్కారమే ముఖ్యం" అనే వైఖరితో ప్రభుత్వం ముందుకు సాగాలని, ప్రజల చట్టబద్ధమైన ఆస్తి హక్కులకు పూర్తి రక్షణ కల్పించాలని సుధాకర్‌రెడ్డి కోరారు.

## పాలేరు జవహర్ నవోదయ విద్యాలయంలో 'ప్రాజెక్ట్ పాణి' స్మార్ట్ గ్రీన్ హౌస్ ప్రారంభం

- విద్యార్థుల్లో వ్యవసాయ అవగాహనకు ప్రాయోగిక వేదిక
- ఆధునిక సాగు పద్ధతులపై శిక్షణ



**ఖమ్మం, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** విద్యార్థుల్లో వ్యవసాయంపై ఆసక్తి, అవగాహన పెంపొందించడంతో పాటు ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రత్యక్ష అనుభవం ద్వారా పరిచయం చేయాలనే లక్ష్యంతో వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ (VIHE), ఖమ్మం ఆధ్వర్యంలో పాలేరు జవహర్ నవోదయ విద్యాలయంలో 'ప్రాజెక్ట్ పాణి' పేరుతో ఏర్పాటు చేసిన గ్రీన్ హౌస్‌ను ప్రారంభించారు.ఓక్రిడ్జ్ స్కూల్, హైదరాబాద్‌కు చెందిన 12వ తరగతి విద్యార్థి దక్ష్ సూదిని ఆలోచనతో 'ప్రాజెక్ట్ పాణి'కు శ్రీకారం చుట్టారు. విద్యార్థుల్లో వ్యవసాయం, నీటి సంరక్షణ, ఆధునిక సాగు విధానాలపై అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో దక్ష్ రూపొందించిన ఈ ఆలోచనకు ఆయన తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించారు. దక్ష్ ఈ ప్రాజెక్టుకు 'పాణి (Paani)' అనే పేరును పెట్టారు. ఆయన తల్లి శ్రీమతి దీప్తి ఈ ప్రాజెక్టుకు ఆర్థిక సహకారం అందించగా, వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ (VIHE) ద్వారా దీనిని కార్యరూపంలోకి తీసుకువచ్చారు.VIHE వ్యవస్థాపకులు దేవకి వాసుదేవరావు దక్ష్ సూదిని ఆలోచనను ఒక పైలట్ ప్రాజెక్టుగా స్వీకరించి, పాలేరు జవహర్ నవోదయ విద్యాలయంలో గ్రీన్ హౌస్‌ను ఏర్పాటు చేయడానికి చొరవ తీసుకున్నారు. విద్యార్థులు వ్యవసాయాన్ని కేవలం పుస్తకాల ద్వారా కాకుండా, స్వయంగా ఆచరణలో నేర్చుకునేలా చేయడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. 'ప్రాజెక్ట్ పాణి' ద్వారా తక్కువ నీటితో పంటల సాగు, పరిమిత స్థలంలో అధిక దిగుబడి సాధించే విధానాలు, మొక్కల పెంపకం మరియు సంరక్షణ, ఆధునిక వ్యవసాయ సాంకేతికత, సేంద్రియ సాగు, నీటి పొదుపు వంటి అంశాలపై విద్యార్థులకు ప్రాయోగిక అవగాహన కల్పించనున్నారు. గ్రీన్ హౌస్‌లో పండించే కూరగాయలు, ఇతర పంటల దిగుబడిని విద్యార్థుల అవసరాలకు వినియోగించేలా ప్రణాళిక రూపొందించారు.ఈ కార్యక్రమానికి జవహర్ నవోదయ విద్యాలయం పాలేరు ప్రిన్సిపాల్ వెంకట రమణ, VIHE కార్యదర్శి గన్నవరపు చంద్రశేఖర్, VIHE కమిటీ సభ్యులు జయంత్ పటేల్ హాజరై కార్యక్రమాన్ని అభినందించారు.కార్యక్రమాన్ని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. గ్రీన్ హౌస్ ఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశాన్ని, దాని ఉపయోగాలను తెలుసుకోవడంలో విద్యార్థులు అత్యంత ఆసక్తి ప్రదర్శించడంతో పాటు, కార్యక్రమ నిర్వహణలోనూ చురుకుగా పాల్గొన్నారు.భవిష్యత్తులో 'ప్రాజెక్ట్ పాణి' ద్వారా ఆధునిక వ్యవసాయం, సేంద్రియ సాగు, నీటి సంరక్షణ, పౌష్టికాహారం, స్వయం సమృద్ధి వంటి అంశాలపై విద్యార్థులకు మరింత అవగాహన కల్పించేందుకు VIHE కృషి చేయనుంది.

## రైతులకు కరెంట్,సాగునీరు ఇవ్వని చేతకాని దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం

- మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- రైతులను నట్టేట ముంచిన రేవంత్ రెడ్డి
- 24 గంటలు కరెంట్ ఇచ్చిన ఘనత కేసీఆర్ దే
- కేసీఆర్ ఆనాడే చెప్పిండు మోసపడితే గోసపడతారు అని
- సాగునీరు, ఉచిత విద్యుత్ అందించిన కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష
- కాంగ్రెస్ మాటల ప్రభుత్వమే తప్ప, చేతల ప్రభుత్వం కాదు





**ఖమ్మం, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** రఘునాథపాలెం మండలం గణేశ్వరం గ్రామంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ సభలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.బిఆర్ఎస్ పాలనలో కేసీఆర్ రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తే, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోతలతో రైతులు అల్లాడిపోతున్నారు.పగటిపూట ఉపాధి లేక, రాత్రివేళల్లో కరెంట్ లేక ఒళ్లు, కడుపు మండుతున్న పరిస్థితులు నెలకొన్నాయి.3–ఫేస్ విద్యుత్ లేకపోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లు కాలిపోవడం వంటి పాత కాంగ్రెస్ రోజుల నాటి దుస్థితి మళ్లీ పునరావృతమైంది.కేసీఆర్ హయాంలో రైతులు దర్జాగా పొలాల్లో పనిచేసుకునే వారని, కానీ నేడు యూరియా బస్తాల కోసం యాప్‌ల పేరుతో రైతులను క్యూ లైన్లలో నిలబెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు.'రైతు బంధు' సాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్ల రాజకీయం కోసమే వాడుకుంటోందని, పంటల సమయానికి రైతులకు సహాయం అందడం లేదని విమర్శించారు.రూ 2 లక్షల రుణమాఫీ హామీని కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క గ్రామంలోనూ పూర్తిగా అమలు చేయలేకపోయిందని, రఘునాథపాలెం మండలంలో ఏ గ్రామానికైనా వచ్చి బిఆర్ఎస్ సవాలును స్వీకరించాలని డిమాండ్ చేశారు.మహిళలకు నెలకు రూ 2,500 ఇస్తామని చెప్పి ఇప్పటివరకు మూడు సంవత్సరాల్లో రూ 75,000 వరకు బాకీ పడ్డారని లెక్కలతో సహా వివరించారు.కేసీఆర్ రూ 1,00,116 అందిస్తే, తులం బంగారం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క మహిళకూ తులం బంగారం ఇవ్వలేదని దుయ్యబట్టారు.వృద్ధులకు రూ.4,000, వికలాంగులకు రూ.6000 పెన్షన్ ఇస్తామని చెప్పి మాట తప్పారని, అలాగే రూ 500 కే గ్యాస్ సిలిండర్ హామీ కేవలం మాటలకే పరిమితమైందని విమర్శించారు.కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ సస్యశ్యామలంగా మారిందని, రైతులకు నిజమైన భరోసా దక్కిందని నాయకులు స్పష్టం చేశారు. రైతాంగం మరియు ప్రజా సంక్షేమం కోసం బిఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.కార్యక్రమంలో నాయకులు యాసా రామారావు,ఆర్జెసీ కృష్ణ,గుత్తా రవి,మాధంశెట్టి హరిప్రసాద్,కొంటెముక్కల వెంకటేశ్వర్లు,పిన్ని కోటేశ్వరరావు చెరుకూరి ప్రదీప్,దొంతు సత్యనారాయణ, హనుమంత్ రావు, ఎల్లబాబు,గోవర్ధన్, రవి,వినోద్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలి

- ప్రజలకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు

**ఖమ్మం, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించి, విజయాలను అందించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ప్రజలంతా భక్తిశ్రద్ధలతో వినాయక చవితిని జరుపుకోవాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని మంత్రి సూచించారు. గణనాథుడి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.



## ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్



**ఖమ్మం, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వినాయక చవితి తెలుగు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రతి ఒక్కరి జీవితంలో ఏర్పడే సకల విఘ్నాలను వినాయకుడు తొలగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తుమ్మల యుగంధర్ తన శుభాకాంక్షలు తెలిపారు.పరమ పవిత్రమైన వినాయక చవితి పర్వదినం సందర్భంగా మనమందరం ఇళ్లల్లో మట్టి వినాయకుడిని పూజిద్దామని తుమ్మల యుగంధర్ పిలుపునిచ్చారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రతి మండపంలోనూ మట్టి వినాయకులను పూజించి మన సంస్కృతిని పర్యావరణాన్ని కాపాడదామని డాక్టర్ తుమ్మల యుగంధర్ తెలిపారు.ఊరూరా వెలిసిన వినాయక మండపాలలో నిర్వాహకులు, అధికారులు సూచించిన భద్రత ప్రమాణాలను అందరం పాటించి ఆనందోత్సాహాల మధ్య ఈ వినాయక చవితిని జరుపుకోవాలని తుమ్మల యుగంధర్ తన శుభాకాంక్షలు పేర్కొన్నారు.

## కీ.శే. ఇసనపల్లి నగేష్ గారి కుటుంబ సభ్యులను పరామర్శించిన స్వరమాలిక మన్నేపల్లి మల్లిఖార్జున్



**ఖమ్మం, సెప్టెంబర్ 13, నేటి శుభోదయ :** ఇటీవల రోడ్ ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన స్వరమధురిమ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు ఇసనపల్లి నగేష్ యొక్క కుటుంబ సభ్యులను వారి స్వగ్రామం తిమ్మరావుపేట గ్రామంలో కేశినేని శ్రీలతతో కలిసి మల్లిఖార్జున్ పరామర్శించారు. అంతేకాకుండా వారి కుటుంబానికి భరోసా ఇస్తూ రూ 25000/– లు ఆర్థిక సాయం అందించారు. తోటి కళాకారుడి అకాల మరణానికి ఎంతగానో చింతిస్తున్నామని భవిష్యత్ లో కూడా వారి కుటుంబ సభ్యులకు ఎటువంటి ఇబ్బంది ఉన్నా మేమున్నాం అని భరోసా ఇచ్చారు.ఏది ఏమైనా ఆయన లేని లోటు ఆ కుటుంబానికి పూడ్చలేనిదని,దాతలు చేసే చిన్న సాయం ఆ కుటుంబానికి ఆర్థిక భరోసాతో పాటు కొండంత ధైర్యాన్ని ఇస్తుంది.సాయానికి ముందుకొచ్చిన దాతలు అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రముఖ కీ బోర్డ్ ప్లేయర్ దామెర్ల నరసింహ రావు పాల్గొన్నారు.




Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620